ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 18, 2016,

ఇరవై ఆరవ సమావేశం, సంపుటం– II, నంబరు–3,

మన్మథ నామ సం. ఫాల్గుణ శు.10

**FRIDAY, THE 18TH DAY OF MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME -II , NO.3**

**28TH PHALGUN 1937 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**

**PUBLIC GARDENS,**

**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **చైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ చైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి |
| | | శ్రీ వాకాటి నారాయణ రెడ్డి |
| | | శ్రీ బొడ్డు నాగేశ్వర రావు |
| | | శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| | | శ్రీమతి ఆర్. వనితారాణి |
| | | శ్రీ పి. నరసింహ |
| | | శ్రీ బి. కమలాకర్ |
| | | డా. వై. కామేశ్వరి |
| | | శ్రీ ఇ. సంజీవరావు |
| | | శ్రీ కె. వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి. జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**శుక్రవారం, మార్చి 18, 2016.**

# అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

(1) ప్రశ్నోత్తరాలు

(2) అర్జీ సమర్పణ

(3) ప్రత్యేక ప్రస్తావనలు

(4) సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు:

అ) 2013-14 సంవత్సరానికి, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, ఆడిట్ చేయబడిన వార్షిక లెక్కలతో సహా, వార్షిక ఆడిట్ నివేదిక (1975, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) చట్టంలోని సెక్షన్ 24(4) ) ప్రతి సమర్పణ.

ఆ) 2013-14 సంవత్సరానికి విశాఖపట్టణం పట్టణాభివృద్ధి సంస్థ, లెక్కలపై ఆడిట్ నివేదిక (1975, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) చట్టంలోని సెక్షన్ 24(4))ప్రతి సమర్పణ.

(5) 2016-17 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక పై సాధారణ చర్చ కొనసాగింపు

(6) 2016-17 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చకు ఆర్థిక శాఖ మంత్రి ప్రత్యుత్తరం

----

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**

**FRIDAY, THE 18TH DAY OF MARCH, 2016**

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M., THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానిక సంస్థలు – గుంటూరు): అధ్యక్షా, హైకోర్టు ఆర్డర్స్ ఉన్నా కూడా మా పార్టీ సభ్యురాలిని అసెంబ్లీ ప్రిమిసెస్‌లోకి కూడా అలౌ చేయకుండా, అప్రజాస్వామికంగా, నిరంకుశంగా అడ్డుకుంటున్నందుకు మేము, మా పార్టీ సభ్యులందరమూ నిరసన తెలియచేస్తూ, వాకౌట్ చేస్తున్నాము.

(వైయస్ఆర్‌సిపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

MR. CHAIRMAN: Now, Question Hour.

**1.ప్రశ్నోత్తరాలు :**

## ట్రాన్స్‌కోలో షిఫ్ట్ ఆపరేటర్ల నియామకం

ప్రశ్న నెం. 9098 (71)
సర్వశ్రీ రాము సూర్యారావు, యం.వి.ఎస్. శర్మ ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ట్రాన్స్‌కోలో, షిఫ్ట్ ఆపరేటరు పోస్టుల నియామకంలో ఏవేని అవకతవకలు చోటు చేసుకున్నాయా?
ఆ) ఈ విషయంలో ఏదేని విచారణను జరిపించారా?
ఇ) అయితే, ఆ విచారణకు సంబంధించిన అంశాల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరఫున కార్మిక మరియు ఉపాధిశాఖ మంత్రి ( శ్రీ కె. అచ్చన్నాయుడు):

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ రాము సూర్యారావు (ఉపాధ్యాయ నియోజక వర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి): అధ్యక్షా, 132 కె.వి. సబ్‌స్టేషన్‌లో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సి.హెచ్. కేదారేశ్వర్ అనే వ్యక్తిని ఆ సబ్ స్టేషన్ కాంట్రాక్టర్ అక్రమంగా తొలగించారు. తొలగించిన కార్మికుడిని తిరిగి విధులలో నియమించవలసిందిగా ఎస్.ఈ. (ఆపరేషన్స్, మెయింటెనెన్స్) వారు లెటర్

నెం.283, 2వ తేదీ ఫిబ్రవరి నాడు ఉత్తర్వులు ఇచ్చారు. ఎస్.ఈ గారు ఇచ్చిన ఉత్తర్వులను సబ్‌స్టేషన్ కాంట్రాక్టర్ అమలు చేయడం లేదు. గత నాలుగు మాసాలుగా తొలగించిన కార్మికుని కుటుంబం తీవ్రమైన మానసిక వేదనకు, పలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. కావున, ఈ విషయంలో జోక్యం చేసుకుని అతనిని విధులలో తిరిగి నియమించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.యస్.శర్మ (పట్టభద్రుల నియోజక వర్గం–శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) : సార్, ఈ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లకు ఇచ్చారు. కాంట్రాక్టర్లు రూ.3 లక్షలు, రూ.4 లక్షలు తీసుకుని వాళ్లను పనుల్లో పెడుతున్నారు. మళ్లీ మీరు డబ్బులు ఇస్తే తప్ప కంటిన్యూ చేయమని పాత వాళ్లను బెదిరించడం, ఇవ్వకపోతే వారిని తొలగించి కొత్తవాళ్లను తీసుకోవడం జరుగుతున్నాయి. దీనిమీద కోర్టు కేసులు కూడా ఉన్నాయి. గుంటూరు జిల్లా బాపట్ల డివిజన్ మునుకుదురు సబ్‌స్టేషన్‌లో ఏకంగా ఉన్న నలుగురు ఆపరేటర్లను ఒకేసారి తొలగించారు. వారు కోర్టుకు వెళ్లారు. కోర్టు కేసు నడుస్తోంది. మాచర్లలో కూడా అదే పరిస్థితి. ప్రకాశం జిల్లా కందుకూరు దగ్గర కొండెపి సబ్‌స్టేషన్‌లో కూడా ఆపరేటర్లను తొలగించారు. విశాఖపట్టణం నావెల్ వార్ఫ్ సబ్ స్టేషన్ దగ్గర ఇంకా అన్యాయమేమంటే, తొలగించిన దానిమీద ఎస్.ఈ. ఎన్క్వైరీ చేసి, తొలగించడం కరక్ట్ కాదని చెప్పి తిరిగి పనిలో పెట్టుకోవాలని చెబితే ఇప్పటివరకూ ఎస్.ఈ. ఇచ్చిన డైరెక్షన్‌ను కూడా ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్ ఖాతరు చేయడం లేదు. దానిపై ట్రాన్స్‌కో సిఎండి గారికి కూడా ఒక ఉత్తరం ఇచ్చాను. సబ్‌స్టేషన్‌లో పనిచేసే షిఫ్ట్ ఆపరేటర్లను సెలక్ట్ చేసుకోవడాన్ని ఒక వ్యాపారంగా మార్చేశారు. కొన్నిచోట్ల పొలిటికల్ ప్రెషర్స్ వస్తున్నాయి. వాళ్లని తీసేసి, మావాళ్లను వేయాలనే ఒత్తిడి వస్తున్నది. దీని మీద రెండు కోర్టు కేసులు ఉన్నాయి. నావెల్ వార్ఫ్ మీద విజిలెన్స్ ఎన్క్వైరీ ఇచ్చారు. మంత్రిగారు లేదని సమాధానమిచ్చారు. వాస్తవ పరిస్థితి తెలియచేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు (శాసన సభా నియోజక వర్గం): అధ్యక్షా, సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ ప్రైవేటు కాంట్రాక్టర్ల చేతిలో ఉన్నమాట వాస్తవం. వాళ్లే ఆపరేటర్లను అపాయింట్ చేసుకుంటున్నారు. హైకోర్టులోను, సుప్రీంకోర్టులోనూ ఎస్‌పిడిసిఎల్‌కు అనుకూలంగా షిఫ్ట్ ఆపరేటర్లను మీరే సెలక్ట్ చేసి అక్కడ నియమించిన తరువాత మెయింటైన్ చేయాలని చెప్పడం జరిగింది. ఇప్పుడు కూడా కాంట్రాక్టర్ల చేతిలో ఇది ఉందని, కడపజిల్లాలో రూ.5లక్షలు తీసుకున్నారు. ఏమయ్యా ఇది అని అడిగితే, ఇది మాకొక్కరికేనా, చాలామందికి ఇవ్వాలి కదా అని అంటున్నారు. పాత సబ్‌స్టేషన్లలో ఉన్న వారి పరిస్థితి ఇలా ఉంది. కొత్త సబ్‌స్టేషన్లు వస్తున్నాయి. గవర్నమెంట్ ఒక డైరెక్షన్ ఇస్తే బాగుంటుంది. ప్రభుత్వమే సెలక్ట్ చేయాలి. ఐ.టి.ఐ, ఎలక్ట్రికల్ అని ఏదో క్వాలిఫికేషన్ పెట్టారు. మీ పద్ధతి ప్రకారం సెలక్ట్ చేసి లిస్టు పెట్టండి. ఏ జిల్లాకు ఆ జిల్లా లిస్టు తయారు చేసుకుంటే బాగుంటుంది. ఇదివరకు సెలక్ట్ చేసినవాళ్లు ఆల్రెడీ అబ్‌జార్బ్ అయిపోయి ఉన్నారు. కొత్తగా తీసుకునే వాళ్లకు ఒక క్రైటీరియా పెట్టి ఆ నార్మ్స్ ప్రకారం లిస్టు తయారు చేసుకుని first come first serve ఎక్కడెక్కడ వేకెన్సీలు ఉన్నాయో అక్కడకు పంపించి, including watchmen, 4 shift operators and one watchman లను ప్రభుత్వమే అపాయింట్ చేస్తే బాగుంటుంది. వారిని ప్రభుత్వమే అపాయింట్ చేసి మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లకు ఇవ్వడం మంచిది కానీ, వాళ్లే అపాయింట్ చేసుకుంటే ఎంత ఇబ్బంది కలుగుతున్నదో గమనించాలని

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విషయంలో ఒక సైంటిఫిక్ పద్ధతిని అవలంబించాలని కోరుతున్నాను. షిఫ్ట్ ఆపరేటర్ల అపాయింట్‌మెంట్ల ద్వారా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తున్నది.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, 132 కె.వి., 220 కె.వి.లు ఏవైతే సబ్‌స్టేషన్లు ఉన్నాయో, వాటి మెయింటెనెన్స్‌ను కాంట్రాక్టర్లకు ఇచ్చి, షిఫ్ట్ ఆపరేటర్లను ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా అపాయింట్ చేసుకునేందుకు వారికి అనుమతి ఇవ్వడం జరిగింది. కొంతమంది సభ్యులు షిఫ్ట్ ఆపరేటర్లను ప్రభుత్వమే సీనియారిటీ ప్రకారం అపాయింట్ చేసుకుంటే బాగుంటుందని చెప్పారు. ఆ విధంగా చేస్తే 2 మాసాలకే వాళ్లను రెగ్యులరైజ్ చేయమని రోడ్డెక్కే పరిస్థితి కనిపిస్తున్నది. ఇక్కడ సభ్యులు చెప్పింది వాస్తవం. కొన్నిచోట్ల డబ్బులు తీసుకుంటున్నారు, కొన్నిచోట్ల పెట్టిన నిబంధనలను వయొలేట్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని ఏ సబ్ స్టేషన్‌ని అయితే మనం ఆపరేషన్‌లోకి తీసుకువస్తున్నామో, అందులోకి ఎంతమంది షిఫ్ట్ ఆపరేటర్లు కావాలి, క్వాలిఫికేషన్లు ఏమిటనేది పేపర్ ప్రకటన ఇవ్వమని చెప్పాము. గతంలో ఒక జిల్లా నుండి ఇంకో జిల్లాకు వేసుకునేవారు, జిల్లాల్లో వేరే ప్రాంతాలకు వేసుకునేవారు. ఫస్ట్ ప్రైయారిటీ ఏ మండలంలో అయితే, సబ్ స్టేషన్ ఆపరేషన్ ఉంటుందో ఆ మండలం వరకూ ఇవ్వమని చెప్పి ఆదేశాలు కూడా ఇచ్చాము. తప్పనిసరిగా ఈ విధానాన్ని మనం ఇంకా జాగ్రత్తగా చేయాలి. ఎక్కడా అవినీతి లేకుండా చేయాలని గైడ్‌లైన్స్ పెట్టుకుని ముందుకు వెళుతున్నాము. తప్పనిసరిగా ఈ రకంగా చేస్తామని సభ్యులకు తెలియచేస్తున్నాము.

ఉ.10.10

ఎక్కడా అవినీతి లేకుండా చేయాలని కొన్ని గైడ్‌లైన్స్ పెట్టుకుని ముందుకు వెళుతున్నాము. తప్పనిసరిగా ఆ రకంగా చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే, గౌరవ సభ్యులు శ్రీ రాము సూర్యారావు గారు మాట్లాడుతూ కేదారేశ్వర రావుని అన్యాయంగా తొలగించారని చెప్పారు. ఎస్.ఇ. ఉత్తర్వులు కూడా కాంట్రాక్టర్లకు ఇచ్చారు. తప్పనిసరిగా ఆ సమస్యను పరిష్కరిస్తాము. అదేవిధంగా సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్.శర్మ గారు కూడా కొన్ని ఇండివిడ్యువల్ ప్రాబ్లమ్స్ చెప్పారు. అలాంటివి ఇంకేమైనా ఉంటే మాతో చెప్పండి. మా సిఎండీ గారితో, ఎస్.ఇ.తో చెప్పి తప్పనిసరిగా ఇండివిడ్యువల్ సమస్యల్ని కూడా పరిష్కరిస్తాము. ఇక నుండైతే కొన్ని గైడ్‌లైన్స్, నిబంధనలు పెట్టుకుని అవకాశముంటే రూల్ ఆఫ్ రిజర్వేషన్లు వర్తింపచేయడానికి కూడా ప్రయత్నిస్తాము. ఎందుకంటే, రిజర్వేషన్లు లేకపోతే కొంతమందికి అన్యాయం జరుగుతుంది కాబట్టి, వీటన్నింటినీ పరిశీలన చేసి ఎక్కడా అవకతవకలు జరగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లూ చేస్తాము.

శ్రీ ఎం.వి.యస్.శర్మః ఇప్పుడు నేవల్ వార్ఫ్ సబ్ స్టేషన్‌లో డిస్ప్యూట్ ఏమిటంటే అతను డబ్బులు తీసుకుంటున్నాడు అని వర్కర్లు కంప్లైంట్ ఇచ్చారు. కంప్లైంట్ వచ్చాక దాన్ని విజిలెన్స్‌కు ఎంక్వైరీ కోసం రిఫర్ చేసారని చెప్పారు. అది ఏమయ్యిందో తెలియదు. ఆ ఇష్యూలో కంప్లైంట్ ఇచ్చారు కాబట్టే ఆ కుర్రాణ్ణి విధుల నుండి తొలగించారు. అందువల్ల, ఆ కాంట్రాక్టరుని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాల్సిన అవసరముంది. అంతేగాకుండా, దాని మీద కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకునేలా మంత్రి గారు దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, నేను ముందే చెప్పాను. ఇండివిడ్యువల్ కేసులేమైనా ఉంటే నాకిస్తే, నేను వెరిఫై చేయించి తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ రాము సూర్యారావుః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా ప్రభుత్వమే షిఫ్టు వర్కర్లని నియమిస్తే వాళ్లు పర్మినెంట్ చేయమంటారని అన్నారు. నేను మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ ఉద్యోగాల భర్తీని ప్రైవేటు వారికి అప్పగించే కంటే, ప్రభుత్వమే నియమించడమే ప్రధాన విధిగా గుర్తించమని, మానవతా ధృక్పథంతో ఎవరైతే నియమించబడ్డారో వాళ్లని పర్మినెంట్ చేయడం ధర్మంగా భావిస్తూ దాన్ని కన్సిడర్ చేయమని నేను మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, షిఫ్ట్ ఆపరేటర్లు నాకు తెలిసి చాలా వరకు రెండు నెలలో, మూడు నెలలో, నాలుగు నెలలో పని చేసిన తరువాత రెగ్యులరైజ్ అయిపోతున్నారు. మనం ట్రాన్స్‌కో ద్వారా గానీ, జెనోకో ద్వారా గానీ నోటిఫికేషన్స్ ఎప్పటికప్పుడు ఇస్తున్నాము.

శ్రీ బి.చంగల్ రాయుడుః దాదాపు 7 సంవత్సరాల నుండి రిక్రూట్‌మెంట్ జరగలేదు సార్. కావాలంటే మీ అధికారులను అడగండి.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, దీనికి డిమాండ్ పెరగడానికి కారణమేమంటే ఎవరైతే షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తారో వాళ్లకి ప్రయారిటీ మార్క్స్ కొన్ని ఉంటున్నాయి. కాబట్టి, దీనికి డిమాండ్ పెరిగింది. అయితే, గౌరవ సభ్యులు శ్రీ రాము సూర్యారావు గారు చెప్పినట్లు రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ జరుగుతోంది. కాంట్రాక్టు పద్ధతిలో మెయింటెనెన్స్ గురించి తీసుకుంటున్నాము. తప్పనిసరిగా ఎక్కడైతే అవసరముందో, అన్నిచోట్ల రెగ్యులర్ రిక్రూట్‌మెంట్లు చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

## చారిత్రాత్మక భవనాలు

ప్రశ్న నెం.8970 (72)
డా.ఎం.వి.వి.ఎస్.మూర్తి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో గుర్తించిన వారసత్వ భవనాల సంఖ్యకు సంబంధించిన వివరాలు ఏమిటి?

ఆ) వాటి పరిరక్షణకు తీసకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి తరఫున కార్మిక & ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువజనులు & క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖ మంత్రివర్యులు (శ్రీ కె. అచ్చెన్నాయుడు):

అ) 1960, ఎ.పి.పురాతన, చారిత్రక స్మారక చిహ్నాలు మరియు పురావస్తు స్థలాలు, అవశేషాల చట్టం క్రింద ఈ క్రింది భవనాలను గుర్తించడమయింది.

1) స్వర్గీయ శ్రీ జిడ్డు కృష్ణమూర్తి హౌస్, మదనపల్లి, చిత్తూరు జిల్లా.

2) స్వర్గీయ శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి నివాసం, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా.
3) సర్ ఆర్థర్ కాటన్ నివాసం, ధవళేశ్వరం, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా.
4) బ్రహ్మోపాసన మందిరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా.
5) విక్టోరియా జూబ్లీ మ్యూజియం, విజయవాడ, కృష్ణా జిల్లా.
6) శ్రీ గురజాడ అప్పారావు నివాసం, విజయనగరం పట్టణం, విజయనగరం జిల్లా.
7) పీస్ మెమోరియల్ హాల్, అనంతపురము పట్టణం, అనంతపురము జిల్లా 4(1) ప్రకటనను జారీ చేయడమయింది.

ఆ) అవసరమైనపుడు భవనాల పరిరక్షణకు సంరక్షణ చర్యలు చేపట్టడమవుతుంది. నిర్వహించిన ప్రధాన పునరుద్ధరణ పనులు ఈ క్రింది విధంగా ఉన్నాయిః

| | |
|---|---|
| 1) శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారి నివాస భవన సముదాయం | – రూ.39.00 లక్షలు |
| 2) సర్ ఆర్థర్ కాటన్ నివాస భవన సంరక్షణ | – రూ.45.50 లక్షలు |
| 3) ప్రస్తుతమున్న వి.జె.మ్యూజియం కాంప్లెక్స్‌కు మరమ్మతులు, నవీకరణ | – రూ.50.00 లక్షలు |

డా.ఎం.వి.వి.యస్.మూర్తి (స్థానిక సంస్థలు–విశాఖపట్నం)ః అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానంలో కొన్ని ఉన్నాయి. కానీ, ఇది సమగ్రమైన లిస్టు కాదు. ఇంపార్టెంటు ప్లేసులను అందులో ఇంక్లూడ్ చేసి వారు చెప్పలేదు. అంటే కొన్ని చెప్పారో, లేక మిగిలినవన్నీ వారి దృష్టికి రాలేదో విషయం ఏమిటనేది మనకి తెలియదు. ఎందుకంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టూరిజానికి పెద్దపీట వేసి, పర్యాటకుల్ని ఆకర్షించి నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు గ్రామాల్లో ఉన్న వారికి, బాగా తక్కువ చదువుకున్న వాళ్లకి ఈ టూరిజం ప్రమోషన్ వస్తే ఉద్యోగావకాశాలు పెరుగుతాయి కాబట్టి దానికి పెద్దపీట వేసినట్లు ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. ఇది బాగానే ఉంది.

హెరిటేజ్ టూర్ అనేది ప్రతిచోటా ఉంటుంది. మనం ఎక్కడికి వెళ్లినా, ఏ దేశం వెళ్లినా ఎవరన్నా వస్తే వాళ్లు హెరిటేజ్ టూర్ కోసమే ఎక్కువగా ఎదురు చూస్తుంటారు. ఆ హెరిటేజ్ టూర్ కోసం వచ్చినప్పుడు వీళ్లు చూపించాలి. ఉదాహరణకు ఒరిస్సాకు వెళితే అక్కడ హెరిటేజ్ టూర్‌కు వెళతారా అనంటే ముందుగా కోణార్క్‌లోని సూర్య దేవాలయాన్ని చూపిస్తారు. అక్కడ ఎంత ఉంది, ఏముందన్నది తరువాత. మహారాష్ట్ర గనుక వెళితే మీరు అజంతా, ఎల్లోరా గుహలను చూశారా అని అడుగుతారు. భారతదేశానికి వచ్చి అజంతా, ఎల్లోరా గుహలను చూడకుండా తిరిగి ఎలా వచ్చారని అంటారు. మరి అలాంటిది మన రాష్ట్రానికి వస్తే పర్యాటకులు ఏం చూస్తారు? అసలు మన రాష్ట్రానికి ఏమున్నాయని పర్యాటకులు రావాలి? వాళ్లను పిలుచుకువచ్చి మీరు ఏం చూపిస్తారు? మీరు సమాధానం చెప్పాలనుకున్నప్పుడు అది చెప్పాలి.

అదలా ఉంచితే, చారిత్రాత్మక భవనాల క్రింద వీళ్లు చేర్చనివి చెప్పాలంటే – విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు గురించి అందరికీ తెలుసు. ఆయన నివాసం గురించి మాట్లాడారా? లేటెస్ట్‌గా పెట్టిన గురజాడ అప్పారావు గారి గురించి గానీ, జిడ్డు కృష్ణమూర్తి గారి గురించి గానీ నేను మాట్లాడటం లేదు. వాళ్లు ఈతరం వాళ్లు. అసలు అంతకుముందు తరం వాళ్లనే మనం

పట్టించుకోలేనప్పుడు, ఈతరం వాళ్లని ఏం పట్టించుకుంటాము? మనం ఏం చేస్తున్నాం? తరువాత, ఆ విప్లవ వీరుడు చనిపోయినటువంటి పోలీస్ స్టేషన్ ఏ.ఎల్.పురంలో ఉంది. అది మనం చూశామా? దాని గురించి మాట్లాడామా? అంటే అసలు టూరిజం డిపార్టుమెంటు ఏం చేస్తోంది? వీళ్లేమన్నా సర్వే చేశారా?

అట్లాగే భీమిలిలో డచ్ సెమెట్రీలు కొన్ని ఉన్నాయి. మొన్న నేవల్ ఫ్లీట్ రెవ్యూ విశాఖపట్నంలో జరిగినప్పుడు, డచ్ దేశస్థులు కొందరు కావాలని భీమిలి వెళ్లి డచ్ సెమెట్రీస్ చూసి వచ్చారు. వాటిని ఇప్పటికీ మనం పట్టించుకోవడం లేదు. అవి ఊడిపోతున్నాయి, రాలిపోతున్నాయి. ఆ పక్కనున్నటువంటి స్థలాలన్నీ ఆక్రమణలకు గురౌతున్నాయి. అలాంటి డచ్ సెమెట్రీల గురించి మాట్లాడారా? అల్లూరి సీతారామ రాజు గురించి మాట్లాడారా? లేకపోతే ఈ తొట్లకొండ, బావికొండ అమరావతి బుద్ధిస్ట్... అమరావతితోబాటే చాలా ఉన్నాయి. అసలు మనం బుద్దిస్ట్ టూరిజం కావాలనుకుంటే డైరెక్ట్‌గా బీహార్‌లోని గయ నుండి బౌద్ధులు అమరావతికి వచ్చారు. మన రాష్ట్రంలో కూడా బుద్ధిస్ట్ టూరిజం రావాలనుకుంటే సమగ్రమైన ప్లాన్ పెట్టి, మీ ద్వారా మళ్లీ మనందరికీ ఇస్తే నేను ఇంత గట్టిగా ఇవన్నీ అడగవలసిన అవసరముండదు. దయచేసి, దీని మీద రిపోర్టు పంపించమని చెప్పండి. అది వస్తే అవన్నీ చూసిన తరువాత హెరిటేజ్ టూర్ గురించి మళ్లా మాట్లాడవచ్చు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం(ఉపాధ్యాయ నియోజక వర్గం-ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, కొన్ని ముఖ్యమైన ప్రదేశాల గురించి మంత్రిగారు సమాధానంలో చెప్పారు. నెల్లూరు జిల్లా పల్లెపాడులో గాంధీ గారి ఆశ్రమం ఉంది. భారతదేశంలో సబర్మతి ఆశ్రమం తరువాత నెల్లూరు జిల్లాలోని పల్లెపాడు ఆశ్రమం మాత్రమే అంతటి ప్రసిద్ధి చెందింది. ఆయన ఎక్కడా ఆశ్రమాలు పెట్టలేదు. పల్లెపాడులో ఆయన చాలా గొప్ప ఆశ్రమాన్ని పెట్టాడు. గొప్ప గొప్ప వాళ్లంతా చాలా కార్యక్రమాలను అక్కడ చేశారు. దాన్ని టూరిస్ట్ సర్క్యూట్‌లోకి తీసుకురావాలన్న ప్రయత్నం కూడా జరిగింది. ఈ మధ్య దాన్ని రెడ్‌క్రాస్ సంస్థకు అప్పజెప్పారు. పాపం రెడ్‌క్రాస్ వాళ్ల దగ్గర నిధులు ఏముంటాయి? వాళ్లేదో చిన్న చిన్న పనులకు మించి చేయలేపోతున్నారు. అయినా, కొంతమంది నెల్లూరులో ముఖ్యులంతా కలిసి చేరి దాన్ని చాలా ప్రాణప్రదంగా కాపాడుకుని మళ్లీ ఆ రోజుల్లో ఏ రకంగా కట్టారో ఆ పురాతన మందిరాన్ని అదేరూపంలో పునర్నిర్మించి చేస్తున్నారు. దాదాపు 16 ఎకరాల భూమి ఉంది. పెన్నా నది పక్కనే ఇది ఉంది. చాలా విలువైంది కాబట్టి, చారిత్రాత్మక భవనాల జాబితాలో దీన్ని కూడా చేర్చాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు(ఉపాధ్యాయ నియోజక వర్గం-శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారిచ్చిన జాబితాలో గురజాడ అప్పారావు గారి నివాసాన్ని కూడా గుర్తించడం జరిగిందని ఇచ్చారు. అందుకు సంతోషం. అయితే, ప్రతి సంవత్సరం ప్రభుత్వం అధికారికంగా వారి జన్మదినాన్ని, వర్ధంతిని చేస్తోందే తప్ప, వారి నివాసం పడిపోయే స్థితిలోఉన్నాసరే ఆ భవనాన్ని మ్యూజియంగా మార్చడం గానీ, లేదా దానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించడం గానీ, అక్కడున్నటువంటి ఇంటికి సంబంధించి ఉన్నటువంటి భూ వివాదాన్ని సెటిల్ చేయడానికి గాని ఎటువంటి శ్రద్ధ కూడా డిపార్టుమెంటు తరఫున తీసుకోవడం లేదు. కానీ, విజయనగరం జిల్లాకు అది తలమానికం. మీరు కూడా వారి రచనలు చదువుతూ ఉంటారు అధ్యక్షా. ఎంతో

స్ఫూర్తిదాయకమైన రచనలు వారివి. భావితరాలకు వాటిని అందించడానికైనా ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పమిడి.శమంతకమణి (శాసనసభా నియోజక వర్గం)ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో అనంతపురంలో పీస్ మెమోరియల్ హాల్‌ని చారిత్రాత్మక భవనాల జాబితాలో గుర్తించినట్లు తెలిపారు. నేను మనవి చేసేదేమంటే – గుత్తి ఏరియాని ఆ రోజున రాయల కాలంలో మురారి రాయలు పరిపాలన చేశారు. ఆ తరువాత టిప్పు సుల్తాన్ గారు పరిపాలించారు. ఆ తరువాత ఆంగ్లేయులు పరిపాలన చేశారు. ఆ గుత్తి పట్టణాన్ని sub treasury of Royal kingdom అని అంటారు. థామస్ మన్రో ప్రభువు ఉన్నప్పుడు ఆ రోజున అక్కడ పెద్ద సత్రం కట్టించారు. మన్రో సత్రమని ఈ రోజుకి కూడా దాన్ని పిలుస్తారు. అది చాలా పెద్ద కట్టడం, ఒక ఎకరంపైన ఉంటుంది. గత కొంతకాలంగా అది ప్రైవేటు వ్యక్తులకిచ్చి, దాన్ని ప్రైవేటు సంస్థగా మార్చడం జరిగింది. ఈ పీస్ మెమోరియల్ హాల్ విషయం చర్చకు వచ్చింది. ఇక్కడ సభ్యులు గేయానంద్ గారు కూడా ఉన్నారు. వారిక్కూడా బాగా తెలుసు. ఆ పీస్ మెమోరియల్ హాల్‌ని పర్యాటక పరంగా చారిత్రాత్మక భవనంగా ప్రభుత్వం గుర్తించినప్పుడు, దాన్ని పవిత్రంగా నిర్వహణ చేయాలి గానీ, ఇతరత్రా వాడి ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లకుండా చూడాలని మీ ద్వారా నేను మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

ఉ.10.20

శ్రీ కె.అచ్చన్నాయుడు: అధ్యక్షా, మన రాష్ట్రానికి పెద్ద వరం టూరిజం. దానిలో ఉన్న హెరిటేజ్ భవనాలు మరియు కట్టడాలను నేడు రెండు శాఖలు చూస్తున్నాయి. ఈరోజు నేను ఏదైతే చెప్పానో ఇవన్నీ కూడా టూరిజం డిపార్టుమెంటు పరిధిలో ఉన్నాయి. ఇంకా చాలా పురాతన భవనాలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కంట్రోల్‌లో కూడా ఉన్నాయి. గౌరవ పెద్దలు మూర్తిగారు చెప్పిన విషయం భీమిలి గానీ, స్వర్గీయ అల్లూరి సీతారామరాజు గారి గృహం గానీ, ఆయన సమాధిగానీ, ఆయన చనిపోయిన పోలీసుస్టేషన్ గానీ, వాటికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి నిధులను కూడా మంజూరు చేశాము. వాటిని కూడా అభివృద్ధి చేస్తాము. మన రాష్ట్రంలో హెరిటేజ్ భవనాలు, కట్టడాలు ఎక్కువగా ఉండడంతో రాష్ట్రప్రభుత్వం మూడు హెరిటేజ్ సర్క్యూట్లను తీసుకోవడం జరిగింది. ఒకటి, విశాఖపట్నం కేంద్రంగా తీసుకుని ఆ ప్రాంతంలో ఉన్నటువంటి హెరిటేజ్ భవనాలుగానీ, అర్బన్ డెవలప్‌మెట్ పరిధిలో ఉన్నటువంటి హెరిటేజ్ భవనాలు గానీ విశాఖపట్నం సర్క్యూట్‌గా తీసుకువస్తున్నాము. కడప జిల్లాలో ఉన్న గండికోటను ఒక సర్క్యూట్‌గా తీసుకుని, ఆ రెండు, మూడు జిల్లాల్లో ఉండే హెరిటేజ్ అంతా ఒక సర్క్యూట్‌గా తీసుకున్నాము. అదేవిధంగా, అనంతపురం జిల్లాలో పెనుగొండ – గుత్తిని కూడా ఒక సర్క్యూట్‌గా తీసుకుని, ఈ మూడు సర్క్యూట్‌లలో రాష్ట్రంలో ఉన్నటువంటి హెరిటేజ్ భవనాలు గానీ, ఇంకా పురాతన కట్టడాలన్నీ తీసుకుని అభివృద్ధి చేయడానికి ఒక ప్లాన్‌ను తయారుచేస్తున్నాము.

అంతేగాక, బీచ్ టూరిజం, హిల్ టూరిజం లాంటివన్నీ కూడా పూర్తిస్థాయిలో ఒక ప్రభుత్వమే చేయకుండా, దీనికి పెట్టుబడి కూడా పెద్దగా అవసరం లేదు కాబట్టి ప్రయివేటు భాగస్వామ్యంతో మనం తీసుకువస్తే, నేడు టూరిజం అభివృద్ధి చెందుతుంది. అంతేగాకాకుండా, నేడు ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండే డిపార్టుమెంటు ఏదంటే టూరిజం శాఖ అని చెప్పవచ్చు. దీనికి బడ్జెట్ కూడా ఈ సంవత్సరం కొంత కేటాయించడం జరిగింది. తప్పనిసరిగా ఈ కార్యక్రమాలన్నీ కూడా చేస్తామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

సభ్యులు చెప్పినట్లు, పల్లెపాడులో గాంధీగారి ఆశ్రమం ఉన్నది. దానిని కూడా ఒకసారి సందర్శించి ఏ రకంగా అభివృద్ధిచేస్తే అది ఒక monument గా తయారవుతుందో పరిశీలించి తప్పనిసరిగా తగిన చర్యలను చేపడతాము. అదేవిధంగా, విజయనగరం జిల్లా గురజాడను కూడా top priority గా తీసుకోవడం జరిగింది. దానికోసం కొన్ని నిధులను కూడా ఇవ్వడం జరిగింది. చిన్నచిన్న సమస్యలున్నాయి. వాటిని కూడా రాబోయే రెండు మాసాల్లో పరిష్కరించి దానిని కూడా ఒక మ్యూజియం టైపులో తయారుచేయడానికి......

మిస్టర్ ఛైర్మన్: వారి ఇల్లు, వారి ఇల్లు.....

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, వారి ఇల్లును ఒక మ్యూజియంగా తయారుచేయడానికి నిర్ణయం తీసుకున్నాము. తప్పనిసరిగా ఆ కార్యక్రమం కూడా పూర్తిచేస్తాము. హెరిటేజ్‌లో గానీ, మిగతా టూరిజంలో గానీ, ఏ రకంగా, ఏ జిల్లాలో ఏ ఐటెమ్స్ ఉన్నాయో, ఆ లిస్టును తప్పనిసరిగా సభ్యులకు సమర్పిస్తాము. మావద్ద ఏదైనా మిస్ అయ్యి, సభ్యుల దృష్టిలో ఉన్న ప్రాంతాల్లో ఏవైనా టూరిజానికి ఉపయోగపడేవి ఉంటే వాటిని మా దృష్టికి తీసుకువస్తే, వాటిని కూడా పరిగణనలోకి తీసుకుని సభ్యులతో సంప్రదించి ముందుకు వెళతామని తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా.ఎం.గేయానంద్: అధ్యక్షా, గౌరవ  సభ్యురాలు శమంతకమణి గారు ప్రస్తావించిన అంశం, అనంతపురంలో పీస్ మెమోరియల్ హాల్ అనే  దానిని ఒక బార్‌గా మార్చాలని ప్రయత్నించారు. ఆ విధంగా ప్రయత్నించినపుడు జనవిజ్ఞానవేదికలో ఉన్న మేమంతా దానికి వ్యతిరేకంగా protest చేశాము.  అట్లాగే మద్రాస్ సత్రం వద్ద కూడా దాని చుట్టూ ఉన్న ప్రహరీగోడను పడగొట్టేశారు. ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటేగానీ వీటిని ఆపలేము. ప్రతి  జిల్లాలో కూడా ఇంటాక్ వంటి సంస్థలున్నాయి.  ఇంటాక్ మరియు విశ్వవిద్యాలయాల అధికారులతో కూడా ఒక సమావేశాన్ని నిర్వహించి ఆ జిల్లాల్లో ఉన్న హెరిటేజ్‌కు సంబంధించిన కట్టడాలు మరియు ప్రదేశాలు, వాటి అభివృద్ధికోసం ఏరకమైన చర్యలు తీసుకోవాలో ప్రతి జిల్లాలో కూడా ఒక సమావేశాన్ని నిర్వహించాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్:  మంత్రిగారూ,  ఒక కమిటీ వేసి చూడండి. కర్నూలులో కొండారెడ్డి బురుజు ఉంది.

శ్రీ కె. అచ్చన్నాయుడు:  అధ్యక్షా, అది కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటాము. జిల్లాలవారీగా తీసుకుని తమరి దృష్టిలో పెడతాము. ఇంకా ఏవైనా చేర్చవలసినవి ఉంటే వాటిని కూడా చేరుస్తామని తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ రాము సూర్యారావు: అధ్యక్షా, అమరావతితో పాటు ఈ రాష్ట్రంలో  బౌద్ధకేంద్రాలు చాలా ఉన్నాయి.  వాటిని కూడా అభివృద్ధి చేయాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు:  అధ్యక్షా, ఇది హెరిటేజ్ గురించి వచ్చింది కాబట్టి చెప్పాము. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి  బౌద్ధవిగ్రహాలు, బౌద్ధకేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటితోపాటు శ్రీకాకుళం జిల్లాలో ఉన్న  దొంతవరపుకోట గానీ, అమరావతితో పాటుగా ఒక బుద్ధిస్ట్ సర్క్యూట్‌గా పరిగణనలోకి తీసుకుని తప్పనిసరిగా అభివృద్ధి చేస్తామని తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

## అటవీ భూమి హక్కు

ప్రశ్న నెం.9006(73)

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు, శ్రీమతి టి.రత్నాబాయి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన పర్యావరణ, అటవీ, శాస్త్ర & సాంకేతిక మరియు సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 2006, అటవీ నివాసితుల చట్టం క్రింద అటవీ భూమి హక్కుకోసం షెడ్యూలు తెగలు మరియు సాంప్రదాయ అటవీ నివాసితుల నుండి అందిన జిల్లా వారి దరఖాస్తుల సంఖ్య ఎంత?

ఆ) అటవీ భూమి హక్కును కల్పించిన రాష్ట్రంలోని షెడ్యూలు తెగలు మరియు సాంప్రదాయ అటవీ నివాసితులకు సంబంధించిన జిల్లా వారీ వివరాలేమిటి ?

గౌరవనీయులైన పర్యావరణ, అటవీ, శాస్త్ర & సాంకేతిక మరియు సహకార శాఖ మంత్రి (శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి) :

అ) 2006, అటవీ నివాసితుల చట్టం క్రింద అటవీ భూమి హక్కు కోసం షెడ్యూలు తెగలు మరియు సాంప్రదాయ అటవీ నివాసితుల నుండి అందిన దరఖాస్తులకు సంబంధించిన జిల్లావారీ సంఖ్యను అనుబంధం - I గా సభాసమక్షంలో ఉంచడమయింది.

ఆ) అటవీ భూమి హక్కును కల్పించిన రాష్ట్రంలోని షెడ్యూలు తెగలు మరియుసాంప్రదాయ అటవీ నివాసితులకు సంబంధించిన జిల్లావారీ వివరాలను అనుబంధం - II గా సభాసమక్షంలో ఉంచడమయింది.

ప్రశ్న నెం. 9006 లోని (ఎ) ఖండానికి సమాధానంగా అనుబంధం - I

| వరుస సంఖ్య | జిల్లా | అందిన మొత్తం క్లెయింలు & ప్రమేయమున్న మొత్తం విస్తీర్ణం | |
|---|---|---|---|
| | | అందిన మొత్తం క్లెయింలు | మొత్తం విస్తీర్ణం (ఎకరాలలో) |
| 1 | శ్రీకాకుళం | 23194 | 59506 |
| 2 | విజయనగరం | 24856 | 113329 |
| 3 | విశాఖపట్నం | 42455 | 219152 |
| 4 | తూర్పు గోదావరి | 21994 | 345315 |
| 5 | పశ్చిమ గోదావరి | 7480 | 122887 |
| 6 (ఎ) | కర్నూలు | 519 | 5774 |
| 7 | కృష్ణా | 4099 | 8129 |
| 8 | గుంటూరు | 14300 | 23000 |
| 9 (ఎ) | ప్రకాశం | 5349 | 17880 |
| 10 | ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు | 790 | 818 |
| 11 | చిత్తూరు | 945 | 28445 |
| 12 | డా. వై.ఎస్.ఆర్. కడప | 154 | 394 |
| 13 | అనంతపురము | 2776 | 6753 |
| 6(బి) & 9(బి) | శ్రీశైలం | 5927 | 37975 |
| **మొత్తం** | | **154838** | **989357** |

బొజ్జల గోపాల కృష్ణారెడ్డి,
అటవీ, పర్యావరణం, శాస్త్ర & సాంకేతిక
మరియు సహకార శాఖ మంత్రి

ప్రశ్న సెం. 9006 లోని (బి) ఖండానికి సమాధానంగా అనుబంధం - **II**

| వరుస సంఖ్య | జిల్లా | కల్పించిన మొత్తం భూమి హక్కులు | |
|---|---|---|---|
| | | క్లెయింల సంఖ్య | విస్తీర్ణం (ఎకరాలలో.) |
| 1 | శ్రీకాకుళం | 15261 | 47166 |
| 2 | విజయనగరం | 16021 | 81836 |
| 3 | విశాఖపట్నం | 32583 | 140980 |
| 4 | తూర్పు గోదావరి | 8482 | 240906 |
| 5 | పశ్చిమ గోదావరి | 1117 | 51093 |
| 6 (a) | కర్నూలు | 350 | 817 |
| 7 | కృష్ణా | 904 | 1498 |
| 8 | గుంటూరు | 2964 | 5519 |
| 9 (a) | ప్రకాశం | 3831 | 10602 |
| 10 | ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు | 530 | 496 |
| 11 | చిత్తూరు | 152 | 27980 |
| 12 | డా. వై.ఎస్.ఆర్. కడప | 67 | 122 |
| 13 | అనంతపురము | 442 | 807 |
| 6(b) & 9(b) | శ్రీశైలం | 2489 | 23166 |
| మొత్తం : | | **85193** | **632988** |

బొజ్జల గోపాల కృష్ణారెడ్డి.
అటవీ, పర్యావరణం, శాస్త్ర & సాంకేతిక
మరియు సహకార శాఖ మంత్రి

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులు వారియొక్క భూములకు సంబంధించినటువంటి దరఖాస్తులను వెనుక నుంచి సెటిల్ చేసేవన్నీ లెక్కచెబుతున్నారు. ఇటీవల కాలంలో గత మూడు, నాలుగు సంవత్సరాల లోపల ఏవైతే దరఖాస్తులు పెట్టారో అవన్నీ పరిశీలనలోకి రాకపోవడం అనేది దురదృష్టం. వారు ఇచ్చినటువంటి స్టేట్‌మెంట్‌ను మనం పరిశీలించినప్పటికీ కూడా వారు క్లెయిమ్ చేస్తున్నటువంటి as on today ఎన్ని దరఖాస్తులైతే ఉన్నాయో, ఆ దరఖాస్తులలో సగం మాత్రమే పరిష్కరించబడ్డాయి. సగానికి పైగా ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో, అవి ఇస్తారో, లేదో ఎప్పటిలోగా ఇస్తారో తెలియపరచాలి.

రెండవది, కొన్ని గిరిజన తండాలను, గిరిజన గూడెంలను ఆ షెడ్యూల్‌లోనికి చేర్చే అంశం చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉంది. ఆ అంశాన్ని గత కొన్ని సంవత్సరాలుగా ప్రస్తావించినపుడు అప్పటి ప్రభుత్వం మరియు తర్వాత ప్రభుత్వం గానీ "అవును ఈ సమస్య ఉన్నది, వాటన్నింటినీ గుర్తించి వాటిని కూడా గిరిజన షెడ్యూల్ కిందకు కన్సిడర్ చేస్తామని" చెప్పడం జరిగింది. ఆ వైపుగా కూడా ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఈ అంశంపై ఏమి చర్యలు తీసుకుంటారో తెలియజేయవలసిందిగా మంత్రిగారిని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాదరావు (స్థానిక సంస్థలు-శ్రీకాకుళం): అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో ఉన్న గిరిజనుల వ్యవసాయానికి సంబంధించి నేడు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఏనుగులు గుంపులు, గుంపులుగా రావడం, పంటలు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. వాటిని అరికట్టడం కోసం సరైన చర్యలను సంబంధిత శాఖ ఎక్కడా తీసుకోవడం లేదు. వారి పంటలకు సరైన నష్టపరిహారం కూడా ఇవ్వడం లేదు. గిరిజనులు చాలా ఆందోళనగా ఉన్నారు. కొన్ని గ్రామాల్లో రాత్రి సమయంలో ఏనుగులు కిందకు వచ్చి వారి ఇళ్లను కూడా కూల్చివేయడం మనం చూశాము. ఈ

సంఘటనల గురించి కొన్ని పత్రికలలో కూడా ప్రచురించడం జరిగింది. మంత్రిగారు ఈ జిల్లాల్లో పర్యటించి, ఆ స్పాట్‌లను చూసి, అమాయకులైన గిరిజనులకు ఇళ్లను నిర్మించడం గానీ, లేకపోతే వారికి నష్టపరిహారాన్ని ఇవ్వవలసిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: అధ్యక్షా, అటవీ హక్కుల చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న గిరిజనులు విశాఖ జిల్లా గూడెం కొత్తవీధి, చింతపల్లి మండలాల్లో వారి దరఖాస్తులు 14 పంచాయితీలలో ఇవ్వకుండా ఆపారు. Kala Committee on Bauxite, Central Empowered Committee వచ్చి స్పెసిఫిక్‌గా వీరందరికీ పట్టాలు ఇవ్వాలని డైరక్షన్లు ఇచ్చి కూడా దాదాపు రెండు సంవత్సరాలు అవుతోంది. పాత ప్రభుత్వం దానిని పక్కనపెట్టి అమలు జరపలేదు. మంత్రిగారి ఆధ్వర్యంలో కాలా కమిటీ సిఫార్సుల ప్రకారం ఆ పట్టాలన్నీ ఇస్తారా, లేదా అనేది చెప్పాలని తమరిద్వారా వారిని కోరుతున్నాను.

ఉ. 10.30

శ్రీమతి టి.రత్నాబాయి (నామినేటెడ్): అధ్యక్షా, పోలవరం ముంపు గ్రామాల దగ్గరున్న అటవీ ప్రాంతంలోని గిరిజనులు అటవీహక్కు చట్టం క్రింద జీడిమామిడి తోటలు, ఇతర పంటలు వేసుకున్నారు. వాళ్ళు అటవీశాఖకు అమౌంట్ చెల్లించారని తెలిసింది. అసలు వీళ్ళకి ఎంత రావాల్సి ఉంది. ఎంత చెల్లించాల్సి ఉందనే విషయాన్ని దయచేసి మంత్రిగారిని చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి గుమ్మిడి.సంధ్యారాణి (శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలలో అటవీభూములు సాగు, పోడు వ్యవసాయం ఎక్కువగా చేసుకునే గిరిజనులున్నారు. వాళ్ళు సాగుచేస్తున్న భూమికి పట్టాలు ఎప్పటిలోగా ఇస్తారో తెలియజేయమని దయచేసి మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను. అలాగే అరకు, పాడేరు ప్రాంతాల్లో కాఫీపంట ఎక్కువగా పండుతుంది. అయితే అక్కడ గిరిజనులు వ్యవసాయం చేస్తున్నా వ్యవసాయకూలీలుగానే ఉంటున్నారు. వారు వ్యవసాయం చేస్తున్న భూములకు పట్టాలిస్తే, వారంతా కాఫీతోటలు పండించుకుని ఆదాయం సమకూర్చుకోవడానికి అవకాశముంటుంది. పట్టాలివ్వకపోతే అక్కడ వేరేవాళ్ళు పండిస్తుంటే వీళ్ళంతా అక్కడ కూలీలుగా ఉంటున్నారు. కాబట్టి వాళ్ళు సాగుచేస్తున్న భూమికి సంబంధించి పట్టాలిస్తే బాగుంటుందని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు (స్థానిక సంస్థలు-విజయనగరం): అధ్యక్షా, గిరిజనులు అటవీహక్కుల కోసం అడుగుతున్నారు. దున్నేవాడిదే భూమి అనే హక్కు ఉంది. అలాగే 1/70 చట్టం మా జిల్లాలో ఉంది కాబట్టి ఖచ్చితంగా వాళ్ళకి ఆ హక్కు ఇవ్వాల్సిన అవసరముంది. అయితే ఇక్కడ మంత్రిగారిని కోరేదేమిటంటే indiscriminate forest destruction వల్ల ఇప్పటికే 33 శాతం ఉండాల్సిన అటవీ ప్రాంతం 21, 22 శాతం మాత్రమే ఉంది కాబట్టి ప్రత్యేకమైన జాగ్రత్తలు కూడా తీసుకోవాల్సిన అవసరమెంతైనా ఉంది. అప్పుడే, ecological balance ఉంటుంది. అలాగే ఉష్ణోగ్రతలన్నీ పెరుగుతున్నాయి కాబట్టి దీనిని బేలన్స్ చేయాల్సిన అవసరముంది. అప్పులివ్వడంతోపాటు మన అటవీ ప్రాంత పరిధిని కూడా పెంచాల్సిన అవసరముందని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి పమిడి.శమంతకమణి: అధ్యక్షా, అనంతపురం జిల్లా  అసలే కరువుజిల్లా. నాలుగైదువేల దుప్పులు అడవినుంచి వచ్చి ఎల్లనూరు, పుట్లూరు మండలాలలోని పంటపొలాల మీద పడి  వాటిని నష్టపరుస్తున్నాయి. అసలు వర్షంలేకుండా ఒకవైపు కరువుజిల్లాగా ఉంటే ఆ దుప్పుల బాధ చెప్పలేకుండా ఉన్నాము. చాలాసార్లు మేము అటవీశాఖ వారికి దుప్పుల గురించి చెప్తే వాటిని పట్టడానికి  ఇరవై అయిదు లక్షల రూపాయల ఖర్చవుతుందని అంటారు. పంట నష్టపోయినవాడు కడుపుమండి ఏదైనా దుప్పిని చంపితేనేమో అదొక శిక్ష.  వీటివల్ల 30 పల్లెల ప్రజలు పంట నష్టంతో చాలా బాధపడుతున్నారు.  మేము మంత్రిగారిని కోరేది ఒక్కటే – ఆ దుప్పుల్ని వేరే అడవిలోనైనా, జంతు ప్రదర్శనశాలలోనైనా ఉంచమని కోరుతున్నాం. అలాగే వాటి విషయంలో శ్రద్ధ తీసుకోవాల్సిందిగా మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీమతి కావలి. ప్రతిభా భారతి (శాసనసభా నియోజక వర్గం) :  అధ్యక్షా విశాఖపట్నం జిల్లా అరకు, పాడేరు, అనంతగిరి ప్రాంతాల్లో  ఉన్న అటవీభూములను గిరిజనేతరులకు పర్యాటకాభివృద్ధికోసం లీజుకిచ్చే ఆలోచన ఏదైనా ప్రభుత్వానికి ఉందా?  ఇప్పటివరకూ ఏమైనా భూములు  ఆ విధంగా లీజుకు ఇచ్చారా?  ఒకవేళ ఇస్తే  ఎక్కడెక్కడ ఇచ్చారు?  ఎంతకాలానికి ఇచ్చారనే విషయాన్ని తెలియజేయాలని తమద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అడవిజంతువులు పంటలు నాశనం చేస్తున్నాయని గౌరవ సభ్యులు చెప్పారు.  సాధారణంగా ఆ అంశానికి ప్రత్యేకంగా ప్రశ్న రావాలి.  అయితే అడవి జంతువుల వల్ల పంట నాశనమైన సందర్భాలలో పంట నష్టపరిహారం  ఇవ్వడం జరుగుతుంది.   ఒకవేళ ఎవరికైనా ఆ నష్ట పరిహారం అందకపోతే ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే పరిహారం అందచేయడం జరుగుతుంది. అదేవిధంగా 9,89,000 ఎకరాల పంట నష్టపోయిన సందర్భంలో 1,54,000 మంది పరిహారాన్ని క్లెయిం చేశారు.  85,000 మంది డాక్యుమెంట్స్ సరిగ్గా ఉన్నాయి.   డాక్యుమెంట్స్ సక్రమంగా ఇస్తే పరిహారం తప్పనిసరిగా ఇవ్వడం జరుగుతుంది.  అదేవిధంగా దుప్పుల గురించి చెప్పారు. దుప్పులతోపాటు అడవి పందులు కూడా పంటకు హాని కలుగచేస్తున్నాయి.   పందులను కాల్చి చంపేస్తున్నారు.

శ్రీమతి పమిడి.శమంతకమణి: ఎక్కడా తీసుకోలేదు అధ్యక్షా. ఒక దుప్పిని కూడా పట్టుకోలేదు.  వాటి విషయంలో  మాకు అనుమతి ఇవ్వండి.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి: మీరు చెప్పినదానిని పరిశీలిస్తాము. అదేవిధంగా పర్యాటకాభివృద్ధి కోసం అటవీ భూముల లీజు గురించి సభ్యులు అడిగారు. లీజుకేమీ తీసుకోలేదు.  మీరు ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే పూర్తి సమాచారం చెప్పడానికి అవకాశముంటుంది.

MR CHAIRMAN: Question No.74 (*8815) postponed at the request of the Member.  Next Question.

## సారాపై నిషేధం

ప్రశ్న నెం. 9185 (75)
శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన  వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ)	రాష్ట్రంలో సారాయిని నిషేధించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ)	అయితే, ఆ వివరాలు తెలపండి?

గౌరవనీయులైన  వెనుకబడిన తరగతుల సంక్షేమం &  ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర):

అ)	రాష్ట్రంలో సారాయిని ఇప్పటికే నిషేధించడమయింది.

ఆ)	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు: అధ్యక్షా,  ఏ చర్యలు తీసుకుంటున్నారో మంత్రివర్యులు తెలియజేయడంలేదు. Remedy is worse than diseaseలా ఉంది. రాష్ట్రంలో నిషేధించడముందన్నారు. అయితే, ఎక్కడా నిషేధమనేది కనిపించడంలేదనే విషయం గౌరవ మంత్రివర్యులవారికి కూడా తెలుసు. This is a social evil.  చాలా ఇబ్బందికరమైన పరిస్థితి సంఘంలో ఉంది. అందుచేత, ఏ ఏ చర్యలు తీసుకుంటున్నారు? ఏ విధంగా నిరోధించ గలుగుతున్నారో  ఒకసారి మంత్రిగారిని తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ అంగర రామ మోహన్(స్థానిక సంస్థలు-పశ్చిమగోదావరి): అధ్యక్షా, సారా నిషేధమున్నా కూడా దీనికి అలవాటుపడిపోయి వెనుకబడిన వర్గాలలో దీనిని ఇంకా కులవృత్తిగానే భావించి దీనినుంచి బయటికి రాలేకపోతున్నారు.  మనం కేసులు పెట్టినా కూడా మళ్ళీ వాళ్ళ పని వాళ్ళే చేస్తున్నారు కాబట్టి వాళ్ళు దీని జోలికి వెళ్ళకుండా బి.సి కార్పొరేషన్ ద్వారా  ఏదైనా ఉపాధి అవకాశాలు ఇచ్చి వీళ్ళని దాని నుంచి బయటికి తీసుకొస్తే బాగుంటుంది. లేకపోతే కేసులు పెట్టినా కూడా మళ్ళీ దానికే అలవాటుపడిపోయి మళ్ళీ  ఆ వృత్తినే చేస్తున్నారు.  ప్రధానంగా కృష్ణాజిల్లా నుంచి పశ్చిమగోదావరి జిల్లాకు పెద్ద ఎత్తున  నాటుసారా వస్తోంది.  దీనిమీద కూడా చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవనీయులు జగదీశ్వరరావుగారు  అక్రమ సారా మీద మాట్లాడడం జరిగింది.  2013, 2014 సంవత్సరాలకు సంబంధించి అక్రమసారా మీద బుక్‌చేసిన కేసుల వివరాలన్నీ కూడా ఇస్తున్నాం.  మొట్టమొదట  ఈ సారాయి నిషేధాన్ని 1992, 1993 సంవత్సరాలలో నెల్లూరు జిల్లాలో అమలుచేయడం జరిగింది.  తరువాత తేది 1.10.1993 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిషేధించడం జరిగింది.  ఇప్పటివరకూ 2013, 2014 సంవత్సరాలకు సంబంధించి 46,440 కేసులు పెట్టి, 14,687 మందిని అరెస్టు చేయడం జరిగింది.  750  లీటర్స్ సీజ్ చేయడం జరిగింది.  అలాగే 2,99,62,630 లీటర్స్‌ను పారబోయడం జరిగింది.  అలాగే 2014-15 సంవత్సరానికి సంబంధించి 49 కేసులు పెట్టడం, 17,000 మందిని అరెస్టు చేయడం జరిగింది. అలాగే 2015-16 సంవత్సరానికి సంబంధించి 45,000 మందిపై కేసులు పెట్టడమేకాక 18,550 మందిని అరెస్టు చేయడం జరిగింది.  ముఖ్యంగా సారా నిషేధం చేయడం కోసం నవోదయం అనే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. ఏ ఏ జిల్లాలలో అయితే పెద్ద ఎత్తున అక్రమసారా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారో ఆ వివరాలన్నీ కూడా తీసుకుని  ఇప్పటికే కేసులు పెట్టి వాళ్ళని అరెస్టు చేయడం కూడా జరుగుతోంది.  అంతేకాకుండా వాళ్ళని బైండోవర్ చేయడం కూడా జరుగుతుంది. అలాగే భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు జరగకూడదని,  ఏప్రిల్ ఆఖరులోపు ఆంధ్ర రాష్ట్రాన్ని సారారహిత రాష్ట్రంగా చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు తీసుకున్నాం.  అది అమలు జరుగుతోంది.

ఉ.10.40

సారాయి దుకాణాలు నిషేధం ఇప్పటికే అమలు జరుగుతోంది. మార్చి నెలాఖరులోగా గుంటూరు, నెల్లూరు, ఒంగోలులో మొదటి విడతగానూ, ఏప్రిల్ నెలాఖరులోగా రాష్ట్రం మొత్తం నిషేధించబడతుంది. ముఖ్యంగా ఎక్కడైతే ఈ ఇలిసిట్ లిక్కర్ ఉందో, అవన్నీ కూడా అదుపు చేస్తాము.

శ్రీ ఎం. సుధాకర్ బాబు (శాసనసభా నియోజక వర్గం): అధ్యక్షా, మంత్రిగారు చాలా కేసులు బుక్ చేశామని చెప్పారు. పేపర్లో ఎన్నో కేసులు ఉంటాయి. కానీ, సారా కాసే వాళ్లలో మార్పు రావాలి. కర్నూలులో మీరు చెకింగ్ చేయడానికి వస్తున్నారంటే, పోలీసులు ఆ రాత్రికి వారిని అరెస్ట్ చేస్తారు. కర్నూలులో మేము పుట్టకముందు నుంచి కూడా నీల శికారీలు అనే తెగ ఉన్నది. వారి వృత్తి సారాయి అమ్మడం. వాళ్లను ఇంతవరకు ఎవరూ కూడా అదుపు చేయలేదు. వాళ్లకు ఉపాధి కల్పించాలి. వారికి ఏస్టీ సర్టిఫికేట్ ఇవ్వకుండా, బీసీ సర్టిఫికేట్ ఇస్తున్నారు. వాళ్ళ అడక్కుతినే జాతి, దొంగతనం చేసే జాతి. వాళ్ల గురించి ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః దొంగతనం చేసే జాతి అని మీరు ఎలా అంటారండి.

శ్రీ ఎం. సుధాకర్ బాబు ః దొంగతనం కాదండి. వారు చేస్తున్న వృత్తి అది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః దొంగతనం వృత్తి ఎలా అవుతుంది.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి ః దొంగతనం ఎవరైనా చేయవచ్చు. ఒక జాతివాళ్లే చేయాలని రూలేమి లేదు.

శ్రీ ఎం. సుధాకర బాబు ః నీలి శిఖారులు అంటే కర్నూలులో సెపరేట్ జాతివారు. ఇప్పుడు వాళ్ల సారా అమ్మడం మీదనే బ్రతుకుతున్నారు. వాళ్ల సారా కాయడం, అడుక్కుతినడం తప్ప ఇంకోపని చేయరు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః వారు సంచార జాతులు సార్. వారిని దొంగలంటే ఎలా ?

శ్రీ ఎం. సుధాకర్ బాబుః అటువంటి వారిపైన ప్రభుత్వం చర్యలు తీసుకునే బదులు, వాళ్లకు ఒక ఉపాధి చూపిస్తే, వాళ్లను అదుపులో ఉంచడానికి వీలుగా ఉంటుంది. ఈరోజు ఇంటింటికి సారా సప్లై అవుతుంది. దయచేసి, అటువంటి వారి విషయంలో ముఖ్యంగా కర్నూలులో చర్యలు తీసుకోవాలి. కర్నూలులో నీలిశిఖారుల జాతి వారు ఉన్నారు. వాళ్లకు ఉపాధి చూపిస్తే, ఖచ్చితంగా వారు మారతారు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. బీసీ(ఎ) కమ్యూనిటీలో సంచార జాతుల వారిని చేర్చడం జరిగింది. బిసి(ఎ) గ్రూపులోని 56 కులాలలో, దాదాపు 16 సంచార కులాలు ఉన్నాయి. ఈ సంచార కులాలన్నింటినీ బ్రిటీషు వారి హయాంలో అరెస్ట్ చేసి, వారిపై దొంగతనాలు మోపి, వాళ్లని సెటిల్‌మెంట్‌లో పెట్టిన పరిస్థితి ఉంది. కాబట్టి, వారికి తీవ్రమైన అన్యాయం జరిగింది. వాళ్లపైన దొంగలు అనే ముద్ర బ్రిటీషువారు వేస్తే, వారు దొంగలు కాదని చెప్పడానికి మహాత్మా గాంధీ గారి దగ్గర నుంచి కమ్యూనిస్టుల వరకు పెద్ద ఉద్యమాలు జరిగాయి. మనం ఇంకా అదే కాన్సెప్ట్‌లో ఉండకూడదనే ఉద్దేశంతో గౌరవ సభ్యులు శ్రీ ఎం. సుధాకర్‌బాబు చెప్పినదానికి అభ్యంతరం చెప్పాను. ఎస్సీలకంటే, ఎస్టీలకంటే అన్యాయమైన పరిస్థితిలో వారు ఉన్నారు. దయచేసి ప్రభుత్వం కూడా సభ్యులు చెప్పినట్లు, వారిని బిసి(ఎ) లో చేర్చాలి. వారికి

విద్యలేదు. వారి గురించి ప్రభుత్వం ఏదైనా పరిశీలన చేస్తే సంతోషం. బీసీలకు కొన్ని డబ్బులు కూడా ఎక్కువ ఇచ్చిన పరిస్థితుల్లో ఎ,బి,సి,డి కేటగిరీల్లో ప్రపోర్షనేట్‌గా ఖర్చుపెట్టినట్లు, సంచార జాతులకు కూడా ఖర్చుపెడితే ఉపయోగం ఉంటుందని మనవి చేస్తున్నాను.

డా. ఎం. గేయానంద్ (పట్టభద్రుల నియోజక వర్గం-కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, ఇప్పుడు బెల్ట్ షాపులని రద్దు చేశామని ప్రభుత్వం చెబుతుంది. కానీ, అవి పెరుగుతున్నాయి. వాటిమీద ఏం చర్యలు తీసుకుంటున్నారు? రెండోది సుప్రీంకోర్టు హైవేల పక్కన 100 మీటర్లలోపు ఉన్న బెల్టు షాపులను తొలగించమని ఆదేశాలు ఇచ్చింది. దానిపైన ప్రభుత్వం ఏరకమైన చర్యలు తీసుకుంటుంది? కమర్షియల్‌వి కాకుండా, ప్రభుత్వం ఎన్ని డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసింది. గతంలో మధ్య విమోచన కమిటీ ఉండేది. దానికి రూ.10 కోట్లు కేటాయించారు. అటువంటి కమిటీలు ప్రచారం కోసం ఏమైనా పెడతున్నారా, లేదా తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి : అధ్యక్షా, మంత్రిగారు సారా పూర్తిగా నిషేధించామని అంటున్నారు. దానిగురించి ఇక్కడున్న గౌరవ సభ్యులందరికీ కూడా తెలుసు. మంచి నీళ్లు లేని గ్రామం ఉంటుందేమో కానీ, సారా లేని గ్రామం ఎక్కడా ఉండదు. అలాగే, మన గ్రామాలలో కూడా బెల్ట్ షాపులు కంట్రోల్ చేశామని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చిత్తశుద్ధితో కంట్రోల్ చేస్తున్నామని అన్నారు కానీ, ఎక్కడపడితే అక్కడ అవి కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామ ప్రజలు ఉపాధిహామీ కూలికి వెళ్లినా, ఎక్కడకు వెళ్లినా సాయంత్రం అయ్యేవరకు త్రాగుడుకు బానిసైపోయి, పూర్తిగా భార్యా పిల్లలను పట్టించుకోని పరిస్థితుల్లో, మహిళలందరూ బాధపడుతున్న పరిస్థితి ఉంది. దయచేసి మంత్రివర్యులు ప్రత్యేకంగా ఈ విషయంపై దృష్టి పెట్టి, బెల్టు షాపులను, సారాయి దుకాణాలను పూర్తిగా నిషేధిస్తే, కొంతమంది మహిళలకైనా మనశ్శాంతి ఉంటుంది. అలాగే, ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు, ఒక చిన్న విషయం చెబుతాను. సారాయి కాసే వాళ్లకి ఎస్సీ సర్టిఫికేట్లు ఇవ్వమని అంటున్నారు. నాకు తెలిసినంతవరకు, ఎవరికి పడితే వాళ్లకి ఎస్సీ సర్టిఫికేట్లు ఇవ్వరు. వాళ్లు దొంగతనం చేస్తారు, అడుక్కుంటారని అన్నారు. ఎస్టీ సర్టిఫికేట్ తీసుకోవడానికి దొంగతనం చేయవలసిన అవసరం లేదు. ఏ కులం వాళ్లైనా దొంగతనం, అడుక్కుతినడం చేయవచ్చు. గౌరవం, అగౌరవం అనేవి ఉంటాయనేది నా ఉద్దేశం. Thank you Sir.

శ్రీమతి టి. రత్నాబాయి : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో మైదాన ప్రాంతాల నుండి వచ్చిన వారు చాలా విపరీతంగా సారా అమ్మకాలు చేస్తున్నారు. ఉదాహరణకు భూపతిపాలెం అనే గ్రామంలో, ట్రైబల్స్ అందరినీ కూడా మద్యం మత్తులో ముంచేసేప్పటికి, వారు కూలికి కూడా వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు. చాలా అనారోగ్యం పాలవుతున్నారు. మంత్రిగారు చెప్పినట్లు అక్కడ కమిటీలు గాని, ప్రభుత్వం తరపునుంచి ఏ రకమైన ప్రయత్నాలు గానీ లేవు. ముఖ్యంగా గిరిజనులు ఎక్కడైతే ఉన్నారో అక్కడ, దేవాలయాల దగ్గర తప్పనిసరిగా సారా దుకాణాలు ఉంటున్నాయి. అధికారులే వారికి ఊతమిచ్చి చేయిస్తున్నారనేది అందరికీ తెలిసిన సత్యం. అక్కడ ఎంతోకొంత కంట్రోల్ చేస్తేనే గిరిజనులు బాగుపడతారు. దయచేసి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : నిషేధం కన్నా కంట్రోల్ కావాలని చాలా మంది అడిగారు.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, చాలా ముఖ్యమైన విషయమని అందరూ కూడా చాలా విలువైన సూచనలిచ్చారు. ముఖ్యంగా సభ్యులు సుధాకర్‌బాబు గారు చెప్పినట్లుగా, కర్నూలు జిల్లాలో నీలి శిఖారులు గురించి నేను కూడా ఎంక్వైరీ చేయడం జరిగింది. అక్కడ సుమారు 400 కుటుంబాల వరకు ఉన్నాయి. అందులో సుమారు 150 నుంచి 200 మంది వరకు ఈ వృత్తిపై ఆధారపడి ఉన్నారు. తప్పకుండా అక్కడ పునరావాస చర్యలు చేపట్టి, వారికి పునరావాసం కల్పించడం కోసం తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

అలాగే, సభ్యులు శ్రీ అంగర రామమోహన్ గారు చెప్పినట్లు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. తప్పకుండా పరిశీలన చేసి వారికి ప్రభుత్వ పథకాలు సంపూర్ణంగా అందేవిధంగా ఏర్పాటు చేసి వాళ్లు తిరిగి ఆ వృత్తిలోకి వెళ్లకుండా అన్ని చర్యలు తీసుకుంటాము.

అలాగే, గౌరవసభ్యులు గేయానంద్ గారు బెల్ట్ షాపుల విషయం చెప్పారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. గత ప్రభుత్వం 2006-07వ సంవత్సరంలో మొత్తంగా ఆక్షన్ విధానానికి వెళ్లారు. దానికి ఒక లిమిట్ ఉండేది. కానీ, వాళ్లు విచ్చలవిడిగా ఆక్షన్ విధానానికి వెళ్లడం వల్ల షాపులు కోట్లరూపాయల వరకు పలికాయి. ఒక్కొక్క షాపు సుమారు 4 నుంచి 5 కోట్ల వరకు ధర పలికిన పరిస్థితి వచ్చినపుడు, విచ్చలవిడిగా గ్రామాలలో షాపులు కూడా పెట్టి అమ్మారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు దానికి ముద్దుగా పెట్టిన పేరు బెల్ట్ షాపులు. ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్దఎత్తున దానిమీద చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ రోజు పెద్దలు చెప్పినట్లు ఎక్కడికక్కడ షాపులలో ఓపెన్‌గా పెట్టి సారాయి అమ్మేవారు. అలాంటి వాటిపై దాదాపు 12,416 కేసులు పెట్టడం జరిగింది. 12,135 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. దానిపై ఎప్పటికప్పుడు పూర్తిగా మానిటరింగ్ చేస్తున్నాము. అలాగే హైవే పక్కన బెల్ట్‌షాపుల విషయం చెప్పారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన నిబంధనల ప్రకారం హైవేల పక్కన 500 మీటర్లలోపు ఉన్న షాపులన్నింటిని మేము తీసేయడం జరిగింది. అలా ఏమైనా ఉంటే మీరు మా దృష్టికి తీసుకువస్తే, తప్పకుండా మేము వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా. ఎం. గేయానంద్ః తీసుకురావడం ఏమిటి సార్, మీ డిపార్టుమెంట్.....

శ్రీ కొల్లు రవీంద్ర ః మా డిపార్టుమెంట్ ఇచ్చిన నివేదికల ప్రకారం జాతీయ రహదారుల మీద ఎక్కడా కూడా బెల్ట్ షాపులు లేవు. అలాంటివేమైనా ఉంటే మా దృష్టి కి తీసుకువస్తే, తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, మంత్రిగారు అన్నట్లు 100 మీటర్లలోపు ఉన్న షాపులను చూపిస్తే, ఆ ఎస్పీని సస్పెండ్ చేస్తారా? వారు ఈ సభలో మాటిస్తే, నేను అలాంటివి వంద చూపిస్తాను. ఇప్పుడు మా సోదరి ఊరూరుకి నీళ్లు లేకపోయినా, బెల్టు షాపులున్నాయని అన్నారు. ముఖ్యమంత్రిగారు వాటిని రద్దు చేస్తామని తొలిసంతకం కూడా పెట్టారు.

శ్రీ కొల్లు రవీంద్ర ః అధ్యక్షా, వాటిపైన చర్యలు తీసుకుంటున్నాము. అలాగే సభ్యురాలు శ్రీమతి సంధ్యారాణి గారు దేవాలయాల విషయం కూడా చెప్పారు. గుడి, బడికి సంబంధించి 100 మీటర్లలోపు మద్యం దుకాణాలు ఉండకూడదని ఒక నిబంధన ఉంది.

అలాగే, గౌరవ సభ్యురాలు శ్రీమతి రత్నాబాయి గారు, గిరిజనప్రాంతాలలో గిరిజన దేవాలయాల గురించి చెప్పారు. దేవదాయశాఖకు సంబంధించి 100 మీటర్ల లోపు ఉన్న మద్యం దుకాణాలు మీద చర్యలు తీసుకుంటాము. అలాగే స్థానికుల నుంచి ఏమైనా ఇబ్బందులు వచ్చినపుడు తెలియజేస్తే వాటి మీద కూడా చర్యలు తీసుకుంటాము.

డా. ఎం.గేయానంద్ః అధ్యక్షా, డీ అడిక్షన్ సెంటర్లు గురించి అడిగాను. అసలు ప్రభుత్వం ఎన్ని పెట్టింది ? రెండేళ్లు అయింది. మన ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క డీఅడిక్షన్ సెంటర్ కూడా పెట్టలేదు.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, వాటికి సంబంధించిన వివరాలు సభ్యులకు అందిస్తాము. అలాగే గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు వేసి బెల్టు షాపులపైన, సారాయి దుకాణాలపైన మేము మానిటరింగ్ చేస్తున్నాము.

ఉ.10.50

డా.ఎం.గేయానంద్ : మంత్రి గారూ.. డీ-అడిక్షన్ సెంటర్స్ ఎప్పటిలోపు పెడతారు?

MR.CHAIMAN: I will go to the next question.. Chengal Rayudu garu… Please put your question.

డా.ఎం.గేయానంద్ః సార్, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. డీ-అడిక్షన్ సెంటర్లు ఎప్పటిలోపు పెడతారు? ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. ఒక్క డీ-అడిక్షన్ సెంటర్ కూడా రాష్ట్రంలో లేదు. (మైకు లేదు)

## ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం

ప్రశ్న నెం.9112 (76)
శ్రీ బి. చంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ & పారిశుధ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 2014, జూన్ నుండి ఇప్పటివరకు ఇందిరమ్మ గృహనిర్మాణ కార్యక్రమం (గ్రామీణ, పట్టణ యొక్క లబ్దిదారులకు చెల్లించిన బకాయిల పరిమాణం ఎంత? అట్టి లబ్దిదారులకు బకాయి ఉన్న మొత్తాలకు సంబంధించిన జిల్లా వారీ వివరాలు తెలపండి?

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ & పారిశుధ్య శాఖ మంత్రివర్యులు (శ్రీమితి కిమిడి మృణాళిని):

అ) గ్రామీణ లబ్దిదారులకు రూ.304.87 కోట్ల మొత్తాన్ని, పట్టణ లబ్దిదారులకు రూ.5.03 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది.ఆ విధంగా, 2014, జూన్ నుండి ఇప్పటివరకు లబ్దిదారులకు రూ.309.90 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది.

ఆధార్ సమాచారాన్ని సేకరించకపోవడం/ జియో ట్యాగింగును చేపట్టకపోవడం, ఆధార్ అనుసంధాన బ్యాంకు ఖాతా వివరాలను సమకూర్చకపోవడం మొదలగువంటి వాటి వల్ల రూ.42.85 కోట్ల బకాయి మొత్తం పెండింగులో ఉంది. జిల్లావారీ వివరాలను ఈ క్రింద తెలియజేయడమయింది.

| వరుస సంఖ్య | జిల్లా | మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 3.93 |
| 2. | విజయనగరం | 2.37 |
| 3. | విశాఖపట్నం | 3.94 |
| 4. | తూర్పు గోదావరి | 5.84 |
| 5. | పశ్చిమ గోదావరి | 3.54 |
| 6. | కృష్ణా | 2.19 |
| 7. | గుంటూరు | 1.84 |
| 8. | ప్రకాశం | 1.80 |
| 9. | నెల్లూరు | 1.94 |
| 10. | చిత్తూరు | 3.78 |
| 11. | కడప | 3.93 |
| 12. | అనంతపురము | 2.98 |
| 13. | కర్నూలు | 4.77 |
| | మొత్తం | 42.85 |

శ్రీమతి కిమిడి మృణాళినిః అధ్యక్షా, రూరల్ మరియు అర్బన్ ఇందిరమ్మ హౌసెస్ కోసం 2014, జూన్ నుండి ఇప్పటివరకు రూ.300.87 కోట్లు రూరల్ ఏరియాలోను, రూ.5.03 కోట్లు అర్బన్ ఏరియాలోనూ చెల్లించడం జరిగింది. ఇంకా చెల్లింపులు జరుగుతున్నాయి. కొన్ని పెండింగులో ఉన్నాయి. కొన్ని కారణాలరీత్యా ఆధార్ సీడింగ్, జియో ట్యాగింగ్, అదేవిధంగా బ్యాంక్ అక్కౌంట్స్ ఓపెన్ చేయలేకపోవడం, డూప్లికేషన్ ఉండి డబ్బులు తీసుకోవడం వీటన్నింటివల్ల రూ.42.85 కోట్లు పెండింగులో ఉన్నాయి. ఇవి కూడా చెల్లింపులు జరుగుతాయని గౌరవ సభ్యులకు తెలియజేయడం జరుగుతోంది.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, ఈ పేపర్లు మీకు పంపిస్తాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 23 లక్షల 25 వేల ఇళ్లకు బాకీ ఉన్నారని చెప్పి ఇన్ఫర్మేషన్ వచ్చింది. ఆ డీటెయిల్స్ మీకు పంపిస్తాను. గతంలో మొదటి సమావేశాల్లోనే ఈ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే ప్రశ్న అడిగితే 2 లక్షల 25 వేల ఇళ్లకు బాకీ ఉన్నామని చెప్పారు. తేదీ.26.03.2014 నుండి తేదీ.25.05.2014 వరకు రూ.200 కోట్ల మేర బాకీ ఉన్నట్లుగా ఈ హౌస్‌లో ప్రభుత్వం అడ్మిట్ అయ్యింది. లార్జ్ స్కేల్‌లో తెలంగాణా అంతటా కలిపి 3 లక్షల 25 వేల ఇళ్లకు బాకీ ఉంటే, 23 లక్షల 25 వేల ఇళ్లకు ఈ

రాష్ట్రంలో బాకీ ఉంటే, ఈ రోజున మీరు బకాయిలంతా కలుపుకుని రూ.42.85 కోట్లు బాకీ ఉన్నామని చెబుతున్నారు.

రూ.15000 కోట్లు ఇందిరమ్మ ఫేజ్-1, ఫేజ్-2 మరియు రచ్చబండలో వచ్చినవి ఉన్నాయని ఆ పేపర్‌లో డీటెయిల్డ్‌గా రాసి ఉంది. సభను తప్పుదోవ పట్టించే విధంగా ఈ ఇన్ఫర్మేషన్ ఇవ్వొద్దని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. నా దగ్గర ఫుల్ ఇన్ఫర్మేషన్ ఉంది. అది సభ దృష్టికి తీసుకువస్తే, హౌస్‌లో మిస్‌రిప్రజెంట్ చేసినందుకు మంత్రి గారికి అది ఏ విధంగా ఎట్రాక్ట్ అవుతుందో, మీ నోటి గుండా వినాలని ఉంది అధ్యక్షా, దయచేసి..

MR.CHAIRMAN: You please come up with a motion. I will examine.

శ్రీమతి కిమిడి మృణాళినిః అధ్యక్షా, నేను వారి ప్రశ్నలన్నింటికీ సమాధానం చెబుతాను. గత 2 సంవత్సరాలుగా ఇక్కడ నేను సమాధానం చెబుతూనే ఉన్నాను. గౌరవ సభ్యులు అడిగినటువంటి ప్రశ్న ఏమంటే- జూన్, 2014 నుండి ఇప్పటివరకు ఎంత మేరకు చెల్లింపులు జరిగాయనే విషయాన్ని అడిగారే తప్ప, ఎంతమందికి బిల్లులు పెండింగులో ఉన్నాయనే ప్రశ్న అడగలేదు.

శ్రీ బి.చంగల్ రాయుడుః రెండవ ప్రశ్న అదేనమ్మా..

SMT.KIMIDI MRINALINI: 'District wise details of the balance due to such beneficiaries' అని అన్నారు సార్. డ్యూ అంటే ఇంకా ఎంత ఇవ్వాలి to such beneficiaries అని అడిగారు. అయితే, నేను ఒక్కటి చెబుతాను. 2004 నుండి 2014-2015 వరకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు 41,37,606. అయితే, అందులో అనేకరకాలైన అవకతవకలు, అవినీతి జరిగిందనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఆ విషయం ప్రజలందరికీ తెలుసు. అదేవిధంగా ఇక్కడున్నటువంటి ప్రజాప్రతినిధులందరికీ కూడా తెలుసు. అయితే, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ అలిగేషన్స్‌పైన ఎంక్వైరీ చేయిస్తే, 41,37,606 ఇళ్లలో 14,39,800 ఇళ్లు ఎక్కడా కూడా జియోట్యాగింగ్‌లో గానీ, ఆధార్ సీడింగ్‌లో గానీ కనిపించలేదు. దీని విలువ రూ.4,150 కోట్లు. ఈ 14 లక్షల 40 వేల ఇళ్లు డౌట్‌ఫుల్‌గా ఎక్కడా కనిపించలేదన్న పరిస్థితి దర్యాప్తులో తేలిన తరువాత, తేది.18.04.2015న విజిలెన్స్ ఎంక్వైరీ నిమిత్తం ఆ డిపార్టుమెంటుకు అప్పజెప్పడం జరిగింది. ఈ విధంగా జరిగినటువంటి నేపథ్యంలో ఇప్పటివరకు 298 మంది అధికారుల మీద పబ్లిక్ మనీకి నష్టం జరిగిందనే కారణంతో మిస్-అప్రాప్రియేషన్ క్రింద కేసులు నమోదయ్యాయి. ఆ విధంగా 287 మంది మీద డిసిప్లీనరీ యాక్షన్ తీసుకోగా, అందులో 60 మంది డిస్మిస్ అయ్యారు.

అధ్యక్షా, అసలు వీటన్నింటికీ జవాబుదారీతనం గత ప్రభుత్వానిదే. వాళ్లు తప్పులు చేసి వెళ్లిపోయారు. 2 సంవత్సరాలుగా ఈ తప్పుల్ని సరిదిద్దేటటువంటి ప్రక్రియలో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. అయితే, ఇప్పుడు గౌరవ సభ్యులు చంగల్ రాయుడు గారు అడిగిందే కాకుండా ప్రతి ఒక్క ఎమ్మెల్యే కూడా ప్రభుత్వం ముందు ఈ సమస్యల్ని ఉంచుతున్నారు. ఇప్పటికీ గౌరవ ముఖ్యమంత్రివర్యులు లింటల్ లెవల్, రూఫ్ లెవల్ హౌసింగ్‌కి సంబంధించి రూ.324 కోట్లు, 1 లక్షా 15 వేల ఇళ్లకు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా బి.ఎల్., బి.బి.ఎల్. లెవల్లో 2 లక్షల 75 వేల ఇళ్లు ఉన్నాయి. రూఫ్ లెవల్, లింటెల్ లెవల్ పూర్తి అయిన వెంటనే బిఎల్, బిబిఎల్ లెవల్స్ వెరిఫికేషన్ జరిపించి, వాటికి కూడా డబ్బులు ఇవ్వాలనే ప్రతిపాదన గౌరవ సభ్యులందరి దగ్గర ఉంది, ఆ ప్రతిపాదనను ప్రభుత్వం ముందు కూడా ఉంచుతున్నారు. ఆ విషయం ముఖ్యమంత్రి గారి

దృష్టిలో కూడా ఉంది. దీనిపైన ముఖ్యమంత్రి గారు ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారనే దానికోసం ఎదురుచూస్తున్నాము.

కనుక, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 23 లక్షల మందికి బిల్ పేమెంట్స్ జరగలేదనే విషయం మాత్రం అవాస్తవం. మరి గత 10 సంవత్సరాల్లో 41 లక్షల మేర ఇళ్లు మంజూరైతే 23 లక్షల ఇళ్లకు బిల్లులు పేమెంట్ జరగడం లేదంటే అది ఎవరి తప్పు? కనుక గౌరవ సభ్యులు ఇదంతా గుర్తించాలి. వాస్తవాలు ఏమిటనేది అందరికీ తెలుసు. కనుక, మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎవరికైతే అర్హత ఉందో, ఎవరైతే నిరుపేదలు ఇళ్లు కట్టుకుని ఉన్నారో వాళ్లందరికీ తప్పకుండా బిల్ పేమెంట్స్ చేసే దిశగా పనిచేస్తుందనే విషయాన్ని ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి.చంగల్ రాయుడుః అధ్యక్షా, మంత్రి గారు చాలా డీటెయిల్డుగా సమాధానమిచ్చారు. మీ ద్వారా, I am very much thankful to her Sir. ఇప్పటివరకు 2 లక్షల 75 వేల ఇళ్లకు బాకీ ఉన్నామని మంత్రి గారు ఒప్పుకున్నారు. మొదట్లో రూ.42.85 కోట్లని చెప్పారు. ఫైనల్‌గా 2 లక్షల 75 వేల ఇళ్లకు రూ.1800 కోట్ల మేర బాకీ ఉంటుందని అంచనాగా చెప్పారు. అయితే, ఈ మొత్తాన్ని వాళ్లకి ఎప్పటిలోపు ఇస్తారు? గతంలో మీరు విజిలెన్స్ వారితో ఎంక్వైరీ చేయిస్తున్నాము, జియోట్యాగింగ్ చేశాము, నవంబరు కల్లా ఇస్తాము, డిసెంబరు కల్లా ఇస్తామని 2014లో చెప్పారు. 2014 పోయింది, 2015 నవంబరు, డిసెంబరు కూడా పోయింది. మీరు దొంగలు దొరికారన్నారు. దొంగలు దొరికితే మా ప్రభుత్వంలోనే దొంగతనం చేశారు. అలాంటప్పుడు వాళ్లని మీరు ఎందుకు ఇంకా ఉపేక్షించడం? ఉరిశిక్ష వేయండి మేడమ్. బీదవాళ్ల సొత్తును మింగిన తిమింగలాలను జైల్లో పెట్టించాలి. ఆ ఉద్యోగస్తులను రిమూవ్ చేయాలి సార్. బీదవాళ్ల నోరుకొట్టిన వాళ్లు చావాలి సార్. కాబట్టి, వాళ్ల మీద మీరు ఏం చర్యలు తీసుకున్నారు? ఇంతమంది ఇంత తప్పుచేసి 14 లక్షల ఇళ్లు కనపడకుండా మాయమైపోయాయంటే వాళ్ల మీద ఏం యాక్షన్ తీసుకున్నారు? ఈ ఇర్రెగ్యులారిటీలో వాళ్లేమన్నా మిమ్మల్ని మేనేజ్ చేశారు? మీరు గనుక వాళ్ల మీద యాక్షన్ తీసుకోకపోతే మిమ్మల్ని వాళ్లు మేనేజ్ చేసినట్లుగానే మేము భావిస్తాము.

శ్రీమతి కిమిడి మృణాళినిః అధ్యక్షా, మేనేజ్‌మెంట్లు అనేవి వాళ్ల ప్రభుత్వంలో ఉంటాయేమో గానీ, మా ప్రభుత్వంలో మేనేజ్‌మెంట్లు లేవు. దానికి చాలా విరుద్ధమైన భావాలతో చాలా దూరంగా ఉంటాము. ఇప్పటికే 298 మంది అధికారుల మీద డిసిప్లీనరీ యాక్షన్ తీసుకోవడం జరిగింది. 287 మందిపైన సస్పెన్షన్ ఉంది. 60 మంది మీద డిస్మిస్సల్ యాక్షన్ ఉంది. కేవలం అధికారులు మాత్రమే కాకుండా ఇందులో అనేకమంది ఇన్‌వాల్వ్ అయ్యి ఉన్నారు. దయచేసి, గౌరవ సభ్యులు ఆ విషయాన్ని గమనించాల్సిందిగా కోరుకుంటున్నాను.

ఈ రోజు 14.4 లక్షల మందికి సంబంధించి విజిలెన్స్ వెరిఫికేషన్‌కు అప్పగించడం జరిగింది. విజిలెన్స్ రిపోర్టు వచ్చిన వెంటనే ఏవిధంగా దర్యాప్తు నివేదిక వస్తుందో చూసి, దాని మేరకు తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అయితే, బిల్ పేమెంట్స్ విషయంలో కూడా ఇంత మిస్‌అప్రాప్రియేషన్ జరిగి, 14 లక్షల 40 వేల ఇళ్లు కనిపించకపోతే డబ్బులు ఎవరికిస్తాము? కాబట్టి, ఇళ్ల వెరిఫికేషన్ జరగాలి. ఆ ప్రక్రియ పూర్తయ్యాక నిజమైన బెనిఫిషరీలకు తప్పకుండా డబ్బులు ఇవ్వడం జరుగుతుంది. ఈ బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ రోజు ఈ ప్రశ్న ఇక్కడ మాత్రమే కాదు అధ్యక్షా. ప్రతి రోజూ కూడా వస్తోంది. ప్రతి రోజూ దఫదఫాలుగా గౌరవ సభ్యులందరూ నా

దృష్టిలో, ప్రభుత్వం దృష్టిలో, ముఖ్యమంత్రి గారి దృష్టిలో పెడుతున్నారు. అయితే, ఇది చాలా కాంప్లికేటెడ్ ఇష్యూ. అందువల్ల ఈ కాంప్లికేషన్స్ అన్నింటినీ కూడా ఛేధించుకుంటూ ముందుకు వెళ్లి, తప్పకుండా న్యాయం చేస్తామనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

11.00 AM

MR.CHAIRMAN: Next question… Mr. Gali Muddukrishnama Naidu… Please, put your question.

శ్రీమతి పమిడి. శమంతకమణిః అధ్యక్షా, ఎవ్వరూ లేరు. ఇంకా నాలుగు క్వశ్చన్స్‌కు కూడా లేరు. .

మిస్టర్ ఛైర్మన్ః నువ్వెందుకు చెబుతావమ్మా. నువ్వు మినిస్టర్‌వా? What is this? Mr. Gali Muddukrishnama Naidu is not there. Okay. The remaining Questions i.e. Q.Nos. 9202 (77), 9146 (78), 8832 (79) and 9058 (80) are postponed. Now, we will go for Tea.

శ్రీ ఎం.వి.యస్.శర్మః ఈ రోజు 11గంటలకల్లా క్వశ్చన్ అవర్ అయిపోయింది సార్.

మిస్టర్ ఛైర్మన్ః ఔను. Now, Tea Break for 20 Minutes.

(Then, the House adjourned at 11-01 a.m.)

* * *

12.00 Noon

(తేనీటి విరామానంతరం సభ మ.12.09 నిమిషాలకు పునఃప్రారంభమైంది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.CHAIRMAN: Now, we will take up Petitions…

## 2.అర్జీ సమర్పణ :

శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ (స్థానిక సంస్థలు–కృష్ణా)ః అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో సుమారు నాలుగు వందల మంది పని చేయడం జరుగుతోంది. అధ్యక్షా, 212 జీఓ రావడానికి ముందు నుంచి కూడా అంటే 1995 కి ముందు నుంచి కూడా పని చేస్తున్నారు. కానీ, ఇప్పటి వరకు వాళ్లని టిటిడిలో పర్మినెంట్ చేయలేదు. కనీసం టైం స్కేలు కూడా వాళ్లకి అమలు చేయలేదు. వాళ్లంతా అక్కడ కొండల్లో పని చేస్తున్నారు కాబట్టి, దయచేసి వాళ్లని పర్మినెంట్ చేసి టైం స్కేలు వర్తింప చేయవలసినదిగా నేను ఈ పిటీషన్‌ని సమర్పించడం జరుగుతోంది. అధ్యక్షా, దయచేసి దాన్ని పిటీషన్స్ కమీటికి పంపించి వారికి తగు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్‌ని గౌరవ అధ్యక్షుల వారికి సమర్పించారు)

మ.12.10

## 3.ప్రత్యేక ప్రస్తావనలు:

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లాలో రైవాడ రిజర్వాయర్ క్రింద రైతులకు సంబంధించిన 6000 ఎకరాల ఆయకట్టు ఉన్నది. పోలవరం నీళ్లు వచ్చేవరకూ రైవాడ నీళ్లు విశాఖపట్నం జిల్లాకు మంచినీళ్ల నిమిత్తం తరలించాలనే ఉద్దేశంతో గత 15,20 సంవత్సరాలుగా రైవాడ కింద ఆయకట్టు రైతులకు నీళ్లు ఇవ్వడం లేదు. పోలవరం కాలువ త్రవ్వడం పూర్తయింది కాబట్టి పుష్కర్ నుండి నీళ్లు పోలవరం కాలువకు లింక్ ఇస్తే విశాఖపట్టణానికి, పరిశ్రమలకు, రైతులకు కావాల్సిన నీళ్లు వస్తాయి. రైవాడ రైతులు దాదాపు 20 సంవత్సరాలుగా పొలాలకు నీళ్లు లేకుండా ఉన్నారు. చాలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. కాబట్టి దానిని పూర్తి చేయాలని సభ దృష్టిలో ఉంచుతున్నాము. ఈ విషయం మీద ఇరిగేషన్ సర్కిల్ ఎస్.ఈ. కొత్త ప్రభుత్వం వచ్చాక సవివరమైన నోట్ కూడా పంపారు. ప్రభుత్వం దానిని పరిశీలించి వెంటనే అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను సమర్పించారు)

డా. ఎం. గేయానంద్ : సార్, శ్రీ శైలం జలాశయం విషయమై జరుగుతున్న పరిణామాలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. కృష్ణా నదీ యాజమాన్యం బోర్డు ఆంధ్రప్రదేశ్‌కు 4.5 టిఎమ్‌సిలు, తెలంగాణాకు 6.5 టిఎమ్‌సిలు నీళ్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇది రాయలసీమ ప్రయోజనాలకు చాలా హానికరం. ఎందుకంటే శ్రీశైలంలో 854 అడుగుల నీటి మట్టం మెయింటైన్ చేయాలని జీవో ఉన్నది.  అందుకనుగుణంగా ఆ నీటి మట్టాన్ని మెయింటైన్ చేయాలని రాయలసీమ ప్రజలు అడుగుతున్నారు.  కానీ, ఈరోజున కృష్ణా  నదీ యాజమాన్యం బోర్డు తీసుకున్న నిర్ణయాల వల్ల ఆ నీటి మట్టం 790 అడుగులకు పడిపోతున్నది.  ఆ రకంగా పడిపోతే హంద్రీనీవాకు గానీ, పోతిరెడ్డిపాడు ద్వారా రావలసినవి రాకుండా పోతాయి. హంద్రీనీవాకు నీళ్లు రావాలంటే 834 అడుగులు ఉండాలి. అట్లే, పోతిరెడ్డిపాడుకు నీళ్లు రావాలంటే కనీసం 847 అడుగుల నీళ్లు ఉండాలి. కానీ ఇప్పుడు 790 అడుగులకు పడిపోతోంది కాబట్టి రాయలసీమ రైతుల ప్రజల ప్రయోజనాలు ప్రమాదంలో పడ్డాయి. కాబట్టి, బోర్డు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను సమర్పించారు)

శ్రీ బి. చంగల్ రాయుడు : సార్, రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం “మీ సేవ”. మీసేవ సర్వీసులన్నీ హెచ్‌సిఎల్ వారికి ఏజెన్సీ ఇచ్చారు. ఆ హెచ్‌సిఎల్ వారు Urban franchise లను అపాయింట్ చేసుకున్నారు. వారి దగ్గర డిపాజిట్లు తీసుకున్నారు. మొన్న టెండర్లు పిలిస్తే హెచ్‌సిఎల్ కాకుండా కార్వీ వారికి వచ్చింది. ఫిబ్రవరి, 29 నుండి వారి టెన్యూర్ అయిపోయింది. ఇంతవరకూ హెచ్‌సిఎల్ వారు అర్బన్ ఫ్రాంచైజీలకు ఆ డిపాజిట్లు గానీ, కమీషన్లు గానీ ఇవ్వలేదు. ఇక్కడ నా రిక్వెస్ట్ ఏమిటంటే, kindly withhold the HCL deposits and arrears payable to the HCL till payment of dues to the urban franchisees.  అర్బన్

ఫ్రాంచైజీలను సెలక్ట్ చేసింది కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే కాబట్టి, వాళ్లందరికీ ఆ డిపాజిట్లు, కమీషన్లు అందే విధంగా తక్షణమే చర్యలు  తీసుకోవాలని కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను గౌరవ అధ్యక్షుల వారికి సమర్పించారు)

MR. CHAIRMAN: The Adjournment Motion given notice of by Sri Vitapu Balasubrahmanyam and others to discuss about the resentment of Government employees and teachers on the new contributory pension scheme, has been disallowed.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, రాష్ట్రంలో దాదాపు లక్షా 80వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు 2004 సెప్టెంబరు తరువాత అపాయింట్ అయిన వారు పెన్షన్, గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ఇప్పటికే ఉద్యోగంలో ఉంటూ చనిపోయారు. కొంతమంది రిటైర్ అయ్యారు. ముఖ్యంగా వారిలో ఒకేషనల్ టీచర్లు ఉన్నారు సార్. అలాంటివారికి హెల్త్ కార్డులు కూడా లేనటువంటి పరిస్థితి నెలకొంది. కొత్తగా అపాయింట్ అవుతున్న ఉద్యోగవర్గంలో చాలా ఆందోళనలు చోటుచేసుకుంటున్న దృష్ట్యా పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతున్నాను. Tripple benefit scheme ఏదైతే ఉన్నదో, గ్రాట్యుటీ, పెన్షన్, ఫ్యామిలీ పెన్షన్  విధానాన్ని 2004 తరువాత అపాయింట్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ రాష్ట్రప్రభుత్వం చొరవతీసుకుని అమలు చేయాలని కోరుతున్నాను. ఈ రోజున క్యాబినెట్ సమావేశం కూడా ఉంది కాబట్టి దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ రోజున భారతదేశంలో కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానమే అమలవుతోంది కాబట్టి, ఆ రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, ఈ సభలో ఇద్దరు మంత్రులు కూడా ఉన్నారు కాబట్టి, ఆ మేరకు హామీ ఇవ్వాలని మేము అడుగుతున్నాము. ఆ హామీ లభించేవరకూ ఈ సభను వాయిదా వేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజక వర్గం–కడప, అనంతపురం, కర్నూలు): (మైక్ లేదు) పాత పెన్షన్ విధానమే రావలసిన అవసరం ఎంతైనా ఉన్నది అధ్యక్షా. ప్రస్తుతం ఉన్న CPS విధానం లోపభూయిష్టంగా ఉన్నది. దయచేసి మీ ద్వారా పాత పెన్షన్ విధానాన్ని తిరిగి తీసుకురావలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మీకు నేను పర్మిషన్ ఇవ్వలేదు. వాయిదా తీర్మానంలో మీరు పేరు రాశారా?

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (మైక్ లేదు) : మేము రూల్ 311 కింద నోటీసు ఇచ్చాము సార్.

డా. బచల పుల్లయ్య : మీరు పర్మిషన్ ఇస్తే మాట్లాడతాము లేకుంటే లేదు అధ్యక్షా.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, 2004లో వచ్చినటువంటి స్కీముపైన వివిధ రాష్ట్రాలు వివిధ నిర్ణయాలు చేశాయి. కేంద్రంలో ఉన్నటువంటి యుపిఏ ప్రభుత్వం ఒక తిరోగమనమైన పాలసీని అప్పుడు ఇంపోజ్ చేసింది. అప్పుడు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఆ పాలసీని వ్యతిరేకించారు. మా డిమాండ్‌కు మద్దతును తెలియచేశారు. ఆ పార్టీ ఇప్పుడు గవర్నమెంట్‌లోకి

వచ్చింది కాబట్టి, ఈ రాష్ట్రప్రభుత్వం తమ ఉద్యోగులకు  కొత్త పెన్షన్ స్కీము కాదు, పాత పెన్షన్ స్కీమును కొనసాగిస్తామని ఒక ఉద్యోగుల సంక్షేమ నిర్ణయాన్ని చేయవచ్చు.  కానీ, రెండేళ్లుగా దీనిపై మేమేమీ చేయలేము, చేయలేమని ఒక ప్రతికూల వైఖరిని తీసుకోవడంతో మొత్తం క్రింద స్థాయిలో ఉన్న ఉద్యోగ వర్గాలలో చాలా ఆందోళన ఉన్నది. చాలామంది కొత్త ఉద్యోగులు, ఈ మధ్యనే రెగ్యులరైజ్ అయిన వాళ్లు ఉన్నారు. వారికి  సీనియర్ల మాదిరిగా రిటైరయ్యే టైముకి  వచ్చేది ఏమీ లేదని చెప్పడంతో వారు చాలా ఆవేదన, ఆక్రోశాలకు గురవుతున్నారు.  ఇక్కడ మంత్రులున్నారు కాబట్టి, ఒక స్పష్టమైన హామీ ఇవ్వాలి. పాత పెన్షన్ స్కీమును కొనసాగిస్తాము, కొత్త దానిని రద్దు చేస్తామనేదానిపై స్పష్టమైన హామీ ఇస్తే, ఉద్యోగ వర్గాలు సంతోషిస్తారు. దీనిపై మంత్రులు స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి  శ్రీనివాసులు రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం-ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, 2004వ సంవత్సరం తరువాత వచ్చినటువంటి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంపై భవిష్యత్తు రోజులలో పెన్షన్‌కు ప్రమాదకరమైన ఒక చర్య అని చెప్పి ఆనాటినుండి అఖిల భారత ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. అనేక జాతీయ స్థాయి ఉద్యమాలు జరిగాయి.  ఆనాడు త్రిపుర రాష్ట్రం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఈ విధానాన్ని వ్యతిరేకించి పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాయి.  ఇప్పటికీ త్రిపుర రాష్ట్రం ట్రిబుల్ బెనిఫిట్ విధానాన్ని అమలు చేస్తున్నది. ఇటీవల తమిళనాడు రాష్ట్రం దీని అధ్యయనం కోసం ఒక హైపవర్ కమిటీ వేసింది. ఆనాడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పెన్షన్ ఎగ్గొట్టే విధానం CPS ఏదైతే ఉన్నదో దానిని తెలుగుదేశం పార్టీ ఆనాడు వ్యతిరేకించింది కాబట్టి, ప్రస్తుతం మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాము.  ఈ దుర్మార్గమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దు చేసే హామీ ఇవ్వాలని కోరుతున్నాము.  ప్రజా, ఉద్యోగరంజకమైన ఉపాధ్యాయ, ఉద్యోగ అనుకూలమైన పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతున్నాము. ఎందుకంటే పెన్షనర్లుగా వారు పడుతున్న ఇక్కట్లు అంతా ఇంతా కావు. మెజార్టీ బిడ్డలు ఎవరూ తల్లిదండ్రులను చూడడం లేదు. 95 శాతం కేవలం పెన్షన్ మీదనే డిపెండ్ అయ్యే కుటుంబాలను మేము చూస్తున్నాము.  పాత పెన్షన్‌ను కొనసాగించే హామీని ఖచ్చితంగా ఇవ్వాలని అంతవరకూ ఈ సభను వాయిదా వేయాలని పెన్షనర్‌గా నేను కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీనివాసులూ, ఎగ్గొట్టడం, దుర్మార్గం, దురుద్దేశం అనే పదాలు ఎందుకు వాడతారు? It is not good. మీరంతా టీచర్లు. I must learn from you. ఎగ్గొట్టడం ఏమిటి? వ్యతిరేకిస్తున్నారు, వారికి ఆ ఉద్దేశం లేదు అనే పదాలు వాడండి.

శ్రీ బొడ్డు నాగేశ్వర రావు (పట్టభద్రుల నియోజక వర్గం-కృష్ణా, గుంటూరు): అధ్యక్షా,  ఈ సభ ద్వారా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేసేది ఒకటే. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలకు పాత పెన్షన్ విధానం ద్వారా ట్రిపుల్ బెనిఫిట్ స్కీము అమలు జరుగుతున్నది. దానిని 2004 సెప్టెంబరు నుండి ఆంధ్రప్రదేశ్‌లో సిపిఎస్ విధానాన్ని తీసుకురావడం ద్వారా లక్షలాది మంది కొత్త స్కీములోకి వచ్చారు. వాళ్ల దగ్గర నుండి మినహాయించే మొత్తాలు ఏవైతే ఉన్నాయో, ఇప్పటికీ సరైన లెక్కలు లేని పరిస్థితులలో ఉన్నాయి.  దానిని మ్యూచ్యువల్ ఫండ్స్, షేర్ మార్కెట్‌లలో పెట్టి రిటైర్ అయిన తరువాత ఇస్తామంటున్నారు.  కానీ, ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికులంతా మాకు అంత పెద్ద మొత్తాలు అక్కర్లేదు, పాత పెన్షన్ స్కీము ద్వారానే మాకు పెన్షన్ వర్తింపచేయమని

కోరుతున్నారు. కాబట్టి, మీ ద్వారా ఈ సభలో ఆ పాత పెన్షన్ స్కీమును అమలయ్యేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దానికి ఇక్కడున్న ట్రెజరీ బెంచెస్ స్పష్టమైన హామీని ఇవ్వాలని కోరుతున్నాను.

మ.12.20

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, పెన్షన్ స్కీమ్ అనేది ఒక Social Security Scheme. అంటే వాళ్లు జీవితాంతం ప్రభుత్వ సేవలో పని చేసిన తరువాత చివరలో వృద్ధాప్యంలో వాళ్లకు రక్షణగా అది ఉండాలి. కానీ, కేంద్ర పభుత్వం తీసుకున్న స్కీమ్‌లో ఏమిటంటే అ రక్షణ అనేది కరువైంది. ఆ డబ్బులు ఏమవుతాయో తెలియదు సార్ కుటుంబానికి రక్షణ లేదు. ఒక వేళ అతను మధ్యలో చనిపోతే అ కుటుంబం ఏమవ్వాలి, ఆ పిల్లలు ఏమవ్వాలి అనే దానికి రక్షణ లేదు. డబ్బులకు కూడా రక్షణ లేదు. ఉద్యోగుల దగ్గర వసూలు చేస్తారు, ఆ డబ్బులు ఏమవుతాయో తెలియదు. యూరప్‌లో ఈ social security measures, pension schemes మీద చాలా పెద్ద ఎత్తున ఆందోళన ఏదో జరుగుతోంది. అది కావాలని అక్కడ అడుగుతున్నారు. చాలా అభివృద్ధి చెందిన దేశమైన యూరప్‌లోనే అడుగుతున్నారు. అసలు ఎటువంటి ఆర్థిక రక్షణ లేని, ప్రభుత్వ ఉద్యోగులు అంటేనే ఏదో చిన్న కుటుంబాల నుండి వచ్చి ఉంటారు. కాబట్టి, వారికి ఆ రక్షణ కల్పించడం అనేది మన దేశం తప్పని సరిగా చేయాలి. ఈ మేరకు కేబినేట్‌లో చర్చించటమే కాకుండా ఒక తీర్మానం కూడా మనం చేసి కేంద్రానికి పంపాల్సిన అవసరం ఉంది. లక్షలాదిమంది ఉద్యోగులకు సంబంధించిన మనోవేదన ఈ రోజు మేము రిఫ్లెక్ట్ చేయడానికి తీర్మానం ఇచ్చాము. దీని గురించి ప్రభుత్వం తప్పని సరిగా స్పందించవలసిందిగా నేను కోరుతున్నాను సార్.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః సార్, మాకు ఒక హామీ కావాలి. ఇది చాలా సీరియస్ ఇష్యూ సార్. చాలా పెద్ద ప్రాబ్లం సార్.

SRI.YENDAPALLI SRINIVASULU REDDY: Sir, this is a burning problem. దయచేసి ట్రెజరీ బెంచెస్ నుండి మాకు స్పష్టమైన హామీ ఇవ్వాలి సార్.

MR. CHAIRMAN: I disallowed the adjournment motion. I am not giving any more time on that. I am not allowing anybody.

(ఆ సందర్భంలో సభ్యులు సర్వశ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, డా. ఎం. గేయానంద్, బొడ్డు నాగేశ్వరరావు గార్లు పోడియం వద్దకు వచ్చారు)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః అధ్యక్షా, మీరు మెన్షన్ చేయడానికి అవకాశమిచ్చారు. ఇద్దరు మంత్రులు ఇక్కడ ఉన్నారు. ఈ రోజు క్యాబినెట్ మీటింగ్ కూడా జరుగుతోంది. మాకు ఈ సభ నుండి ఒక హామీ కావాలి సార్. మాకు ప్రభుత్వం హామీ ఇవ్వాలి సార్. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ః అడ్జార్న్‌మెంట్ మోషన్‌లో మీకు హామీ ఏమొస్తుందండీ? నేను అలౌ చేస్తే కదా?

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః సుప్రీంకోర్టు తీర్పు కూడా అయిపోయింది సార్. దీనిపైన ఆదుకునే బాధ్యత భారత ప్రభుత్వానిది. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్: అడ్జార్న్‌మెంట్ మోషన్‌లో హామీ ఇవ్వరండీ. I am not allowing anybody. Please sit down.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: ఏదో ఒకటి చెప్పమనండి సార్. మాకు దీని మీద హామీ ఇవ్వాలి మీరు. (మైకు లేదు)

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: సుప్రీంకోర్టు తీర్పు కూడా అయిపోయింది. (మైకు లేదు)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: సార్, మేం జరిగేదాన్నే అడుగుతున్నాంగానీ, జరగని దాన్ని ఏమన్నా అడుగుతున్నామా? (మైకు లేదు)

MR. CHAIRMAN: You come with a Motion, I will allow it.

(అంతరాయం)

This is already posted. అడ్మిట్ అయ్యిందండీ. కొద్దిగా వినండి. ఆ Concerned Minister ఇక్కడ ఉన్నారా?

డా.ఎం.గేయానంద్: సార్, క్యాబినెట్ మీటింగ్ ఉందండి. ఇద్దరు మంత్రులు ఇక్కడ ఉన్నారు.

MR.CHAIRMAN: I am not allowing. Out of the rule…

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు: మంత్రులు ఎవరుంటే వాళ్ల ద్వారా చెప్పించండి సార్. (మైకు లేదు)

డా.ఎం.గేయానంద్: సంబంధిత మంత్రుల్ని రమ్మని చెప్పండి సార్. (మైకు లేదు)

MR.CHAIRMAN: Geyanand garu, you come with a Motion, I will allow and post it on any day you want.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, నేను రూల్-311 క్రింద నోటీస్ ఇచ్చాను. దాన్ని అడ్మిట్ చేసి డిస్కస్ చేయండి. (మైకు లేదు)

MR.CHAIRMAN: I have already admitted. That’s all right.

డా.ఎం.గేయానంద్: సంబంధిత మంత్రులెవరో వాళ్లని రమ్మని చెప్పండి సార్. ఇది చాలా పెద్ద ఇష్యూ. ఆ మంత్రి గార్ని రమ్మని చెప్పండి. ఇంతకంటే ముఖ్యమైంది మాకు ఏదీ లేదు. దీనికి సంబంధించిన మినిస్టర్ ఎవరో, వాళ్లనే వచ్చి ఈ సభకు జవాబు చెప్పమనండి. (మైకు లేదు)

MR. CHAIRMAN: I am not allowing you.

SRI YENDAPALLI SRINIVASULU REDDY: It is totally burning issue Sir.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః వాళ్లను జవాబు చెప్పమనండి సార్. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ః బాలసుబ్రహ్మణ్యం గారూ, మీరు మోషన్ ఇవ్వండి.

శ్రీ అంగర రామమోహన్ అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడతారు. వారికి మాట్లాడే అవకాశమివ్వండి. (మైకు లేదు)

(ఈ దశలో పోడియం వద్ద నున్న సభ్యులు తమ, తమ స్థానాలకు తిరిగి వెళ్లారు.)

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి: అధ్యక్షా, వారు చెప్పిన 'Contributory pension scheme' కాకుండా, 2004కు ముందున్న పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచే అంశాన్ని క్యాబినెట్ దృష్టికి తీసుకువెళతాము. ఈ విషయంలో క్యాబినెట్ రిజల్యూషన్ అవసరమని సభ్యులే చెబుతున్నారు. క్యాబినెట్ అంటే మేమిద్దరు మంత్రులమే కాదు కదా? ఈ అంశాన్ని క్యాబినెట్ దృష్టికి తీసుకొని వెళతాము. కేబినెట్‌లో డిస్కస్ చేసుకుంటాము. డిస్కస్ చేసి ఏ విషయాన్నీ మీకు తెలియపరుస్తాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః రేపు సభలో తెలియజేస్తారా సార్?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డిః రేపు సంబంధిత మంత్రి గార్ని రమ్మంటాము.

MR. CHAIRMAN: I will post it.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: సభ్యుల అభిప్రాయాన్ని కేబినేట్‌లోపెట్టి రేపు మేము మా అభిప్రాయాన్ని తెలియజేస్తామని మీరు హామీ ఇస్తున్నారా? మీరు నెగటివ్‌గా గానీ, పాజిటివ్‌గా గానీ ఇది మా ప్రభుత్వ అభిప్రాయమని రేపొద్దున మాకు సభలో చెప్పడానికి సిద్ధంగా ఉన్నారా? ఊరకే మేమేదో చెబుతాము, సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని చెప్పడం కాదు సార్ మాక్కావాల్సింది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీముపైన మీ ప్రభుత్వం యొక్క వైఖరి ఏమిటో తెలియజేయండి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీము మాకు పనికి రాదు, మేము ఒప్పుకోము, మేము పాత పెన్షన్ విధానమే అమలుపరుస్తాము అన్నదాన్ని ప్రభుత్వ వైఖరిగా ప్రకటించమని కోరుతున్నాము.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి: మేము హామీ ఇవ్వము. (మైకు లేదు)

(అంతరాయం)

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: అధ్యక్షా, ఇవాళ మనకు గౌరవ ఆర్థిక మంత్రిగారి రిప్లై ఉంది. అయన ఎలాగూ సభకు వస్తారు. వారు వచ్చిన తరువాత, ప్రభుత్వం యొక్క వైఖరిపైన, గౌరవ సభ్యులు లేవనెత్తినటువంటి అంశం పైన కూడా వారిని అడిగినట్లయితే బాగుంటుంది. వారిచ్చే రిప్లై పైన క్లారిఫికేషన్స్ ఎలాగూ వుంటాయి కాబట్టి, అప్పుడు వారు చెప్పడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్: నేను అదే చెబుతున్నాను. సంబంధిత మంత్రి గారు సభకు వస్తారు కదా అని. అంత ఎమోషన్స్ ఉంటే ఎలా? నేను డిస్ అలౌ చేసినా కూడా, I gave full opportinity to all of you.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : సార్ మేమిచ్చిన అడ్జార్న్‌మెంట్ మోషన్‌ని డిస్ అలౌ చేసారు. కానీ, పెన్షన్ అలౌ చేయండి. Please allow pension. Adjournment motion disallow చేసినా మాకు అభ్యంతరమేమీ లేదు. Pension allow చేయండి సార్. (మైకు లేదు)

డా.ఎం.గేయానంద్ః అధ్యక్షా, మేడమ్ చెప్పినట్లు బడ్జెట్ రిప్లై ఇచ్చే సందర్భంలో ఇది రాకూడదనే ఇప్పుడు చెప్పాము. (మైకు లేదు)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: బడ్జెట్ రిప్లై సందర్భంలో ఈ విషయాన్ని లేవనెత్తి మేము ఇదేవిధంగా నిలబడి గొడవ చేసే పరిస్థితి రాకూడదనే మేము వేరుగా పెట్టాము. మీరు ఆ రకంగా చేస్తామంటే చెప్పండి అలాగే చేస్తాము. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ : మరి ఏం చేయమంటారో చెప్పండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అందువల్ల, ఈ రోజు ప్రకటించమని ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. ఫలానా రోజు ప్రకటిస్తామని చెప్పమనండి. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్: ఒక మోషన్ ఇచ్చి నన్ను అడ్మిట్ చేయమని అడిగితే అది వేరే సంగతి. నిన్న మీరు అడిగారు, నేను పోస్టు చేసాను కదా! You follow a procedure. అది చేయకుండా అడ్జార్న్‌మెంట్ మోషన్ మీద మాట్లాడతామని అంటారు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: ఈ ఇష్యూ మీద మేము సభనే వాయిదా వేయమని అడుగుతున్నాం సార్. అంత పెద్ద ఇష్యూ క్రింద మేం ఫీల్ అవుతున్నాము. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ః నేను అలౌ చేయలేదు కదా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అలౌ చేయాలి సార్. (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ః ఎలా చేస్తారండీ. Adjournment motion is a different matter.

డా.ఎం.గేయానంద్ః ఇది ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన విషయం సార్. ఇంతకంటే ముఖ్యమైన విషయం ఏముంది సార్? (మైకు లేదు)

మిస్టర్ ఛైర్మన్ః అందుకే ఈ రోజు అడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. ఏమిటిది? You come with a Motion, I will examine.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : ఇది Very serious issue Sir. ఇది రగులుతున్న సమస్య. మీరు ఇంకా కొన్ని రోజులు పోతే దీని ప్రభావాన్ని చవిచూస్తారు సార్. దీని మీద చాలా పెద్ద ఎత్తున గందరగోళం వుంది. (మైకు లేదు)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: ముందొకసారి పెన్షనర్లకు డిఏ ఇవ్వకుండా చేసి ప్రభుత్వాలకు ప్రభుత్వాలే అస్థవ్యస్థమైనాయి. మళ్లీ ఇప్పుడు ఆ పరిస్థితి తెచ్చుకోకండి. దీని సంగతి తేలాలి ఏదో ఒకటి మాకు కావాలి. We need an assurance on this issue. This is not a small issue. మీరు క్షేత్రస్థాయికి వెళ్లండి మీక్కూడా తెలుస్తుంది. మేము ఎమ్మెల్యేందరికీ ఒక కాపీ పంపించాము. నిన్న అసెంబ్లీలో కూడా ఈ అంశం చర్చకు వచ్చింది. ఎమ్మెల్యే శ్రీమతి చరితా రెడ్డి గారు కూడా దీని మీద సుదీర్ఘంగా మాట్లాడారు. (శ్రీమతి ప్రతిభా భారతిగారిని ఉద్దేశించి) మీరు కూడా మాట్లాడండమ్మా. 2004 తరువాత నియమింపబడి పెన్షన్ లేకుండా ఉండేవాళ్లలో మీ బంధువులు కూడా ఉంటారు. ఇదేమీ చిన్న విషయం కాదు. సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా ఉద్యోగి రిటైరైతే..

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: అధ్యక్షా, ఇది చిన్న విషయం కాదు కాబట్టి, ఆర్థికశాఖా మంత్రిగారు దీనికి సంబంధించిన మంత్రిగారు కాబట్టి, ఆయన సభకు వచ్చినప్పుడు అడిగితే, అథెంటిక్‌గా ఆన్సర్ చెప్పే అవకాశం ఉంటుందని నా అభిప్రాయం.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, అట్లయితే ఆర్థిక శాఖా మంత్రిగారు రిప్లై ఇవ్వడం ప్రారంభించిన వెంటనే మేము మొట్టమొదటగా దీన్నే అడుగుతాము. ఆయనను మిగతావి మాట్లాడనివ్వకుండా మేము కూడా ఇదే విధంగా వ్యవహరిస్తాము. Do you accept it? (మైకు లేదు)

శ్రీమతి కావలి ప్రతిభా భారతిః నో... నో.. నేనేమీ మధ్యలో రావడం లేదండి. (మైకు లేదు)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: మేము ఏదో ప్రత్యేక సందర్భంలో మాట్లాడి దీనిని ఏదో పరిష్కారం చేయాలని అనుకున్నాము. అట్లా కాదు Finance Minister budget speechతో దీనిని ముడి పెట్టి చేయాలనుకున్నట్లయితే , బడ్జెట్‌ను ఆమోదించకుండా ముందు మేం దీని సంగతి తేల్చండని అడిగే పరిస్థితికి వెళతాము. (మైకు లేదు)

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: మంత్రిగారు రిప్లై ఇస్తారండి. మీరు ఒక వేళ satisfy అవ్వలేదనుకోండి clarifications అప్పుడు ఖచ్చితంగా ప్రతి ఒక్కరు ఇప్పుడు ఎవరైతే ఈ ఇష్యూ లేవనెత్తారో ఆ సభ్యులందరూ కూడా అడగవచ్చు. వారు రిప్లై ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. On behalf of the Government, మంత్రి గారిచ్చే రిప్లైలో మీరు ఏది అడిగినా చెప్పేందుకు ఆయన సిద్ధంగా ఉంటారు కదా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: ఏమిటి సార్ ఇది? ఆర్థిక శాఖా మంత్రి గారు బడ్జెట్ రిప్లై ఇచ్చేటప్పుడు, మేము దీన్ని ఇష్యూ చేయమంటారేమో చెప్పండి. మేము ఆ విధంగానే చేస్తాము. We will make it an issue. మాకు స్పష్టమైన హామీ వచ్చేదాకా ఈ బడ్జెట్ రిప్లై అవసరంలేదని మేము కూడా అంటాము. (మైకు లేదు)

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: అధ్యక్షా, సమస్య పరిష్కారం కాకుండా ఇష్యూ చేయాలనుకుంటే ఇక వారిష్టం. సమస్య పరిష్కారం కావాలనే ఆలోచన కలిగి ఉన్నట్లయితే.. (మైకు లేదు)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: పరిష్కారం కావాలనేనమ్మా. సమస్యను పరిష్కారం చేయమనే మేము  అడిగేది కూడా. పరిష్కారం కాకపోతే ఇంకేమి కావాలి తల్లి. (మైకు లేదు)

శ్రీమతి కావలి ప్రతిభా భారతి: మరేమిటండీ? ఇష్యూ చేయాలా అని మీరడిగితే ఏం చెప్పమంటారు? ఇష్యూ పరిష్కారం కావాలనే నేను ఒక సలహా చెప్పాను. అందువల్ల ఫైనాన్స్ మినిస్టర్ గారు రిప్లై ఇవ్వడానికి సభకు వస్తున్నారు కాబట్టి అప్పుడు మీరు అడిగినట్లయితే ఖచ్చితమైన సమాధానం వారి నుండి రాబట్టవచ్చు. అది నా సూచన. వింటే వినండి లేకపోతే లేదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: మాకు  కూడా కావల్సింది పరిష్కారమేనమ్మా ప్రచారంకాదు, పోరాటంకాదు.  మాకు ఇష్యూ పరిష్కారం కావడమే కావాలి. మీరు అలా చేస్తే మీకే పేరు వస్తుంది, మీరు ఇలా చేసారనుకోండి మాకేమి వస్తుంది.  ప్రభుత్వం పరిష్కారం చేసిందని మీకే గౌరవం వస్తుంది, మాకేమి వస్తుంది? (మైకు లేదు)

మ.12.30

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, సమస్య తీవ్రతను గమనించిన తర్వాత, గౌరవ మంత్రివర్యులు సభలో ఉన్న నేపథ్యంలో దీనిమీద ప్రభుత్వం యొక్క వైఖరి ఏమిటి  లేదా ఎప్పటిలోగా ప్రకటిస్తారు, దీనిని ఎప్పుడు చర్చిస్తారు, ఇంతవరకూ ప్రభుత్వం యొక్క ఆలోచన స్వరూపం ఏమిటి, దానికి సంబంధించిన వివరాలు మాకు ఈసభ ద్వారా ప్రజలకు, ఆ పెన్షనర్లకు తెలియపరచవలసినటువంటి బాధ్యత ఉన్న పరిస్థితుల్లో ఈ అవకాశం తీసుకోవడం అనేది ప్రభుత్వానికి కూడా ఒక మంచి అవకాశం.  నేను మనవిచేసేదేమంటే, బడ్జెట్‌లో అనేక విషయాలు, అనేక ప్రస్తావనలు, అనేక సప్లిమెంటరీలు రావడంలో భాగంగా ఇది అంత చిన్న విషయం కాదు. This is a policy matter of the Government of the day in respect to the payment of pensions on par with that of 2004 employees.  That is the problem.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు:  అధ్యక్షా, చట్టప్రకారం  2004వ సంవత్సరం నుంచి  ఇది అమలు కావాలి. కానీ, వాస్తవంగా ఇది అమలులోకి మాత్రం  2009వ సంవత్సరం నుంచి వచ్చింది. ఆ ఐదు సంవత్సరాల మధ్యలో ఉన్నవారికి సమాధానం లేదు.  మధ్యలో చనిపోయిన వారికి కూడా సమాధానం లేదు.  అందుకోసమే ఈ అంశంపై మాసోదరులు వాయిదా తీర్మానాలను మీకు సమర్పించారు.  నేను వేరే రూపంలో 311 క్రింద తమరికి ఇదివరకే  ఇవ్వడం జరిగింది.  మీరు దానిని అడ్మిట్ చేశారు.  ఈ అంశం ముఖ్యమైనది. కాబట్టి దీనిని సభలో అందరూ చర్చించాలి. దీనిపై ఒక లఘుచర్చను నిర్వహించి మంత్రులు మరియు అధికారులందరి సమక్షంలో మాట్లాడి ఒక సరైన నిర్ణయం తీసుకుని దీనికోసం ఒక Special Constitutional Committee ను నియమిస్తారా లేకపోతే సి.పి.ఎస్. విధానంలో లోపాలను చర్చిస్తారా అనే వాటిపై ప్రభుత్వం శ్రద్ధ వహించి సరైన చర్యలు చేపడితే ఒక సిస్టమేటిక్‌గా వెళుతుందని మా భావన.  ఏదైనా సి.పి.ఎస్. విధానమనేది చాలా ఇబ్బందికరంగా ఉంది. ప్రభుత్వాన్ని నమ్ముకుని ఉద్యోగంలో చేరి, ప్రభుత్వానికి

సేవచేసిన కుటుంబాలు పదవీవిరమణ పొందిన తర్వాత వారికి హెల్త్‌కార్డు ఉండదు, గ్రాట్యుటీ ఉండదు, ఏదైతే ఎల్.ఐ.సి.లో షేర్లు పెట్టుకుంటారో ఆ షేర్ డబ్బులు మాత్రమే వస్తాయి. అది కూడా పదవీవిరమణ పొందిన తర్వాత రూ. 10 లక్షల లోపు ఉంటే మళ్లీ తీసుకోలేరు. రూ. 10 లక్షలు దాటి ఉంటేనే 60 శాతం మొత్తాన్ని ఆ ఉద్యోగికి ఇస్తారు. 40 శాతం మొత్తాన్ని మళ్లీ ఎల్.ఐ.సి.లో డిపాజిట్ చేస్తారు. ఉద్యోగి తను దాచుకున్న డబ్బును తీసుకోవడానికి కూడా ఎక్కడా స్వేచ్ఛలేదు. ఉద్యోగం చేసేటపుడు 10 శాతం మొత్తాన్ని ఉద్యోగి కడతాడు. ప్రభుత్వం 10 శాతం మ్యాచింగ్ గ్రాంటును ఇస్తుంది. ఆ మొత్తం ఎక్కడున్నదో కూడా ఎవరికీ తెలియదు. ఈ పథకాన్ని 2004వ సంవత్సరంలో ప్రవేశపెట్టడం జరిగింది. 2009వ సంవత్సరం నుంచి అమలుచేయడం జరుగుతోంది. ఈనాడు 2016 వ సంవత్సరంలో ఉన్నాము. ఈ 7 సంవత్సరాలలో ఈ పథకం ఉద్యోగులకు సానుకూలంగా, సిస్టమేటిక్‌గా లేదు కాబట్టి దీనిపై రెవ్యూచేయాలని, ఈ సభద్వారా ప్రభుత్వానికి మంచి సూచనలు ఇవ్వాలని నేను తమరిద్వారా కోరుతున్నాము.

అధ్యక్షా, సి.పి.ఎస్. విధానంపై వాయిదా తీర్మానాన్ని మా సోదరులు ఇంతకుముందే ఇచ్చారు. నేను కూడా 311 క్రింద పి.ఆర్.టి.యు.ఫ్రంట్ తరపున తమరికి ఇవ్వడం జరిగింది. కాబట్టి దానిని admit చేసి, లఘుచర్చను పెట్టి సభలో అందరి సలహాలు, సూచనలు తీసుకుని మనకోసం, ప్రభుత్వం కోసం, పేదలకోసం సేవచేసే లక్షలాది మంది ఉద్యోగులకు ఏరకంగా న్యాయంచేయవచ్చో ఆలోచించవలసిందిగా నేను సభకు విజ్ఞప్తిచేస్తున్నాను.

డా. బచల పుల్లయ్య: అధ్యక్షా, ఈమధ్య కాలంలో నేను కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు ప్రాంతంలో ఉన్న ఒక ఉన్నతపాఠశాలకు వెళ్లాను. ఆ పాఠశాలలో పనిచేసే ఒక ఉపాధ్యాయుడు చాలా బాధతో ఉన్నాడు. ఆయన సమస్య ఏమిటని నేను అడిగి తెలుసుకున్నాను. ఆయన, ఆయన భార్య ఇద్దరూ టీచర్లుగా పనిచేస్తున్నారు. వారు 6 నెలల క్రితం ఒక గ్రామానికి వెళుతూ ఉంటే, ప్రమాదం జరిగి అతని భార్య చనిపోయింది. అతని భార్య సి.పి.ఎస్. పథకంలో ఉంది. ఆ పథకంలో ఉన్నవారి పరిస్థితి ఏమిటంటే, చనిపోయిన తర్వాత ఎటువంటి బెనిఫిట్స్ వస్తాయో అర్థంకాని పరిస్థితిలో వారున్నారు. అంతేగాక, బ్రతికివున్న వారి అక్కౌంట్‌లో ఎంత డబ్బు ఉన్నదో వారికే తెలియని పరిస్థితి ఉంది. కాబట్టి సి.పి.ఎస్. పథకం అనేది అనేక లోపాలతో, సమస్యలతో కూడుకుని ఉందని తమరిద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మిగిలిన రాష్ట్రాల్లో ఈ పథకాన్ని తీసివేయడం జరిగింది. గతంలో ఏదైతే పెన్షన్ పథకమున్నదో అదే అందరికీ సమ్మతంగా ఉంది. సి.పి.ఎస్. విధానం వల్ల చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు ఇబ్బందిపడుతున్నారు. ఈ అంశాన్ని పరిశీలించి మిగిలిన రాష్ట్రాల మాదిరిగానే మన రాష్ట్రప్రభుత్వం కూడా ఆలోచించి తప్పనిసరిగా సి.పి.ఎస్. విధానాన్ని తీసివేసి గతంలో అమలుచేసిన పెన్షన్ విధానాన్నే తీసుకురావడం కోసం ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.ఎం.గేయానంద్ (మైకు లేకుండా): సభలో అందరి అభిప్రాయం కూడా అదే సార్.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (మైకు లేకుండా): అధ్యక్షా, సి.పి.ఎస్. విధానాన్ని బలపరిచే వారు ఈ సభలో ఎవరూ లేరని మేము అభిప్రాయపడుతున్నాము. ఎవరైనా బలపరిచేవారుంటే చెప్పమనండి, మాకేమీ అభ్యంతరం లేదు.

డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి: అధ్యక్షా, ఇది కొంతమంది వ్యక్తులకు జరుగుతున్నటువంటి అన్యాయం.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (మైకు లేకుండా): అధ్యక్షా, కొంతమంది వ్యక్తులు కాదు, దీనిలో దాదాపు లక్షా ఏభైవేల మంది ఉద్యోగులున్నారు.

డా. ఎం.వి.వి.ఎస్.మూర్తి: అధ్యక్షా, నేను ఇంతమంది అని ఫిగర్ చెప్పలేదు. ఇది జీవితాలకు సంబంధించినటువంటి సమస్య కాబట్టి ప్రభుత్వం కూడా సానుభూతితో ఆలోచించాలి. ఎందుకంటే, కొంతమందికి ఒక న్యాయం, మరికొంతమందికి ఇంకొక న్యాయం ఉండకూడదు. అందరికీ సమన్యాయం అనేది ప్రధానం. సమన్యాయం జరగడానికి అసెంబ్లీలో మంత్రివర్గం దృష్టికి ఈ అంశం వెళ్లింది. వారివద్ద నుంచి వచ్చిన తర్వాత, బడ్జెట్ అయిన తర్వాత, మాజీ స్పీకర్‌గారు శ్రీమతి ప్రతిభాభారతి గారు చెప్పినట్లు, సభ్యులు లేవనెత్తిన సమస్యల గురించి అవసరమైతే మనం చర్చించుకుని వారికి న్యాయం చేయడానికి ప్రయత్నించవచ్చు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (మైకు లేకుండా): అధ్యక్షా, అదేమాటను మంత్రిగారు చెప్పినట్లయితే మాకు ఉపయోగకరంగా ఉంటుంది.

డా. ఎ.ఎస్. రామకృష్ణ : అధ్యక్షా, నేడు మా సభ్యులంతా లేవనెత్తినటువంటి అంశం చాలా న్యాయమైనటువంటిదని నేను అనుకుంటున్నాను. అందుచేత, 2004 వ సంవత్సరానికి ముందు ఉన్నటువంటి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించవలసినటువంటి ఆవశ్యకత వచ్చింది. ఇటీవల ఉపాధ్యాయులంతా కూడా ఈ అంశం విషయంలో ఆందోళన చేస్తున్నారు. వారి అన్ని డిమాండ్ల కంటే ఇది ముఖ్యమైన డిమాండుగా నేను గుర్తించడం జరిగింది. ఎందుకంటే, మనం సంక్షేమరాజ్యం అని చెబుతున్నాము. ముఖ్యంగా, నేడు ఉపాధ్యాయులతో సహా ఉద్యోగులందరినీ బాగా వేధిస్తున్నటువంటి సమస్య ఇది. పదవీవిరమణ చెందిన తర్వాత ఎవరైనా కూడా శాంతియుతమైన, సౌఖ్యమైనటువంటి జీవితాన్ని కోరుకుంటాము. మరి ఉద్యోగంలో ఉన్నప్పుడే పదవీవిరమణ పొందిన తర్వాత మన జీవితం ఏమిటా అని ఇప్పటినుంచే భయం, ఆందోళన అనేది రావడం నిజంగా అది కొన్ని రోగాలకు కూడా దారితీస్తుందని నాకు అనిపిస్తోంది. ఇది మంచిది కాదు. నాకైతే విశ్వాసముంది, నాకైతే నమ్మకముంది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అనుకూలమైనటువంటి ప్రభుత్వం, వారి కోసం సానుకూలమైనటువంటి నిర్ణయం తీసుకుంటుందని నాకు పూర్తి విశ్వాసముంది. ఆ విధమైన ప్రతిస్పందన రావాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీ రాము సూర్యారావు: అధ్యక్షా, అధికార ప్రతిపక్షసభ్యులు మానవతా దృక్పథంతో చేస్తున్న ఈ డిమాండు గురించి ఆలోచించి సభలో చర్చకు అవకాశం ఇవ్వవలసిందిగా తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: బాలసుబ్రహ్మణ్యం గారూ, ఆర్థికశాఖా మంత్రిగారు వస్తారు, ఆ తర్వాత సమాధానం కూడా చెబుతారు. అప్పుడు మీరు కూడా మాట్లాడతారు కదా?

శ్రీ ఏటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, జనరల్ బడ్జెట్ కాబట్టి చాలా అంశాలు వస్తాయి. చాలా క్లారిఫికేషన్లు అడుగుతాము. అంత స్పెసిఫిక్‌గా ఇది ఉండదని చెప్పి మేము ఈ మోషన్‌ను ఇవ్వడం జరిగింది. లేకపోతే మేము అక్కడే కొంచెం గట్టిగా మాట్లాడి సమాధానం కావాలని అడిగి ఉండేవాళ్లం. Budget is a very big issue. దానిలోకి తీసుకుపోయి దీనిని పెట్టి మేము మళ్లీ డివిజన్ కోరడం లాంటిది అవుతుంది. అందుచేత, ఈ వాయిదా తీర్మానం ఇవ్వడం ద్వారా సభ దృష్టికి తీసుకురావాలని ఏదో ఒక రకమైన సమాధానం గానీ, హామీ గానీ మాకు వస్తుందనే ఉద్దేశ్యంతో దీనిని చేశాము. బడ్జెట్ రిప్లై సమయంలో మేము మాట్లాడాలని మీరు చెబితే ఇదే wave length లో మాట్లాడవలసి వస్తుంది కదా, చెప్పండి సార్. బడ్జెట్ గురించి మాట్లాడినపుడు చెప్పడానికి నాకేమీ అభ్యంతరం లేదు.

మిస్టర్ ఛైర్మన్: అందుకే wait చేయండి.

శ్రీ ఏటపు బాలసుబ్రహ్మణ్యం: సార్, ఈరోజు క్యాబినెట్ సమావేశం జరగబోతోంది. ఈ అంశాన్ని క్యాబినెట్ దృష్టికి తీసుకువెళతామని అయినా వారిని చెప్పమనండి. మిగిలిన విషయాలు సభ అయిపోయేలోగా చూద్దాము.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, వారు చెప్పిన ప్రకారం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఎటువంటి నష్టం వస్తుందో, ఈ పెన్షన్ విధానం వల్ల ఎటువంటి నష్టం వస్తుందో అన్నింటినీ పరిశీలిస్తాము. We have greatest respect towards employees. అందువల్లనే ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్‌ను ఇచ్చాము. గౌరవసభ్యులు సభలో లేవనెత్తిన ఈ అంశాన్ని తప్పకుండా క్యాబినెట్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. ఈ అంశంపై లఘుచర్చను తమరు అనుమతించినా మాకు అభ్యంతరం లేదు.

MR. CHAIRMAN: Now, I will take-up Item No.II. All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

**4.PAPERS LAID ON THE TABLE**:

1) A copy of the Annual Audit Report along with Audited Annual Accounts of the Tirupati Urban Development Authority, for the Years, 2013-14, as required under Section 24(4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975.

2) A copy of the Audit Report on the Accounts of the Visakhapatnam Urban Development Authority, for the Year, 2013-2014, as required under Section 24(4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975.

మ. 12.40

**5.) 2016–17 సంవత్సర వార్షిక బడ్జెట్ పై సాధారణ చర్చ :**

శ్రీ వెంకట సతీష్‌కుమార్‌రెడ్డి సింగారెడ్డి (శాసన సభా నియోజక వర్గం): అధ్యక్షా, 2016–17కు సంబంధించినటువంటి రూ.1,35,000కోట్లకు పైగా ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని

రంగాలను ఆదుకునే విధంగాను, చాలా సంతృప్తికరంగా ఉందని తెలియజేస్తున్నాను. గడిచిన మూడు, నాలుగు రోజులనుంచి ఈ బడ్జెట్‌మీద జరుగుతున్న చర్చల్లో శాసనసభలో జరుగుతున్న ప్రొసీడింగ్స్‌ను దినపత్రికలద్వారా తెలుసుకోవడం, కొంతమంది సభ్యులు చేస్తున్న వాదనలన్నీ విన్న తరువాత ఒకరకమైన బాధ కూడా కలుగుతోంది. ఈ రాష్ట్ర విభజనని మనందరమూ కోరకపోయినప్పటికీ విభజనకు గురి కావడం, ఆ తరువాత కేంద్రప్రభుత్వంనుంచి హామీలు అమలుకానప్పటికీ కూడా ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలకు అన్ని రంగాల్లో కూడా ముందుంచాలనే ఉద్దేశంతో వారు చేసిన ప్రయత్నాలకు మనందరమూ కూడా ఒకసారి ఆలోచన చేయాల్సిందిగా కోరుకుంటున్నాను.

అధ్యక్షా, రెండు, మూడు సంవత్సరాలుగా ఆంధ్రరాష్ట్రంలో ఇదేరకంగా ఫలితాలు ఉంటాయని ఎన్నికల ముందు అనేక సర్వేలు చెప్పడం జరిగింది. అవన్నీ కూడా నేను చూడడం జరిగింది. కానీ ఈ రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆ సర్వేల ఫలితాలు పూర్తిగా మారిపోయింది. రాష్ట్ర విభజన వరకూ ఒక పార్టీ అధికారంలోకి వస్తుందని అన్ని సర్వేలూ వెల్లడించినా, రాష్ట్ర విభజన తరువాత పూర్తిగా ఒక యూ టర్న్ తీసుకున్నటువంటి పరిణామాలు మనందరమూ కూడా చూశాము. ఈ విభజన తరువాత ఆంధ్రరాష్ట్రం చాలా వెనుకబడిపోతోంది, ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడడానికి ఒక మంచి నాయకుడు కావాలని, ఒక బలమైన నాయకత్వముంటే తప్ప ఈ యొక్క క్లిష్ట పరిస్థితులనుంచి రాష్ట్రం బయటపడదని, అలాంటి సమర్థుడైన నాయకుడు ఒక్క చంద్రబాబునాయుడుగారే అని ప్రజలందరూ కూడా అనుకున్నారు. అలాగే దానితోపాటు బి.జె.పి, తెలుగుదేశం కాంబినేషన్‌తో మోడీగారు ప్రధానమంత్రి అయితే ఆయన కేంద్రంలోను, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు రాష్ట్రంలోను పరస్పరం సహకరించుకుని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారనే గట్టి నమ్మకంతో ఇక్కడున్న ప్రజలందరూ తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు.

ఎన్నికలైన తరువాత 2014 నుంచి ఇప్పటివరకూ దాదాపు 20 నెలలపైగా జరిగిన తెలుగుదేశం పాలనలో చంద్రబాబునాయుడుగారు చేస్తున్నటువంటి అనేక పథకాలు చూసిన తరువాత నిజంగా నాకు చాలా సంతోషమనిపిస్తోంది. ఈరోజు రూ.16,000కోట్ల నుంచి రూ.17,000కోట్ల వరకూ లోటు బడ్జెట్ అంటున్నారు. నెల నెలా జీతభత్యాలు వస్తాయో, లేదో అనికూడా అనేకమంది అనుమానాలు కూడా ఆనాడు వ్యక్తం చేశారు. కానీ అటువంటి పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ కూడా 43 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడమంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారియొక్క మనస్థైర్యాన్ని మనందరమూ అభినందించాలి. ఒకవైపు ఎన్నికల సమయంలో తెలుగుదేశంపార్టీ ఎన్నో హామీలిచ్చింది. రూ.16,000కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ రైతుల ఋణమాఫీ, డ్వాక్రా మహిళల ఋణాలమాఫీ, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ వంటి కార్యక్రమాలపై అంచెలంచెలుగా ఏ రకంగా ముఖ్యమంత్రిగారు ప్రయత్నంచేస్తున్నారో మనందరమూ కూడా ఒకసారి ఆలోచన చేయాలి. రూ.50,000లోపు ఉన్న ప్రతి ఒక్క రైతూ కూడా పునరుత్పత్తిని సాధించాడు. అది నూటికి నూరుపాళ్ళుకూడా అమలైందని ఈ సందర్భంగా చెప్పకతప్పదు. రూ.1,50,000 వరకూ ఋణాలున్నటువంటి 30, 40 శాతంమంది రైతులకు ఈరోజు రాష్ట్ర పరిస్థితి బాగలేదుకాబట్టి ప్రతీ సంవత్సరం అయిదు విడతలుగా వాళ్ళయొక్క ఋణాన్ని చెల్లించడమే కాకుండా దానికవసరమైన 10శాతం వడ్డీని కూడా ఈ ప్రభుత్వం చెల్లుబాటు చేస్తోందంటే ముఖ్యమంత్రిగారికి రైతులమీద ఉన్నటువంటి ప్రేమకు అద్దం పడుతుంది.

పెన్షన్‌ను రూ.210 నుంచి రూ.1000కి, వికలాంగులకైతే రూ.1500 వరకూ కూడా అందచేయడం జరుగుతోంది. ఎన్ని కార్యక్రమాలుచేసినా అక్కడక్కడా కొంతమంది ప్రతిపక్ష సభ్యులు వేసే ప్రశ్నలు నిజంగా బాధ కలిగిస్తోంది. మన దగ్గరేమైనా అల్లా ఉద్దీన్ అద్భుత దీపముందా?

రూ.17,000కోట్ల లోటు బడ్జెట్ ఉందని ప్రతి ఒక్కరికీ కూడా తెలిసినప్పటికీ మాట తప్పకుండా ఈరోజు ఋణమాఫీ అమలుచేస్తున్నారు. అదేరకంగా పెన్షన్ విషయంలో రూ.1000 నుంచి రూ.1500 తు.చ తప్పకుండా అమలుచేస్తున్నాం. ఈరోజు అనేకమంది సభ్యులు అనేకమాటలు మాట్లాడుతున్నారు. దాదాపు రూ.8,000కోట్లు పెట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క మహిళకూ ఆర్థిక సహాయం అందించడానికి రూ.10,000 కేపిటల్ ఎఫీషియంట్ ఫండ్ అనే రివాల్వింగ్ ఫండ్ పెట్టి, దాని ద్వారా మళ్ళీ ఋణాలు పొందేవిధంగా ప్రభుత్వం చర్య తీసుకుందంటే అభినందించాల్సిందిపోయి కొంతమంది సభ్యులు ఎక్కడ అమలవుతుందన్నారు.

ఈ మధ్య నేను చాలా విస్తృతంగా పులివెందుల నియోజకవర్గంలో పర్యటించడం జరిగింది. అనేక గ్రామసభలు, జన్మభూమి సమావేశాలకు వెళ్ళినప్పుడు ఈ అంశాలమీద నా వైఖరిని, ప్రభుత్వ వైఖరిని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. పులివెందుల నియోజకవర్గమంటే ఈ రాష్ట్రంలోని ప్రతిపక్ష నాయకుడియొక్క సొంత నియోజకవర్గం. 1979 సంవత్సరం నుంచి ఒకే కుటుంబం ఆధీనంలో ఉన్నటువంటి నియోజకవర్గం. ఆ నియోజకవర్గంలో ఈ పథకాల గురించిన వివరణ ఇస్తోంటే ప్రతి ఒక్కరూ కూడా వీటిని సమర్ధించారు తప్పితే ఏ ఒక్క గ్రామ సభలో కూడా దానిని వ్యతిరేకించిన వాళ్ళు, అమలుకాలేదని మాట్లాడిన వాళ్ళు లేరు. నేను పర్యటించిన ప్రాంతాల్లో ఎక్కడాకూడా చిన్న ఇబ్బందికూడా రాలేదు. అంటే ముఖ్యమంత్రి చేస్తున్న పనులవల్ల ప్రజలు చాలా సంతృప్తిగా ఉన్నారు. నిజంగా వ్యతిరేకతే ఉంటే ఆ సభల్లో ఏ ఒక్కరైనా మాట్లాడేవారు. ప్రతిపక్షాలకు చాలా బలమైనటువంటి నియోజకవర్గం పులివెందుల. ఆ నియోజకవర్గంలో దాదాపు 70, 80 శాతం గ్రామాల్లో సైకిల్ యాత్రచేశాను. జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నాను. ఎక్కడాకూడా వ్యతిరేకత లేదు. ఇన్ని కష్టాలలో ఉన్నప్పటికీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఏరకంగా పనిచేస్తున్నారో మనందరమూ కూడా చూస్తున్నాం.

నాకు ఒకానొక సందర్భంలో ముఖ్యమంత్రిగారి కార్యాలయానికి వెళ్ళి, అక్కడి సిబ్బందితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడినప్పుడు వాళ్ళు ఒక మాట చెప్పారు. ఒకసారి ముఖ్యమంత్రిగారు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వచ్చి, తిరిగివెళ్ళేటప్పుడు ఆయన మనవడ్ని ఎత్తుకుని బయటికి వస్తున్నప్పుడు, ఆ అబ్బాయేమో ముఖ్యమంత్రిగారిని పోవద్దని వదలకుండా గట్టిగా చొక్కా పట్టుకున్నాడంట. ఆ పిల్లాడ్ని తీసుకుని మేడమ్‌కు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తోంటే ఆ అబ్బాయేమో ఇవ్వద్దని గట్టిగా చొక్కా పట్టుకున్నాడంట. ఒకపక్క ఆ మనవడ్ని చూసుకుని ఏమనాలో అర్థంకాలేదు. ఇంట్లోకి వెళ్ళి ఒక పది నిముషాలు ఆ అబ్బాయిని సముదాయించి మేడమ్‌కు అప్పజెప్పి తిరిగి ఈ రాష్ట్రం కోసం, రాష్ట్రప్రజలకోసం తాత ప్రేమను కూడా కాదనుకుని వచ్చారంటే ఈ ప్రజలపట్ల ఎంత ప్రేమ ఉందో మీరందరూ కూడా అర్థం చేసుకోండి. నాకు చంద్రబాబునాయుడుగారితో దాదాపు 25 సంవత్సరాల నుంచి చాలా దగ్గరగా సంబంధముంది. వారు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనాయకుడుగా ఉన్నప్పుడు వారు ఖాళీగా ఉన్న సమయంలో వారి ఇంటి దగ్గరో, కార్యాలయం దగ్గరో గడిపేవాడిని. హైదరాబాద్ నగరమంటే చంద్రబాబునాయుడుగారికి విపరీతమైన అనుబంధం. గడిచిన 25 సంవత్సరాలలో ఆయనతో

నాకున్న అనుభవంతో చూస్తే ఒక పది, పదిహేను రోజులు హైదరాబాద్‌కు దూరంగా ఉన్నారుకానీ, ఆల్‌మోస్ట్ ప్రతి ఒక్కరోజూ కూడా హైదరాబాద్‌కు వచ్చే పరిస్థితి. మరి అటువంటి వ్యక్తి ఈరోజు ఈ రాష్ట్ర ప్రజల కారణంగా, ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవాల్సిన అవసరముందని, అందరికంటే ముందు నేను విజయవాడకు పోయి నివాసం ఏర్పాటుచేసుకుంటే తప్ప మిగతా వాళ్ళందరికీ కూడా విశ్వాసం ఉండదనే ఉద్దేశంతో ఆయన ఏరకంగా ఈరోజు వెళ్ళి విజయవాడలో ఉంటున్నారనేది మీరందరూ కూడా ఆలోచన చేయవచ్చు.

మ.12.50

మనం ప్రభుత్వాన్ని విమర్శలు చేసేప్పుడు ఇది సాధ్యమా? కాదా? అనేది ఆలోచించుకోవాలి. మనకు ఉండే నిధులు, మన రాష్ట్రానికి పన్నుల ద్వారా వచ్చే నిధులు సక్రమంగా అమలు అవుతున్నాయా? లేదా? దీనిలో ఏమైనా దుర్వినియోగం చెందుతున్నాయా అనేది కూడా ఆలోచించాలి. నాది పులివెందుల నియోజక వర్గం. ఇక్కడ కొంతమంది సభ్యులు రాయలసీమకు అన్యాయం జరుగుతుందని, మరి కొంతమంది కడప జిల్లాకు అన్యాయం జరుగుతుందని, రకరకాలుగా వాదనలు వినిపించారు. మా ప్రాంతం నుంచి అనేక మంది రైతులు వచ్చి, ముఖ్యమంత్రి గారిని కలిసి విపరీతమైన కరవుకాటకాలతో, అక్కడి భూగర్భజలాలు పూర్తిగా అడుగంటిపోయి, చీని చెట్ల సంపదంతా కూడా నీళ్లు లేక ఎండిపోయే ప్రమాదముందని, ఒక టి.ఎం.సి నీళ్లైనా ఇచ్చి ఆ ప్రాంతంలో ఉన్న చెరువులు నింపితే అక్కడి భూగర్భ జలాలు పెరిగి, ఆచెట్లన్నీ బ్రతుకుతాయని చెప్పారు. అయితే, అక్కడ మనకుండేటువంటి కోటా అయిపోయినప్పటికీ కూడా ఆయన ఎక్కడెక్కడి నుండో నీటిని సమకూర్చుకుని, ఒక టి.ఎం.సి నీళ్లు ఇచ్చి, మా పులివెందుల ప్రాంతంలో ఉన్న చీనీ చెట్ల సంపదనంతా కాపాడినటువంటి ఘనత ముఖ్యమంత్రిది.

అయితే ఈ సందర్భంగా మీ అందరికీ నేను ఒకమాట చెప్పదలచుకున్నాను అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక సీట్లు వచ్చాయి. దాదాపు ఒకటిరెండు సీట్లు తప్పితే, మిగతావన్నీ కూడా తెలుగుదేశం పార్టీ గెలిచింది. ఒక రకమైన వాదన అక్కడ జరిగింది. మా అనంతపురం నుంచి నీళ్లు పోవాలి, లేకుంటే మేము పోనివ్వమని అక్కడ ఉన్న పార్లమెంటు సభ్యులు, ఆ కాలువగట్లు తెంచి, నీరురానివ్వకుండా మాకు అడ్డుపడ్డ సందర్భం ఉంది. అప్పుడు ముఖ్యమంత్రిగారు సింగపూర్‌లో ఉన్నారు. అయినప్పటికీ, మా పులివెందులలో ఉన్న రైతులు ఇబ్బంది పడకూడదని వెంటనే సంబంధిత ఎస్పీకి, కలెక్టర్‌కి ఫోన్ చేసి పార్లమెంటు సభ్యులు ఎంతటివారైనా కూడా వారందరినీ కస్టడీకి తీసుకోమని చెప్పి, వెంటనే తెంచిన గట్లను పూడ్చి మాకు నీళ్లిచ్చిన సందర్భం ఉంది. నేను ఇది ఎందుకు చెబుతున్నానంటే, ఒక ప్రాంతానికి గానీ, ఒక వర్గానికి గానీ ముఖ్యమంత్రిగారు వ్యతిరేకం కాదు. మరి గడిచిన 35-40 సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీని ఒకసారి కూడా గెలిపించని పులివెందుల నియోజక వర్గానికి కూడా అక్కడ ఉన్న రైతులు నీళ్లు అడిగారని ఇస్తే, ఏరకంగా రాయలసీమకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందని చెప్పగలుగుతాము. రాయలసీమలోని అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ 13 సీట్లు గెలిచినప్పటికీ వాళ్లకు నచ్చ జెప్పి, పులివెందులకు నీళ్లు ఇచ్చారు. కనుక ముఖ్యమంత్రి గారికి అలాంటి వివక్షత లేదని చెప్పడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము.

అంతేకాక, ఏ ప్రాజెక్టుకైనా నీరు రావాలంటే గ్రావిటీ ద్వారా వచ్చే ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి. లిఫ్ట్ ఇరిగేషన్ అంటే పంపులు, మోటర్లు వీటన్నింటికి అనేక వేల కోట్లు ఖర్చు అవుతాయి. గాలేరు-నగరి సుజల స్రవంతి (జిఎన్ఎస్ఎస్) ద్వారా వరదలు వచ్చినపుడు రాయలసీమ ప్రాంతానికి రోజూ 4 టి.ఎం.సీలు నీరు తీసుకువెళ్లడానికి అవకాశం ఉంది. ఈ నీళ్లు తీసుకురావడానికి మే మందరం ముఖ్యమంత్రిగారిని అడిగాము. ముఖ్యమంత్రిగారు దానికోసం ఎంత ప్రయత్నం చేస్తున్నారంటే, ఆయన గండికోటకు మూడు సార్లు వచ్చి, రాత్రుళ్లు కూడా అక్కడ ఉన్న అవుకు రిజర్వాయర్ దగ్గర ఉండి, పర్యవేక్షణం చేయడం, రివ్యూ చేయడం ఇవన్నీ జరిగాయి. ఆ రివ్యూలు జరిగేటప్పుడు వర్షం వస్తుంది. ముఖ్యమంత్రిగారికి ఓర్వకల్లు దగ్గర ఉర్దూ యూనివర్సిటీలో ఒక ప్రోగ్రాం ఉంది. దానిని చూసుకుని తరువాత కొండాపురంలో ఒక బహిరంగ సభ ఉంటే దానికి హాజరై, రివ్యూకి వచ్చారు. ఆరోజు వర్షం పడడం వల్ల హెలికాప్టర్ టేకాఫ్ చేయడానికి కూడా వీలు లేకుండా ఉంటే, ఇది చాలా ముఖ్యమైన రివ్యూ, రాయలసీమలో నీటికి సంబంధించిన రివ్యూ అని అక్కడ నుంచి నాలుగు గంటలు కారులో ప్రయాణం చేసి అక్కడ మీటింగు చూసుకుని, రాత్రి పది గంటలకు రివ్యూ మొదలుపెట్టారు. ఆ వయసులో కూడా ఒక ప్రక్క కుండపోతగా వర్షం పడుతుంటే రాత్రి ఒంటిగంట వరకు మేల్కొని, ప్రతీ ఒక్క మైన్యూట్ డిటేల్ గురించి కూడా వివరంగా మాట్లాడారు. ఆ కాంట్రాక్ట్ తీసుకున్న ఇంజినీర్‌ని కూడా కూర్చోపెట్టి వాళ్లకు వాళ్ల పనులను నిర్దేశించి, అవి ఎటువంటి పరిస్థితిలోనైనా పూర్తి కావాలని చెప్పారంటే అంతకంటే చిత్తశుద్ధి ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రికైనా ఉందా అని ఆలోచించాలి. అక్కడక్కడా చిన్న చిన్న అనామలీస్, పొరపాట్లు ఉండవచ్చు. కానీ ముఖ్యమంత్రి గారు సదుద్దేశంతో ఈ రాష్ట్రాన్ని ఏ రకంగా ముందుకు తీసుకుపోవాలి, ఏ రకంగా కాపాడాలని కృషి చేస్తున్నారు. తెలంగాణాలో మరి 60 మంది శాసనసభ్యులలో ఈ రోజు ప్రతి ఒక్కరూ కూడా తెలంగాణా అభివృద్ధి చెందాలని, తెలంగాణాను ముందుకు తీసుకువెళ్లాలని పార్టీలకతీతంగా అందరూ కూడా ఒక్కటై, ఆ ప్రభుత్వాన్ని బలపరచిన సంగతిని చూస్తున్నాము. కానీ, ఈ రోజు 24 గంటలు ఈ రాష్ట్ర శ్రేయస్సు తప్పితే, వేరేదీ పట్టించుకోకుండా వారి ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని అన్నింటిని పణంగా పెట్టి కష్టపడుతుంటే ఆ నాయకుణ్ణి మనం బలపరచకపోతే ఏరకమైన అభివృద్ధి మనం ఈ రాష్ట్రానికి అందిస్తామని సభ్యులు ఆలోచించాలని కోరుకుంటున్నాను. అలాగే, బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి మన ఆర్థికమంత్రిగారిని కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ (పట్టభద్రుల నియోజక వర్గం): అధ్యక్షా, నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు నా ధన్యవాదములు. మొట్టమొదటి సారిగా రాష్ట్ర విభజన తరువాత ఇన్ని ఫిస్కల్ డెఫిసిట్‌లు, ఇన్ని క్రైసిస్‌లలో దేనికి ప్రాధాన్యత ఇవ్వాలో అర్థం కాని పరిస్థితుల్లో, బడ్జెటును బ్యాలెన్స్ చేసి, ప్రత్యేకించి ప్రాథమిక రంగం, హెల్త్, యూత్ ఎంపవర్‌మెంట్ వీటన్నింటికీ కూడా మంచి ప్రాధాన్యత ఇచ్చినందుకు ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి నా ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే యూత్ ఎంపవర్‌మెంట్‌కి దాదాపు రూ.200 కోట్లు కేటాయించారు. ఈ భారత దేశంలో అన్ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్ సుమారు 4 కోట్ల మంది ఎక్కడా పని చేయకుండా ఉన్నారు. వాళ్లకు ఇది చాలా ఉపయోగపడుతుంది. ప్రత్యేకించి మన ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 40లక్షల మంది వరకు ఉన్నారు. కాబట్టి, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను, వెంటనే అన్ని ప్రాంతాలలో ప్రారంభిస్తే మనకు చాలా ఉపయోగపడుతుంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇదొక మంచి అవకాశం. ప్రత్యేకించి మన రాష్ట్రంలో

8-35 సంవత్సరాల మధ్య ఉన్నవారు 31 శాతం ఉన్నారు. స్టార్టప్ కంపెనీలు కేవలం విజయవాడ, విశాఖపట్నం వంటి సెంటర్లలో ప్రారంభమవుతున్నాయి. అలాకాకుండా, ప్రతి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో స్టార్టప్ కంపెనీలను మనం ఇనీషియేట్ చేస్తే, ఖచ్చితంగా వచ్చే రెండు సంవత్సరాలలో ఇది మంచి గ్రోత్‌ని ఇస్తుంది. ముఖ్యంగా ఈ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ని కూడా జిల్లాల వారీగా ఆర్గనైజ్ చేస్తే, చాలా బావుంటుంది. అలాగే యూత్ ఎంపవర్‌మెంట్, స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఒక్కొక్క దానికి దాదాపు ప్రభుత్వం రూ.880 కోట్లు వరకు ఇచ్చింది. కాబట్టి, ఇది మంచి ఇనీషియేషన్ అని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా పరిశ్రమలు, సంస్థలు అభివృద్ధి చెందడానికి ఇదొక మంచి ప్లాట్‌ఫామ్. అదేవిధంగా ఈ బడ్జెటులో సివిల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ అని ప్రతిపాదించారు. అది మాకు తూర్పుగోదావరి జిల్లాలో పెట్టాలని ఈసభాముఖంగా కోరడం జరిగింది.

మ.1.00

అదేవిధంగా, ఇంక్యుబేషన్ సెంటర్స్‌కు సంబంధించి గత సంవత్సరం బడ్జెట్‌లో మేము మాట్లాడడం జరిగింది. ఈ సంవత్సరం ఆ ఇంక్యుబేషన్ సెంటర్లు విశాఖపట్టణం, కాకినాడ, అనంతపురం ప్రాంతాలలో బాగా పెడుతున్నారు. వీటిని విశ్వవిద్యాలయాలలో ఏర్పాటు చేయడం వలన ప్రభుత్వం ఆశించిన ఫలితాలు, మంచి రిఫార్మ్స్ కూడా రావడానికి ఆస్కారం ఉంటుంది. ఈ ఇంక్యుబేషన్ సెంటర్లను బయట పెట్టకుండా, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ఏర్పాటు చేయడం వలన నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు కూడా అందుబాటులో ఉండి, వారికి బాగా ఉపయోగపడుతుంది. అలాగే, సర్వీస్ సెక్టారుకు కూడా ఈ బడ్జెట్‌లో మంచి గ్రోత్ కనపడుతోంది. ఈ సర్వీస్ సెంటర్ల ద్వారా తక్కువ ఖర్చుతో నిరుద్యోగ పట్టభద్రులు ఎవరైతే ఉన్నారో వారందరికీ కూడా టూరిజం వలన ఉపాధి దొరికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గత సంవత్సరం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు విజిటర్స్ ఎక్కువగా వస్తున్నారు. దీనిని మనం ఇంకా అభివృద్ధి చేసుకోవాలంటే, ఇంతకు ముందు పెద్దలు చెప్పినట్లుగా హిస్టారికల్ పరంగా మన ప్రాంతాలలోని ప్రముఖమైన పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఇన్‌డైరెక్ట్‌గా ప్రతి నిరుద్యోగ వ్యక్తికి ఒక ఉపాధి అవకాశం కలగడానికి ఆస్కారం ఉంటుంది. ఈ ఏషియన్ కంట్రీస్ ఆర్థికపరంగా బాగా అభివృద్ధి చెందాయంటే, మన రాష్ట్ర అభివృద్ధికి టూరిజం వలన మరింత ఆదాయం రావడానికి ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగులకు ఎక్కువ పెట్టుబడి లేకుండా కేవలం రూ.20,000, మరియు రూ.50,000ల తోనే ఈ టూరిజాన్ని మనం ప్రోత్సహించినట్లయితే, ఆ ఉద్యోగులకు స్వయం ఉపాధికి ఇది ఒక మంచి అవకాశంగా ఏర్పడుతుంది. ఈ రంగాన్ని కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నందుకు తమ ద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. Ease of doing business ను సింగిల్ విండో సిస్టంలో గత సంవత్సరం 21 నుంచి 24 రోజులు ఉంటే, దానిని 14 రోజులకు తీసుకువచ్చారు. దానికి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నాము. దీనిని ప్రభుత్వం ప్రోత్సహించడం వలన ఉద్యోగావకాశాలు మరింతగా పెరుగుతాయి.

ఏ పరిశ్రమలు పనిచేయాలన్నా మనకు పవర్ కావాలి. ఇది చాలా మేజర్ సెక్టార్. మన రాష్ట్రంలో విద్యుత్తును 24 / 7 ఇవ్వడమే కాకుండా క్వాలిటీ పవర్ ఇచ్చారు. అలాగే, మన రాష్ట్రానికి గర్వ కారణం ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వం ద్వారా 5 అవార్డులు రావడం, దీనికి కారకులైన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారికి ఈ సభాముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే, మన దగ్గర దాదాపు 1కోటి, 87 లక్షల ఎల్ఈడీ బల్బులను మన

ఆంధ్ర ప్రాంతంలో ఇంట్రడ్యూస్ చేశారు. అలాగే కంట్రీవైడ్ చేస్తే దాదాపు 47,000 కోట్లు మనం విద్యుత్ రంగంలో ఆదా చేయవచ్చని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఇది ఒక మంచి ఆలోచన. దీనిని మన ముఖ్యమంత్రిగారు ఇనీషియేట్ చేశారు. దీనివలన మన ఆర్థికాభివృద్ధి రేటు కూడా పెరుగుతుంది.

అదేవిధంగా మన రాష్ట్రంలోని చాలా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, కార్పొరేషన్లలో డంపింగ్ యార్డులు లేవు. ఆ డంపింగ్ యార్డులను అలొకేట్ చేసి, వచ్చే బయోమెడికల్ వేస్ట్ని మనం కన్వర్షన్ చేసినట్లయితే, దాని ద్వారా పవర్ జనరేట్ అవడానికి అవకాశం ఉంటుంది. వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని సంబంధిత గ్రామ పంచాయతీలకి ఆ ఆదాయాన్ని ఉపయోగించినట్లయితే, మనకు సోషియో ఎకనామిక్ డెవలప్మెంట్ బాగా జరగడానికి ఆస్కారం ఉంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, వ్యవసాయ రంగానికి సంబంధించి చూస్తే, బడ్జెట్లో చాలా ప్రయారిటీలు పెడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఆర్గానిక్ ఫార్మింగ్ చేశారు. దీనికి తోడుగా మనం ఇజ్రాయిల్ టెక్నాలజీతో దానిని మనం ఇంకా ఇంప్లిమెంట్ చేస్తే, ఖచ్చితంగా మనం తక్కువ నీటితోనే మంచి ఫలితాలను సాధించడానికి అవకాశం ఉంటుంది. అలాగే, ఆర్గానిక్ వ్యవసాయ పంటలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. ఎందుకంటే, ఈ రోజున దాదాపు 60 శాతం నుంచి 70 శాతం కెమికల్, కంటామినేటెడ్ పెస్టిసైడ్స్ వలన ఎక్కువ జబ్బులు వస్తున్నాయి. ప్రత్యేకించి కేన్సర్ అంకాలజీకి సంబంధించిన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. దీనిని మనం ఎరాడికేట్ చేయాలంటే, ఖచ్చితంగా ఆర్గానిక్ వ్యవసాయ పంటలను ప్రోత్సహించి తద్వారా ప్రజలలో అవగాహన కల్పించేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

అదేవిధంగా, మన రాష్ట్రంలో గ్రీన్ బెల్ట్ కేవలం 23 శాతం మాత్రమే ఉంది. దానిని 33 శాతం పెంచేందుకు ఈ బడ్జెట్లో పెట్టారు. ఎందుకంటే, వీటి ద్వారా గ్లోబల్ వార్మింగ్ సిస్టంలో ప్రతి అంశాన్ని కూడా ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులు ప్రయారిటీ ఇచ్చినందుకు ఈ సందర్భంగా వారికి ప్రత్యేకించి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, 2029లో బెస్ట్ ఆంధ్రప్రదేశ్గా ఏర్పడడానికి ఇది ఒక మంచి అవకాశమని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అలాగే, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో ఈ కేజి బేసిన్స్ పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఓఎన్జిసి, గుజరాత్ పెట్రోలియం మొదలైనవన్నీ పెద్దఎత్తున త్రవ్వకాలు జరుగుతున్నాయి. ప్రత్యేకించి తూర్పు గోదావరి జిల్లాలలో వీటికి సంబంధించి ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేయాలి. ఎందుకంటే, ఆఫ్షోర్ బిజినెస్ చాలా బాగా జరుగుతోంది. అందుకు సంబంధించిన ఉద్యోగులను ఆస్ట్రేలియా, మిడిల్ ఈస్ట్ ప్రాంతాల నుంచి తీసుకువస్తున్నారు. ఆ విధంగా కాకుండా, ఆఫ్షోర్కు సంబంధించిన స్కిల్డెవలప్మెంట్కు సంబంధించిన కోర్సులను మన ప్రాంతంలో కూడా పెట్టగలిగితే, చాలామంది ఉద్యోగస్తులను మన దగ్గర నుంచే నియమించుకోవచ్చు. తద్వారా మానవ వనరులు పెరిగి, వారికి కూడా ఉపాధి అవకాశాలు లభించడానికి మరియు ప్రభుత్వానికి కూడా ఆదాయ వనరుగా ఉపయోగ పడుతుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే, తూర్పు గోదావరి జిల్లాలో ఒక డిజాస్టర్ మేనేజ్మెంట్ సిస్టమ్ని కూడా ఏర్పాటు చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి ఫీడ్బ్యాక్ చేస్తున్నాను.

అలాగే, నిన్న ముఖ్యమంత్రిగారు ఫైబర్ గ్రిడ్‌ను లాంచ్ చేశారో, నిజంగా అది ఒక పెద్ద ఇనిషియేషన్. ఈ ఫైబర్ గ్రిడ్‌ను పాజిటివ్‌గా యువత వాడితే, చాలా మంచి రిసోర్సెస్ ఉంటుంది. కేంద్రప్రభుత్వం ఎన్‌పిటిఎల్ అని ఒక ఆన్‌లైన్‌కు సంబంధించిన వీడియోస్‌ను లాంచ్ చేయడం జరిగింది. అంటే, ఇంజనీరింగ్‌కు సంబంధించిన గ్రాడ్యుయేట్లు, టెక్నాలజీకి సంబంధించిన ఏ ఇన్‌స్టిట్యూషన్లకైనా దానికి సంబంధించిన కోర్సు డిటైల్స్, టీచింగ్ విధానాన్ని ఏర్పాటు చేశారు. వీటిని తయారు చేసింది కూడా ఐఐటి, ఐఐఎంలోని ఉపాధ్యాయులందరూ కలిసి ఒక వెబ్‌సైట్‌ను లాంచ్ చేశారు. దీనిని కూడా మన రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అది కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో మరియు గ్రామీణ ప్రాంతాలలో రిసోర్సెస్ లేని చోట వీటిని ఏర్పాటు చేస్తే అక్కడి యువత వీటి ద్వారా అన్ని అంశాలను నేర్చుకోవడానికి అవకాశం కల్పించినట్లు అవుతుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. వీటి ద్వారా నాలెడ్జ్ బేస్ట్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుంది. ఈ ఫైబర్ గ్రిడ్‌ను మనం పాజిటివ్‌గా వాడుకుంటే, దీనివల్ల కాస్ట్ ఎఫెక్ట్ తగ్గుతుంది. తద్వారా మన విద్యార్థులు నాలెడ్జ్‌బేస్డ్‌గా తయారవుతారు. అంతేగాకుండా, డ్రైవర్స్, ఫిట్టర్స్, ఎలక్ట్రీషియన్లకు సంబంధించి ఏ ఇన్‌స్టిట్యూషన్లలోనైనా ప్రస్తుతం పెద్దఎత్తున కొరత ఉంది. కావున కేంద్రప్రభుత్వం చేపట్టిన ఈ ఎన్‌పిటిఎల్ ను కూడా మన రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే, కొంతవరకు మన యువతకు కూడా ఉపయోగపడడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే, ఎక్కడ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో, ఎంతమేర ఖాళీలు ఉన్నాయో ప్రస్తుతం ఎవరికీ తెలియడం లేదు. వీటన్నింటిని మనం సమన్వయపరచుకుంటూ ముందుకు వెళ్ళగలిగితే, ఖచ్చితంగా మన రాష్ట్రంలో నిరుద్యోగాన్ని తగ్గించడానికి ఎంతైనా ఆస్కారం ఉంటుంది.

ఎన్.టి.ఆర్. ఆరోగ్య సేవలకు సంబంధించి ఆసుపత్రుల రివాల్వింగ్ ఫండ్ ఇస్తున్నారు. దానిలో కొంత శాతం ఆసుపత్రులకు వాటా క్రింద పెంచినట్లయితే, ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు కూడా పెరగడానికి అవకాశం ఉంటుంది. అలాగే, విదేశీ వస్తువులను మనం వాడడం తగ్గించి, మేక్ ఇన్ ఇండియా, మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అని చేస్తే, ఖచ్చితంగా మనం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఇది ఒక అవకాశంగా ఉంటుంది.

మనం ఇతర దేశాలకు వెళ్ళినా, ఎక్కడికి వెళ్ళినా ఏ ఒక్క ఇద్దరు విదేశస్తులను మనం కలిసినా సరే మనం ఎక్కడ నుంచి వచ్చామంటే, తాము ఆంధ్రప్రదేశ్‌నుంచి, తెలంగాణ నుంచి వచ్చామని చెపుతారు తప్ప, ఇండియా నుంచి వచ్చామని ఎవరు చెప్పరు. వాళ్ళు మమ్మల్ని ఒక ప్రశ్న అడిగారు, మీరు మీ దేశం గురించి చెప్పకుండా, మీ రాష్ట్రం, మీ జిల్లా గురించి చెపుతారేమిటని అడిగారు. మనం విదేశాలకు వెళ్ళినప్పుడు మేక్ ఇన్ ఇండియా అని చెప్పుకునేటట్లుగా ప్రస్తుతం ఈ బడ్జెట్ ఉంది. అంటే, we are proud to be Indians అని చెప్పడానికి ఇది ఒక మంచి బడ్జెట్. అన్ని సెక్టార్లకు, అన్ని వర్గాలకు ఇది ఒక మంచి ఆపర్ట్యునిటీగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, నాకు దీని గురించి మాట్లాడడానికి ఒక అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎ.ఎస్. రామకృష్ణ (ఉపాధ్యాయ నియోజక వర్గం–కృష్ణా, గుంటూరు): అధ్యక్షా, మొట్టమొదటిసారి బడ్జెట్‌పైన శాసనమండలిలో నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నాకు తెలిసి ఈ బడ్జెట్ ప్రసంగం మొత్తం చదివిన తరువాత

నాకనిపించింది ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా అంటే, వారికి ఉన్నటువంటి ఐడియాలజీ ప్రకారం, వారికున్నటువంటి ఫిలాసఫీ ప్రకారం ప్రతిస్పందిస్తూ ఉంటారు.

మహిళలు, విద్యార్థులు, యువకులు, కార్మికులు, రైతులు ప్రతి వర్గాల వారిని అభివృద్ధి చేయాలనేదానిని దృష్టిలో పెట్టుకుని ఒక సమగ్రమైన బడ్జెట్‌గా నాకు అనిపిస్తోంది. ఉన్నంతలో ఎంత మంచి చేయడానికి అవకాశం ఉందో, అంత మంచి చేయాలనే ఒక ధృఢ సంకల్పంతో తయారు చేసినటువంటి బడ్జెట్‌గా నాకనిపిస్తోంది. ఒక వ్యక్తి, ఒక సమాజం ముందుకు వెళ్ళాలంటే, ఏదో ఒక చోదక శక్తి, ఒక ప్రేరణ అనేది పనిచేయవలసినటువంటి అవసరం ఉంది. ఆ ప్రేరణే మనల్ని ముందుకు నడిపించడమనేది జరుగుతుంది. ప్రతి ఒక్కరం కూడా ఈ రాష్ట్రం విడిపోయినప్పుడు చాలా బాధపడ్డాము. ఎవరం కూడా ఇష్టపడలేదు. అందరం కూడా ఈ రాష్ట్రం విడిపోకూడదని, ఈ రాష్ట్రం ఐక్యంగా ఉండాలని మనమందరం కోరుకున్నాము. ఈ రాష్ట్రం ఐక్యంగా ఉంటేనే మనమందరం కూడా ఐక్యతతో, సుఖశాంతులతో ఉంటామని అనుకున్నాం. కానీ, దురదృష్టం ఈ రాష్ట్రం విడిపోయింది. ఈ రాష్ట్రం విడిపోయిన తరువాత మరి నవ్యాంధ్రప్రదేశ్‌కి దిక్కెవరు? దిశ ఎవరు? ఈ రాష్ట్రానికి, ప్రజలకు భరోసా ఇచ్చేది ఎవరంటే, ఒక్క నారా చంద్రబాబు నాయుడుగారేననేటటువంటి ఉద్దేశంతోటి అందరూ ఆయనని గెలిపించడమనేటటువంటిది జరిగింది.

మ. 01.10

ఈ బడ్జెట్ ప్రసంగంలో మొట్టమొదటే స్వామి వివేకానందుడి కొటేషన్ ఉటంకించడం జరిగింది. ఒక లక్ష్యాన్ని మనం అనుకున్నప్పుడు వ్యక్తికైనా, సమాజానికైనా గురి అనేది చాలా ముఖ్యమైనది. ఆ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని మన నరాలు, మన మెదడు, మన కండరాలు, మన శరీరంలో ఉండే ప్రతి అవయవాన్ని ఆ లక్ష్యాన్ని సాధించడంపైనే ఉపయోగించాలి. అధ్యక్షా, మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గార్ని చాలా దగ్గరగా చూసినప్పుడు నాకు అనిపిస్తుంటుంది. ఒకానొక సందర్భంలో మేం వారితోపాటు మీటింగ్‌లో కూర్చున్నాము. ఆ మీటింగ్‌లో ఆయన ఉదయం 9 గంటలకు కూర్చున్నాడు. రాత్రి 9 గంటల వరకు అలాగే కూర్చున్నాడు. మేమందరం కూడా కనీసం ఐదారుసార్లు లోపలికి, బయటకు తిరిగాము. ఆయన మాత్రం ఒక్క భోజనానికి మాత్రమే లేవడం జరిగింది. 67 సంవత్సరాల వయస్సులో ఆయనకు ఇంత ఓపిక ఎలా వచ్చిందని నాకు అనిపించింది. మాలాగా 59 సంవత్సరాల వయస్సున్న వాళ్లం, 40, 50 సంవత్సరాలున్న వాళ్లకి గంట సేపు కూర్చోవడానికి కూడా ఆ మాత్రం టాలరెన్స్ లేకపోయింది. బయటకు, లోపలికి అనేకసార్లు తిరిగాము. మరి ఈయనేంటి ఇలా కూర్చుంటున్నాడు అని అనిపించింది. దాన్నిబట్టి నాకు అనిపించిందేమంటే – ఆయన ఒక లక్ష్యంతో పనిచేస్తున్నాడు. ఆ లక్ష్యంతో పనిచేయాలన్న దూరదృష్టి, ఏకాగ్రతే ఆయనకు అంతటి శక్తినిచ్చిందని నాకు అనిపించింది.

మిస్టర్ ఛైర్మన్: కొంతమందికి work is pleasure.

డా. ఎ.ఎస్.రామకృష్ణ: అవును అధ్యక్షా. కొంతమందికి work is pleasure. Work is worship. Workaholics. మరందుకనే నాకు చంద్రబాబు నాయుడి గారిలో ఒక దార్శనికుడు కనిపించాడు. ఆయన మాత్రమే ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకువెళ్లగలడు అనే

విశ్వాసం ఆ రోజున నాకు కలిగింది. అలాగే, ఆయన యొక్క ఆలోచనల నుండి పుట్టినదే ఈ బడ్జెట్ అని నాకు అనిపిస్తుంది. నేను ఈ బడ్జెట్లో ఉన్న అన్ని విషయాల జోలికి పోదల్చుకోలేదు. నేను వెళ్లను కూడా. అంత సమయం కూడా మీరు నాకివ్వరు. కాబట్టి, నాకిష్టమైనటువంటి అంశాలు రెండున్నాయి. వాటి గురించి ప్రస్తావిస్తాను.

ఈ బడ్జెట్‌లో ప్రాథమిక రంగం గురించి పేర్కొనడం జరిగింది. అన్నింటికంటే ప్రాథమిక రంగానికి దాదాపు రూ.16 వేల కోట్ల పైచిలుకు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. పండ్ల తోటల అభివృద్ధి, పట్టు పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, పాడి పరిశ్రమ మున్నగు వాటి గురించి సమగ్రంగా వివరించడం జరిగింది. ఇటీవల గుంటూరులో వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు వ్యవసాయోత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేశారు. అధ్యక్షా, నేను కూడా వ్యవసాయ కుటుంబం నుండే వచ్చాను. చిన్నప్పుడు వ్యవసాయం చేసినటువంటి నేపథ్యం కూడా నాకుంది. ఈ రోజుల్లో మనం తీసుకుంటున్నటువంటి ఆహారాన్ని దృష్టిలో పెట్టుకుని అక్కడ చిరుధాన్యాల ఉత్పత్తులకు సంబంధించి ముఖ్యంగా జొన్న, సజ్జ, రాగులు అక్కడ చూసినప్పుడు నాకు అనిపించిందేమంటే మనం ఆహారం విషయంలో వెనక్కు వెళ్లాలని అనిపించింది. ఈనాటి ఈ ఆహార ధాన్యాలను దృష్టిలో పెట్టుకుంటే చిరుధాన్యాల ఉత్పత్తికి, అటువంటి వ్యవసాయానికి ప్రాధాన్యత నివ్వాల్సిన అవసరముందేమో అని అనిపిస్తుంది. ఆ రోజున అక్కడ నేను మాట్లాడినప్పుడు చెప్పాను. ఇక్కడ పెద్దలకు కాదు, బాగా చదువుకున్న వాళ్లకు కాదు, పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకి ఈ ప్రదర్శన చూపించాల్సిన అవసరముందని చెప్పాను. ఎందుకంటే, ఇవాళ పిజ్జాల కల్చర్ వచ్చి ఆరోగ్యాన్ని ఎంత బాగా చెడగొట్టుకోవడానికి అవకాశముందో, అంత బాగా చెడగొట్టుకునేటటువంటి ఆహారాన్ని ఇంటా, బయటా వాడుతున్న నేపథ్యంలో ఈ విషయాన్ని చెబుతున్నాను.

ఇవాళ మేము మధ్యాహ్న భోజన పథకం గురించి మాట్లాడేటప్పుడు ఒక సందర్భంలో తెలంగాణాలో వైట్ రైస్ పిల్లలకు సప్లై చేస్తున్నారు, మనం కూడా వైట్ రైస్ సప్లై చేయాలని చెప్పినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక మాటన్నారు. మనం ఇటువంటి బియ్యాన్ని తిని షుగర్ వ్యాధిగ్రస్తులమై పోతున్నాము, మరి వాళ్లని కూడా ఆ విధంగా చేద్దామని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. అందువల్ల ఇటువంటి చిరుధాన్యాల వ్యవసాయానికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఉందని నాకు అనిపిస్తోంది. అంతేగాకుండా, ఇవాళ పర్యావరణం విషయానికి వస్తే నేను కొన్ని దేశాల్లో పర్యటించినప్పుడు అక్కడ రోడ్ల వెంట గట్లు చూస్తే ఎంతో ఆనందం, ముచ్చట వేస్తోంది. Vegetation అనేది ఎక్కడచూసినా మనకు కనిపిస్తుంది. మన దేశంలో మన గట్లు చూసినా, కొండలు చూసినా ఎండిపోయి కనిపిస్తున్నాయి.

ఆ మధ్య చంద్రబాబు నాయుడు గారు ఒక మీటింగ్‌లో అన్నారు. 54 కోట్ల మొక్కలు మన రాష్ట్రంలో నాటాల్సిన అవసరముందన్నారు. ఎందుకంటే, హరిత వర్ణంతో, ఎకలాజికల్ బ్యాలెన్స్ ఉండాలంటే అది జరగాలి. నేను జర్మనీలో కూడా చూశాను. 33 శాతం అడవులు ఉన్నాయి. అడవుల శాఖామంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి చెబుతున్నాను. మన రాష్ట్రంలో 22 శాతం అడవులు మాత్రమే ఉన్నాయి. ఈ బడ్జెట్లో దీనికి సంబంధించిన ప్రస్తావన కూడా ఉంది. చాలా మంచి విషయాలు ఇక్కడ ప్రస్తావించారు. ఎందుకంటే, గ్లోబల్ వార్మింగ్ అనేది మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రధానమైనటువంటి సమస్య. ఇవాళ పాఠశాలల్లో కూడా స్కూల్ నర్సరీలను అన్ని జిల్లాల్లోని స్కూళ్లలో ఏర్పాటు చేయాలి. నేను గుంటూరు జిల్లాలోని స్కూళ్లలో

కేవలం హెడ్మాస్టర్లతో మీటింగ్‌లు పెట్టి స్కూల్ నర్సరీకి ప్రాధాన్యత గురించి చెప్పాను. ముఖ్యంగా పిల్లలు కేవలం పాఠశాలల్లోనే కాదు, వాళ్లింట్లో కూడా మొక్కలు పెంచాల్సినటువంటి ప్రాధాన్యత గురించి చెప్పాలని, ఇదొక పెద్ద కార్యక్రమం క్రింద తీసుకోవాలని నేను భావిస్తున్నాను.

అంతేగాకుండా, ఇవాళ మనందరం కూడా సంతోషపడాల్సిన అవసరముంది. ఈ సందర్భంగా ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ గురించి ఒకసారి మాట్లాడాలనుకుంటున్నాను. చాలా అననుకూలమైన పరిస్థితుల్లో.. ఇవాళ చిన్న చిన్న సమస్యలు పరిష్కారం కావాలన్నా కూడా అనేకమైన ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఉంటే, ఏ ఉద్యమం చేస్తే 43 శాతం ఫిట్‌మెంట్ సాధ్యమౌతుంది? ఏ రక్తపు బొట్టు కారితే ఈ 43 శాతం ఫిట్‌మెంట్ సాధ్యమౌతుందని ఒకసారి ఆలోచించాలి.

అధ్యక్షా, ఆ మధ్య ఒక ఎన్‌జిఓ నాయకుడికి సన్మానం చేస్తే ఆ కార్యక్రమానికి నేను కూడా హాజరయ్యాను. ఈ సన్మానం ఎందుకు పెట్టారంటే – ఏ ఉద్యమం లేకుండా, ఒక్క లాఠీ దెబ్బ కూడా తినకుండా 43 శాతం ఫిట్‌మెంట్ సాధించినందుకు గాను ఈ ఎన్‌జిఓ నాయకులకు మేము సన్మానం చేస్తున్నామని అక్కడి వాళ్లు అన్నారు. ఇవాళ మా ఉపాధ్యాయ వర్గాల వారు కూడా చాలా సంతోషపడుతున్నారు. ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ స్థాయికి ఉపాధ్యాయుల యొక్క స్థాయి, అంతస్తుని తీసుకువెళ్లిన ఘనత ఈ 43 శాతం ఫిట్‌మెంట్‌ది అని నేను అనుకుంటున్నాను. నిజంగా అత్యంత అననుకూలమైన పరిస్థితుల్లో ఈ 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చినటువంటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారికి ఈ ఉపాధ్యాయ లోకం సదా కృతజ్ఞతలు తెలియజేస్తుంటుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, 100 ఎకరాల రైతుకు కూడా రాని ఆదాయం ఇద్దరు టీచర్లకు వస్తోందని ఒక్కొక్క సందర్భంలో మేము అనుకుంటుంటాము. దీనికి కారణం చంద్రబాబు నాయుడు గారు.

అలాగే, విద్యకు సంబంధించి నాకు కొన్ని ఆలోచనలున్నాయి. రెండే రెండు విషయాలు ప్రసంగించి ముగిస్తాను. నేను అన్ని విషయాలు ప్రస్తావించలేనని చెప్పాను. నాకిష్టమైన సబ్జెక్టు విద్య. నేను ఉపాధ్యాయ ఎమ్మెల్సీని కాబట్టి ఇవాళ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించవలసిన అవసరముందని అనుకుంటున్నాను. ఇవాళ ఒక రిక్షా కార్మికుడు గానీ, ఒక సామాన్య రైతు గానీ తమ బిడ్డలు కూడా నాణ్యమైన విద్యను అభ్యసించాలని అనుకుంటున్నారు. ఇవాళ కార్పోరేట్ ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో మాత్రమే ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్, ప్రైమరీ ఎడ్యుకేషన్ అందుతోంది. వాళ్లు కూడా మా పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాలని అనుకుంటున్నారు. ఎందుకు చెబుతున్నానంటే లాస్ట్ ఇయర్ బడ్జెట్‌తో పోలిస్తే, ఈ సంవత్సరం ఉన్నత విద్యకు, సెకండరీ విద్యకు కలుపుకుని రూ.20,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. నేను ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే – ప్రభుత్వ ఆధ్వర్యంలో నర్సరీ ఎడ్యుకేషన్, ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ అది కూడా ఇంగ్లీష్ మీడియంలో అందాలని, ప్రైమరీ ఎడ్యుకేషన్ కూడా ఇంగ్లీష్ మీడియంలో మీరు అందించినట్లయితే అది సామాన్యుడికి ఉపయోగపడుతుందని అనుకుంటున్నాను.

అట్లాగే, మీ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే – ప్రాథమిక విద్యా రంగంలో ముఖ్యంగా అక్షరాస్యత విషయంలో ప్రపంచంలో ఉన్నటువంటి మొత్తం అక్షరాస్యుల్లో 38 శాతం భారతదేశంలో ఉన్నారు. మన రాష్ట్రానికి వస్తే, అక్షరాస్యత విషయంలో భారతదేశంలో మన రాష్ట్రం

31వ స్థానంలో ఉంది, తెలంగాణా 32 వ స్థానంలో ఉంది. ఈ బడ్జెట్‌లో అక్షరాస్యతకు సంబంధించి ఎక్కడా ప్రత్యేకమైన నిధులు కేటాయించినట్లు నాకు కనపడలేదు. అందుకని, ప్రపంచంలో ఏ దేశం అభివృద్ధి చెందిందన్నా, ఆ దేశం పూర్తి అక్షరాస్యతను సాధిస్తేనే అభివృద్ధి చెందినట్లుగా చరిత్రలో అనేకమైన సాక్ష్యాలు మనకు కనిపిస్తాయి. అందుకని, అక్షరాస్యత విషయంలో రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ దృష్టి పెట్టాలని కోరుకుంటూ, ఈ బడ్జెట్‌పైన కాసేపు ఇక్కడ మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మ.1.20pm

## 6. బడ్జెట్‌పై సాధారణ చర్చకు ఆర్థిక శాఖ మంత్రి ప్రత్యుత్తరం :

MR. CHAIRMAN: Now, reply by the Minister for Finance to the General Discussion on Budget.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, దాదాపు 18 మంది సభ్యులు బడ్జెట్ మీద మాట్లాడడం జరిగింది. చాలా సలహాలు ఇచ్చారు. చాలా queries కూడా వేశారు. వీలైనంతవరకూ సలహాలనన్నింటినీ తీసుకుని వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తాము.

గత సంవత్సరం 2015-16 నాటి పెర్‌ఫార్మెన్స్ తీసుకుంటే, రాష్ట్రవిభజన అయిన తరువాత కష్టాలు ఉన్నాయి. వాటిని అధిగమించవలసిన అవసరం ఉంది. వాటితోపాటు విభజన చట్టంలో నష్టాలు కూడా జరిగాయి. ఆ నష్టాలను పూరించుకోవలసిన అవసరం ఉంది. అందుకని కేంద్రప్రభుత్వంతో సత్సంబంధాలను పెంచుకుని మనకు రావలసిన నిధులను ఎప్పటికప్పుడు రాబట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. తెలంగాణా రాష్ట్రంతో పోల్చి చూసినప్పుడు మన వనరులు చాలా తక్కువగా ఉన్నాయి. కమర్షియల్ టాక్సెస్, మిగతా రిసోర్సెస్ వంటివి తీసుకుంటే, వాళ్లకీ మనకీ గ్యాప్ ఉన్నది. అయితే, మనకు జనాభా ఎక్కువ వాళ్లకి జనాభా తక్కువ. మరి మనకు జనాభా ప్రకారం అప్పు ఎక్కువ వచ్చింది. దానివల్ల కూడ అప్పుల భారం పెరిగింది. 2014-15 వ సంవత్సరం చూస్తే జనాభా ప్రాతిపదిక 1 లక్షా 10 వేల కోట్ల అప్పు మనకు ట్రాన్స్‌ఫర్ అయింది. అది మనకు ఒక హెవీ భారం. ఎందుకంటే, ఎక్కువ అప్పు వస్తే, interest payments కూడా ఎక్కువ ఉంటాయి. ఆ పేమెంట్స్ వల్ల మనకు అభివృద్ధికి, సంక్షేమానికి ఎక్కువ ఖర్చు పెట్టడానికి సోర్సెస్ తక్కువగా ఉంటాయి. అందుచేత అప్పులు కూడా తగ్గించుకోవలసిన పరిస్థితులలో మనకు ఓవరాల్ ఔట్‌స్టాండింగ్ డెట్ పెరిగే సందర్భం వచ్చింది. దానితోటి ఇంట్రస్ట్ పేమెంట్స్ కూడా పెరుగుతున్నాయి. దీనిని ఫైనాన్షియల్‌గా సెటప్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. రిసోర్సెస్‌లో కూడా తేడా రావడం వల్ల రెవెన్యూ డెఫిసిట్ విషయంలో కూడా 2014-15 సంవత్సరంలో 14వ ఫైనాన్స్ కమీషన్ వాళ్లు దాదాపు రూ.17,000కోట్లు కన్‌ఫర్మ్ చేశారు. మనకు ఈ రెవెన్యూ డెఫిసిట్ ప్రతి సంవత్సరం కూడా ఉంటుందని ఫైనాన్స్ కమీషన్ చెప్పింది. ఇంచుమించు 2019-20 వ సంవత్సరం వరకూ కూడా చాలా రాష్ట్రాలలో సర్‌ప్లస్ వస్తుంది. కానీ, మన రాష్ట్రం, జమ్ము-కాశ్మీర్ వంటి రెండు మూడు రాష్ట్రాల్లో మాత్రమే రెవెన్యూ డెఫిసిట్ ఉంటుంది. రెవెన్యూ డెఫిసిట్‌ను పూడ్చాలని మన రీఆర్గనైజేషన్ యాక్టులో ఉన్నప్పటికీ ఇప్పటివరకూ కొంత మాత్రమే వెసులుబాటు వచ్చింది. ఇంకా రావలసి ఉంది. అందుచేత ప్రతి సంవత్సరం ఈ రెవెన్యూ డెఫిసిట్ వల్ల మనకు ఇబ్బంది ఉంటుంది. అందువల్ల మనకు అవసరమైన నిధులను ఖర్చు పెట్టడానికి అవకాశం ఉండకపోవచ్చు. అందుకని రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించుకోవాలని చూస్తున్నాం. ఒకవైపు

మనకు డెఫిసిట్ గ్రాంట్స్ రావాలి. మరోవైపు రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించుకోవాలి. దానివల్ల రెవెన్యూ డెఫిసిట్ తగ్గుతుందేమోనని కూడా ఒక ప్రయత్నం చేయాలి.

అదే విధంగా ఫిస్కల్ డెఫిసిట్ విషయానికి వస్తే, 2015-16 సంవత్సరానికి గాను రూ.20కోట్లు బారో చేశాము. ఈ సంవత్సరం కూడా ఇంచుమించు అంతే అమౌంట్‌ను బారో చేయవలసి వస్తుంది. 2016-17లో కూడా రూ.21,000కోట్లు బారో చేసే పరిస్థితి వచ్చింది. అందుచేత, టోటల్ రిసోర్సెస్‌కు, టోటల్ ఎక్స్‌పెండిచర్‌కు గ్యాప్ ఉన్నప్పుడు అది ఫిస్కల్ డెఫిసిట్ అవుతుంది. దానిని బారోయింగ్స్ ద్వారానే ఫిలప్ చేసుకోవాలి. లేకపోతే, రిసోర్సెస్ అయినా పెరగాలి. రిసోర్సెస్ పెరగడానికి మనకు స్కోప్ లేదు. ఎందుకంటే మనం మాగ్జిమమ్ ఆ స్థాయికి చేరుకున్నాము. కమర్షియల్ టాక్సులు గానీ, ఎక్సైజ్ గానీ హైగ్రోత్ రేటు ఇవ్వడం జరిగినప్పటికీ 100 శాతం రిసోర్సెస్ విషయంలో రీచ్ కాలేకపోయాము. దాదాపు రూ.5,000కోట్లు షార్ట్‌ఫాల్ ఉన్నది. ఇటువంటి ఫైనాన్షియల్ ఇబ్బందులను మనం ఎదుర్కోగలిగాము. మన దగ్గర ఉన్న వేరియస్ రిసోర్సెస్ దగ్గర నుండి తీసుకుని మనం ఖర్చు పెట్టగలిగాము.

కేంద్రప్రభుత్వం కూడా కొంత అమౌంట్‌ను రాజధానికి, పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చింది. వాళ్లు రెవెన్యూ డెఫిసిట్ కొరకు ఇవ్వాల్సింది ఇచ్చారు. మన దగ్గర మనం టాక్సులు కలెక్ట్ చేసినప్పటికీ కూడా ఇంకా -2 శాతంలో ఉన్నాము. ఈ విధంగా మనం కొంతవరకూ చేయగలుగుతున్నాము. అయితే, మనకుండే కమిట్‌మెంట్స్ ఎక్కువ. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మనం అనుకున్నదానికంటే ఎక్కువ ఖర్చుపెట్టాము. మనం ఇచ్చిన అలాట్‌మెంట్ రూ.94,000కోట్లు అయితే, మార్చి 31 వరకూ దాదాపు రూ.39,000 కోట్లు పైచిలుకు ఖర్చుపెడతాము. అంటే 116 శాతం అవుతుంది. సాధారణంగా 100 శాతం ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఖర్చు పెట్టడమే చాలా కష్టం. 20,30 సంవత్సరాల చరిత్ర తీసుకుంటే ఎప్పుడూ ఏ ప్రభుత్వమూ కూడా ప్లాన్ ఎక్స్‌పెండిచర్ నూరు శాతం చేయలేదు. కానీ, ఈ ప్రభుత్వం పట్టుదలగా మనకు ఇచ్చిన అలాట్‌మెంట్‌ను చేయాలనే ఉద్దేశంతో కొన్ని ప్రధానమైన పథకాలను చేపట్టింది. దానివల్ల ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ పెరిగింది. ఈనాడు మనకు రిటర్న్స్ రావలసిన అవసరం ఉండే వాటి ఎక్స్‌పెండిచర్‌కు అధిక ప్రాధాన్యతనివ్వడం వల్ల ప్లాన్ ఎక్స్‌పెండిచర్ అనుకున్నదానికంటే 16 శాతం ఎక్కువ ఖర్చుపెట్టడం జరిగింది. రూ.34,000 కోట్లు ఉంటే, రూ.39,000కోట్లు పైచిలుకు అంటే దగ్గర దగ్గర రూ.5,6 వేల కోట్లు ప్లాన్ ఎక్స్‌పెండిచర్ ఎక్స్‌ట్రా ఖర్చుపెట్టడం జరిగింది. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ చూస్తే, అది కూడా రూ.4,000కోట్లు ఎక్స్‌ట్రా ఖర్చు పెట్టాము. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ 116 కోట్లు ఖర్చుపెడితే, నాన్ ప్లాన్ తగ్గించడం కొంచెం కష్టమైన పనే. ఎందుకంటే నాన్ ప్లాన్‌లో శాలరీలు, ఎస్టాబ్లిష్‌మెంట్ మొత్తం అన్నీ కూడా వస్తాయి. అందులో కూడా ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాము. ఇన్ని కష్టాలు ఉన్నప్పటికీ 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి, వాళ్లకు మాగ్జిమమ్ ఇవ్వవలసినవి చాలావరకూ ఇచ్చాము. ఇంకా ఇవ్వవలసినవి కొన్ని ఉన్నాయి. ఉద్యోగులకు సంబంధించినవి మిగతావి కూడా ఈ సంవత్సరం ఇచ్చేస్తాము. ఉద్యోగులు మా పరిస్థితిని కూడా అర్థం చేసుకున్నారు. నన్ను కలిసినప్పుడు నేను కూడా చెప్పాను. కొన్ని ఇబ్బందులు ఉన్నాయి, ఒకటి, ఒకటిగా అన్నీ చేస్తాము. ఫిట్‌మెంట్ వల్లనే దాదాపు రూ.6,7 వేల కోట్లు ప్రభుత్వం మీద బర్డెన్ పడుతున్నది. అయినప్పటికీ ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వెళుతున్నది. ఉద్యోగులను అసంతృప్తికి గురిచేయకూడదనే ఉద్దేశంతో43 శాతం ఫిట్‌మెంట్‌తో బాటు మిగతా

బెనిఫిట్స్ కూడా కొంతవరకూ ఇవ్వగలిగాము. ఇంకా ఇవ్వవలసినవి ఉన్నాయి. వాటిని కూడా త్వరలోనే ఇస్తామని మరొకసారి వారందరికీ కూడా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో -8 శాతం ఎక్స్‌పెండిచర్ అయింది. అంటే నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను తగ్గించాము. దానివల్ల సేవింగ్ చేయడమయింది. నాన్‌ప్లాన్‌లో సేవింగ్ చేసి ప్లాన్ లో ఎక్కువ ఖర్చుపెట్టడం జరిగింది. కాపిటల్ ఎక్స్‌పెండిచర్‌లో కొంతవరకూ ఖర్చుపెట్టగలిగాము. సేవింగ్ చేయడమైనది అది కష్టమైన పరిస్థితి అయినప్పటికీ కూడా కొంతవరకూ అక్కడ సేవింగ్ చేయవలసిన అవసరం వచ్చింది. వేరే రిసోర్సెస్ ద్వారా దాదాపు రూ.17,000కోట్లు పైన అప్పు తీసుకువచ్చాము. అప్పు తీసుకువచ్చి, సేవింగ్స్ చేసి, పట్టిసీమ వంటి కొత్త ప్రాజెక్టులను చేపట్టవలసి వచ్చింది. మా మ్యానిఫెస్టోలో లేనటువంటి ప్రామిసెస్‌ను కొన్ని చేయవలసి వచ్చింది. ఆ విధంగా చేయడానికి 2015-16 సంవత్సరంలో నాన్ ప్లాన్ 8 శాతం తగ్గించుకోవడం, ప్లాన్ 16 శాతం పెరగడం, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.5,000కోట్లు పెంచుకోవడమైంది. ఈ విధంగా పెర్‌ఫార్మెన్స్ చేయడం వల్లే ఓవరాల్ రిసోర్సెస్ గ్రోత్ -2 శాతం ఉంది. అంటే, ఎక్స్‌పెండిచర్ ఎఫెక్టివ్‌గా చేయడం వల్ల జిఎస్‌డిపి గ్రోత్ రేటు చూస్తే 10.99 ఉన్నది.

మ.1.30

అందుచేత, సాధారణంగా expenditure ఎంత చేస్తే అంత growth రావాలి. ఇక్కడ మేము మైనస్ expenditure చేసినప్పటికి కూడా అంటే minus resources వచ్చినప్పటికి కూడా growth rate ఎక్కడా తగ్గించలేదు. అందుచేత, 10.99 శాతం జి.ఎస్.డి.పి. వృద్ధిరేటు వచ్చిందంటే దానిలో పరిశ్రమల రంగంలో బాగానే 11 శాతం వృద్ధిరేటు వచ్చింది. అదేవిధంగా, సేవా రంగంలో 11శాతం ప్లస్ వృద్ధిరేటు వచ్చింది. ఒక్క వ్యవసాయ రంగంలో మాత్రమే 8 ప్లస్ వృద్ధిరేటు వచ్చింది. వ్యవసాయాన్ని ఎక్స్‌క్లూజివ్‌గా చూస్తే 7 శాతం ప్లస్ వచ్చింది. ఈ సంవత్సరం వ్యవసాయ రంగం కరవులో ఉండడం, కొన్ని ఇబ్బందికర పరిస్థితులు రావడం, దాదాపు కొన్ని ప్రాంతాల్లో వర్షమే పడకపోవడం, దాదాపు 400 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం వల్ల వ్యవసాయాన్ని ప్రత్యేకంగా చూస్తే, paddy బాగా దెబ్బతిన్నది. దీనిలో మత్స్యశాఖ, పశుసంవర్థక శాఖ, కొన్ని ఇతర పంటలు బాగా రావడం వల్ల compensate అయింది. ఓవరాల్‌గా వ్యవసాయ రంగాన్ని చూసినట్లయితే, 8 శాతం కంటే ఎక్కువ వృద్ధిరేటు వచ్చింది.

పరిశ్రమల రంగంలో కొన్ని Micro, Small and Medium Enterprises లను కూడా revive చేయడం జరిగింది. అదేవిధంగా, కొన్ని పరిశ్రమలకు మేము ప్రోత్సాహకాలను కూడా ఇచ్చాము. ఆ ప్రోత్సాహకాల వల్ల కూడా మళ్లీ capital infusion జరిగింది. దానివల్ల కూడా కొన్ని పరిశ్రమలు రావడం, ఉద్యోగాలను కోల్పోయిన వారిలో కొంతమందికి మళ్లీ ఉద్యోగాలు రావడం, దీనివల్ల కొన్ని కొత్త ఐ.టి.పరిశ్రమలు వంటివి కూడా వచ్చాయి. ఈ సంవత్సరం పారిశ్రామిక రంగం చాలా బ్రహ్మాండంగా perform చేసింది. అందుచేత, పారిశ్రామిక రంగంలో బాగానే 11 శాతం వృద్ధిరేటు కంటే ఎక్కువగానే వచ్చింది.

సేవారంగంలో కూడా 11 శాతానికి వృద్ధిరేటు వచ్చింది గానీ, కొన్ని ఇబ్బందికర పరిస్థితుల వల్ల గత సంవత్సరం కంటే వృద్ధిరేటు పెద్దగా పెరగలేదు. సేవారంగం కూడా పెరగాలి. పట్టణీకరణ

వస్తే తప్ప సేవారంగం పెరగదు. Urbanization రావడానికి నేడు ఒక క్యాబినెట్ సబ్‌కమిటీని కూడా నియమించడం జరిగింది. కొత్తగా నగర పంచాయితీలను కూడా పెట్టారు. పట్టణ జనాభా మరియు గ్రామీణ జనాభాను చూస్తే చాలా తేడా ఉంది. ఎక్కువ పట్టణ జనాభా ఉంటే మనకు economic activity ఎక్కువగా వస్తుంది. ఉద్యోగావకాశాలు కూడా వస్తాయి. దానివల్ల సేవారంగం కూడా బాగా పెరుగుతుంది. పారిశ్రామిక రంగం ఎప్పుడైతే బాగా పెరిగిందో, పట్టణీకరణ కూడా రావడానికి అవకాశముంటుంది. ఉదాహరణకు, హైదరాబాదును చూస్తే, ఐ.టి.పరిశ్రమలు వచ్చిన తర్వాత బ్రహ్మాండమైన అభివృద్ధి జరిగి, సికింద్రాబాదు, సైబరాబాదు లాంటి సిటీలు అభివృద్ధి చెందడం జరిగింది. అందుచేత, ఓవరాల్ వృద్ధిరేటును చూస్తే మనకు ఆశాజనకంగా ఉండి, డబల్ డిజిట్ గ్రోత్ రేటు వచ్చింది. 2016-17 వ సంవత్సరంలో కూడా డబల్ డిజిట్ గ్రోత్ రేటును sustain చేయడం, అదేవిధంగా 15 శాతానికి తగ్గకుండా వృద్ధిరేటు ఉండాలనేది ప్రభుత్వం యొక్క ఆలోచన. దానికి తగ్గట్టుగానే అనేక శాఖలకు నిధులను కేటాయించడం జరిగింది. ఓవరాల్‌గా ఈ మూడు రంగాలలో కనుక చూస్తే, 43 గ్రోత్ ఇంజన్లు చేశాము. ఆ 43 గ్రోత్ ఇంజన్లను కూడా ముఖ్యమైన వ్యవసాయ రంగంలో అంటే ప్రాథమిక రంగంలో ఉండేటటువంటి ప్రధానంగా ఎవరైతే ఉన్నారో వారికి ఎక్కువగా నిధులను కేటాయించడం జరిగింది. అదేవిధంగా, పారిశ్రామిక రంగంలో manufacturing industries కు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఎందుకంటే, పోర్టులు, ఎయిర్‌పోర్టులను అభివృద్ధి చేసుకుంటే, పరిశ్రమలు వస్తాయి. అప్పుడు ఎక్కువ ఎగుమతులు, దిగుమతులు manufacturing industries లో ఉంటాయి. దానికి కావలసిన infrastructure కోసం కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. అదేవిధంగా, సేవారంగంలో ఉన్న ముఖ్యమైన వాటికి కూడా ప్రాధాన్యతనివ్వడం జరిగింది. ఆ రకంగా డబల్ డిజిట్ గ్రోత్‌రేటును sustain చేయడం ఒకటి, భవిష్యత్తులో 15 శాతానికి తగ్గకుండా వృద్ధిరేటును maintain చేయడమనేది ప్రభుత్వం యొక్క ఆలోచన, ఆ విధంగానే 2016-17 సంవత్సరానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 2016-17 వ సంవత్సరంలో చూస్తే, ఓవరాల్‌గా రూ. 1,35,688.89 కోట్లు బడ్జెట్‌లో పెట్టుకోవడం జరిగింది. ఆ మొత్తంలో రూ. 49,134.44 కోట్లు ప్లాన్‌బడ్జెట్‌గా, రూ. 86,554.55 కోట్లు నాన్‌ప్లాన్ బడ్జెట్‌గా పెట్టడం జరిగింది. రెండూ కలిపి, ఓవరాల్‌గా చూస్తే, 20 శాతం గత ఆర్థిక సంవత్సరం కంటే ఎక్కువ కేటాయించడం జరిగింది. 2015-16 సంవత్సరం చూస్తే, -2 శాతం రెవెన్యూ ఉన్నప్పటికీ కూడా అదేవిధంగా ఓవరాల్ వృద్ధిరేటు అంత పెద్దగా లేకపోయినప్పటికీ కూడా మేము సుమారు 11 శాతం వృద్ధిరేటును సాధించాము. ఇప్పుడు దాదాపు 20 శాతం ఎక్కువ కేటాయింపును మనం చూసినట్లయితే 15 శాతం వృద్ధిరేటును తేలికగా సాధించవచ్చనేది ప్రభుత్వం యొక్క ఆలోచన అని తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. Expenditure పర్‌ఫెక్ట్‌గా జరగాలనేది ప్రభుత్వం ఆలోచించి ప్రాపర్‌గా చేయడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటోంది.

ఇంతకుముందు నేను చెప్పినట్లుగానే రెవెన్యూ లోటులో FRBM చట్టం ప్రకారంగా మనం చూసినట్లయితే, సర్‌ప్లస్ రావాలి. ఎందుకంటే, చాలా రాష్ట్రాలు ఇప్పుడు సర్‌ప్లస్‌ను సంపాదించాయి. అదేవిధంగా, సమైక్య రాష్ట్రంగా ఉన్నప్పుడు మనరాష్ట్రం కూడా కొన్ని సందర్భాల్లో మిగులు బడ్జెట్‌తో ఉన్నాము. కానీ, నేడు రాష్ట్రవిభజన జరిగిన తర్వాత మన రాష్ట్రానికి వచ్చిన సమస్య ప్రారంభంలోనే రూ. 17 వేలకోట్లకు పైగా లోటు బడ్జెట్ వచ్చింది. ఆ మొత్తంలో దాదాపు రూ. 16 వేలకోట్లకు పైగా ఏ.జి. కూడా కన్‌ఫర్మ్ చేశారు. ఆ రెవెన్యూలోటును కొంతవరకూ కూడా పూరిస్తున్నారు. కొంతవరకూ మేము సాయం చేస్తామని ఈమధ్యనే పార్లమెంటులో కేంద్ర

ఆర్థికశాఖ మంత్రిగారు కూడా చెప్పారు. అయినప్పటికీ, 14 వ ఆర్థిక సంఘం ప్రకారం 2019-20 వ సంవత్సరం వరకూ కూడా రెవెన్యూలోటు ఉంటుంది. అల్టిమేట్‌గా దాదాపు రూ. 4 వేలకోట్లకు పైగా 2019 వ సంవత్సరం వరకూ రెవెన్యూలోటులోనే మనం ఉంటాము. కాకపోతే, FRBM చట్టం ప్రకారంగా కూడా మనం సర్‌ప్లస్‌లోకి రావాలి. ఇది మనకు ఉన్నంటువంటి ఇబ్బందికరమైన పరిస్థితి. ఎందుకంటే, ఈ fiscal parameters అన్నీ కూడా fiscal correction జరగకపోతే మనకు credibility రాదు. ఒకవైపు రెవెన్యూలోటు నుంచి మిగులులోకి రావాలి. మరొకవైపు fiscal deficit 3 శాతం లోపు ఉండాలి. గ్యారంటీ 30 శాతం కంటే ఎక్కువ మన మొత్తం రెవెన్యూలో చేయడానికి లేదు. అదేవిధంగా, మనకున్న వడ్డీ చెల్లింపులు తగ్గించుకోవాలి. ఇవన్నీ కూడా fiscal parameters. ఇవి మన కంట్రోల్‌లో లేకపోయినట్లయితే FRBM చట్టం ప్రకారంగా అంత వెసులుబాటు రాదు. అందువల్ల వీటిని కంట్రోల్ చేయవలసిన బాధ్యత ఒకవైపు ఉంది. అదేవిధంగా, కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకోవడంలో వెసులుబాటు కల్పించాలి. ఇవన్నీ కూడా FRBM చట్ట ప్రకారంగా ఉండేటటువంటి పరిమితులు. వీటిని మెయిన్‌టెయిన్ చేయగలిగితే మనకు fiscal discipline వస్తుంది. ఈ fiscal discipline గురించి కూడా మనం తాపత్రయపడుతున్నాము.

ఈరోజు debt service ను చూస్తే, 2015-16వ సంవత్సరంలో రూ. 9,937 కోట్లుంటే, ఇప్పుడు రూ. 12,853 కోట్లు debt service ఉంది. ఇది కూడా హయ్యస్ట్ అమౌంట్. అందుచేత, దీనిని తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నాము. దీనిని తగ్గించుకోకుండా మనం అప్పుచేస్తూ ఉంటే, మనమీద debt service పెరుగుతూ ఉంటుంది. Debt service పెరుగుతూ ఉంటే, fiscal deficit పెరుగుతూ ఉంటుంది. ఇవన్నీ కూడా inter-linked. కష్టతరమైన బాధ్యత నేడు financial management అని చెప్పవచ్చు. అందుచేత, fiscal correction చేయడానికి, consolidation చేయడానికి fiscal discipline తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా మీకు ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను. అదేవిధంగా, percentage of debt outstanding to GSDP చూసినట్లయితే, 2016-17 వ సంవత్సరం ప్రకారం 27.88 శాతం ఉంది. FRBM లిమిట్ ప్రకారం చూస్తే, 25 శాతం దాటడానికి లేదు. ఈవిధంగా, fiscal parameters లో కూడా రాష్ట్ర విభజన కారణంగా మనం ఇబ్బందికర పరిస్థితుల్లో పడ్డాము. ఇవన్నీ కూడా కంట్రోల్ చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈనాడు మనకుండే కమిట్‌మెంట్స్ ఎక్కువ. ఈరోజు డబుల్ డిజిట్ వృద్ధిరేటు చేయాలని అనుకున్నాము, ప్రయత్నించాము, ఖర్చుచేశాము, దానివల్ల మనకు కొంత రిటర్న్స్ వచ్చాయి. వ్యవసాయం పరిస్థితి అంత బాగోకపోయినా కూడా డబుల్ డిజిట్ వృద్ధిరేటును సాధించుకోగలిగాము. దీనిని sustain చేసి ఇంకా further గా వృద్ధిరేటును పెంచుకోవడమనేది ప్రధానమైన అంశమని మీకు ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

14వ ఫైనాన్స్ కమీషన్‌లో చెప్పినటువంటి రూ. 6 లక్షల కోట్లకుపైగా ఉన్న జి.ఎస్.డి.పి.ని కూడా పరిశీలనలోకి తీసుకోవడం జరిగింది. ఎందుకంటే, అది indication, అది parameter. వారు ఇచ్చిందే తీసుకోవాలి తప్ప మీ లెక్కలు, మా లెక్కలు తీసుకోవడానికి వీలులేదు. గౌరవసభ్యులు ఈ సభలోగానీ, ఆ సభలోగానీ లెక్కవేసి రూ. 5 లక్షల కోట్లు అని చెప్పారు, అది కరెక్టు కాదు, రూ. 6 లక్షల కోట్లు. 14వ ఫైనాన్స్ కమీషన్‌లో వారు ఏదైతే సూచించారో దానిలో 3

శాతం మొత్తాన్ని borrow చేయడానికి అవకాశముంటుంది. దాని ప్రకారం చేయడం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

Increase in per capita income అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే, per capita income కనుక పెరగకపోయినట్లయితే, సమాజంలో అనేక అసమానతలు ఉంటాయి. ఆర్థిక అసమానతలు ఉన్నంతసేపు కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటాయి. దానివల్ల inclusive growth రాకపోవచ్చు. ఎందుకంటే, economic reforms వచ్చిన తర్వాత, అవి రాకముందు, రెండింటినీ పోల్చి చూసుకుంటే, economic reforms వచ్చిన తర్వాత అసమానతలు పెరిగాయి.

మ. 1.40

మన రాష్ట్రమే కాదు. మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఏ దేశాన్ని తీసుకున్నా అసమానత్వం. పెద్దవాళ్ళు పెద్దవాళ్ళవుతున్నారు. చిన్నవాళ్ళు ఇంకా చిన్నవాళ్ళవుతున్నారనే నానుడి ఉంది. నానుడే కాదు. అది కరక్టే. నేను చాలా పుస్తకాల్లో కూడా చూశాను. ఈ ప్రభుత్వం ప్రధానంగా అసమానత్వాన్ని తగ్గించాలని, పేదరికం పోవాలని, ఇన్‌క్లూజివ్ గ్రోత్ రావాలనే ఆలోచనతో ఉంది. అందుచేత పేదరికం లేనటువంటి సమాజాన్ని స్థాపించాలనేది మా ముఖ్యమంత్రిగారి ఆలోచన. ఆ విధంగానే సంక్షేమ పథకాలన్నింటికీ కూడా సుమారు రూ.40,000కోట్లు ఖర్చుపెడుతున్నాం. అవన్నీ కష్టమైనప్పటికీ కూడా ఈనాడు మనకు వచ్చే ఆదాయం రూ.1,35,000కోట్లయితే, అందులో రూ.40,000కోట్లు సంక్షేమానికి ప్రత్యేకంగా వెళ్ళిపోతుంది.

పేదవాడికి పొదుపు సామర్థ్యం రావాలి. పేదవారికి ఒక్క ఆదాయమే కాదు రావలసింది, వాళ్ళకి పొదుపు సామర్థ్యం వస్తే కొనుగోలుశక్తి పెరుగుతుంది. కొనుగోలుశక్తి వస్తే ఎకనామిక్ యాక్టివిటీ వచ్చి, రెవెన్యూ పెరుగుతుంది. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం రావడానికి అవకాశముంటుంది. అదేవిధంగా ఒకవైపు పేదవాళ్ళకి ఆదాయం, మరొకవైపు నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి. మన రాష్ట్రంలోని ఐదుకోట్లమందీ సంపాదించాలి. వారందరూ సంపాదించడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పిస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అందుకే గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు పెన్షన్‌లు ఇస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం పేదవాళ్ళందరికీ కూడా పెన్షన్‌లు వస్తున్నాయి. అది నిరంతర ప్రక్రియ. ఒక్కోసారి 65 సంవత్సరాలు పైబడినవాళ్ళు ఉండకపోవచ్చు. అర్హులైనవారందరికీ కూడా ప్రతీ సంవత్సరం, ప్రతీ నెలా కూడా పెన్షన్స్ ఇస్తున్నాం. గత నెలలో నలభైవేల పెన్షన్స్ అధికంగా ఇచ్చాం. అర్హత కలిగినవారందరికీ కూడా పెన్షన్స్ ఇస్తున్నాం. వితంతువులు, వికలాంగులు, వృద్ధులు ఎవ్వరైనా అవ్వనివ్వండి. అందరికీ కూడా పెన్షన్స్ ఇస్తున్నాం.

అదేవిధంగా బియ్యమిస్తున్నాం. మనది సంక్షేమ రాష్ట్రం. సంక్షేమరాష్ట్రంలో పేదవాళ్ళందర్నీ కూడా చూడాల్సిన అవసరముందనే ఉద్దేశంతో సంక్షేమ పథకాలను ఒక్కదానిని కూడా ఆపుచేయలేదు. ఎందుకు చెప్తున్నానంటే మేము తయారుచేసుకున్న మేనిఫెస్టోలో ఇంచుమించు 2015-16 సంవత్సరంలోనే అన్నీ కూడా టచ్ చేశాం. అన్నీ కూడా అమలుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

రైతులకు సంబంధించి debt redemption కింద రూ.7000కోట్ల పైగా ఇచ్చాం. అదేవిధంగా మహిళలకు కూడా దాదాపు రూ.2000కోట్ల నుంచి రూ.3000కోట్ల మధ్యన ఇచ్చాం. అదేవిధంగా ఇప్పుడు ఉద్యానపంటలు పండించే రైతులకు రూ.550కోట్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం. అదేవిధంగా రెండవ దశలో రైతులకు, మహిళలకు ఇస్తాం. వీటితోపాటు పెన్షన్ కొరకు మేము ఇచ్చిన హామీలను అమలుచేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. మాకు ఆర్థికంగా క్లిష్టంగా ఉన్నప్పటికీ కూడా పథకాలను ప్రాధాన్యతా క్రమంలో తీసుకుని చేస్తున్నాం. అయితే యువతకు మాత్రమే ఆలస్యమైంది. అదీ కావాలని ఆలస్యం చేయలేదు. మాకున్న ఆర్థికపరమైన ఇబ్బందులవల్ల వెంటనే చేపట్టలేకపోయాము. అవసరమైన చోట ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. 2015-16 సంవత్సరంలోకూడా దాదాపు ఒక 20,000 వరకూ వివిధ రకాలైన ఉద్యోగాలతోపాటు డి.ఎస్.సి ఖాళీలనుకూడా భర్తీచేయాలని నిర్ణయించాం. డి.ఎస్.సి పరీక్ష పూర్తయ్యింది. కోర్టులో ఉండడంవల్ల కొంతవరకూ ఆలస్యమైంది. అదేవిధంగా కాంట్రాక్టుకు, అవుట్‌సోర్సింగ్‌కు, వైద్యులకు కొన్ని ఉద్యోగాలిచ్చాం. పారామెడికల్ సిబ్బంది నియామకాలకు ఇచ్చాం. ఇవి కాకుండా ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఒక 20,000 వరకూ కూడా ఇంకా కేబినెట్ నిర్ణయం తీసుకోవాలి. మేము బడ్జెట్‌లోకూడా పెడితే ఒక 20,000 ఉద్యోగాలవరకూ కూడా ప్రభుత్వంలో అవకాశం కల్పించడానికి నిర్ణయం తీసుకుంటున్నాం. దాంట్లో గ్రూప్-1, గ్రూప్-2 వస్తుంది. అదేవిధంగా మిగతా ఉద్యోగాలు కూడా వస్తాయి. ప్రభుత్వం అన్నీ భరించలేదు. ఎందుచేతనంటే ఈరోజు పన్నులద్వారా వచ్చే ఆదాయంలో 75 శాతం ఎస్టాబ్లిష్‌మెంట్‌కు, వేతనాలకు, పెన్షన్స్‌కు పోతుంది. అందుచేత అని ఉద్యోగాలను క్లియర్‌చేస్తే మళ్ళీ సమస్యవస్తుంది. పదవీవిరమణ వయసును 60 సంవత్సరాలకు పెంచిన తరువాత ఈ సంవత్సరం చాలామంది పదవీ విరమణ చేస్తున్నారు. వారికి పెన్షన్స్, పేమెంట్స్ ఇవ్వాలి. సుమారు 20,000 ఉద్యోగాలు ప్రకటించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. నిరుద్యోగులకు ఏదో ఒక ఆదాయంవస్తే, ఆ ఆదాయాన్నిబట్టి అతను ఇన్‌క్లూజివ్ గ్రోత్‌లోకి వస్తాడు.

మన రాష్ట్రంలో పరిశ్రమలు ఎక్కువగా నెలకొల్పాలనే ఉద్దేశంతో అన్ని దేశాలూ తిరుగుతున్నాం. అలా దేశాలు తిరగాలంటే మామూలుగా కాలి నడకన వెళ్ళలేం. ఆ విధంగా వెళ్ళేటప్పుడు కొంత ఖర్చవుతుంది. కనీస ఖర్చుతో ఎక్కువ నిధులు, పరిశ్రమలు తీసుకురావాలనేది ఈ ప్రభుత్వ ఉద్దేశం. అందుచేత పరిశ్రమలు వచ్చినట్లయితే లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయి. ఉద్యోగాలు వస్తే వాళ్ళు ఆర్థికాభివృద్ధిలో, ఇన్‌క్లూజివ్ గ్రోత్‌లో భాగస్వాములవుతారు. నిరుద్యోగంలో మనకు సుమారు 8 నుండి 9 శాతం గ్రోత్‌రేట్ ఉంది. నిరుద్యోగ గ్రోత్‌రేట్ తగ్గించుకోవడానికి అవకాశముంటుంది. ఎందుకంటే యువతను కూడా సంతృప్తిపరచాలి. అంతేగాకుండా, ప్రైవేటు, ప్రభుత్వ రంగాలలోని ఉద్యోగాలే కాకుండా మళ్ళీ ఆర్థికాభివృద్ధి ఇవ్వాలనే ఉద్దేశంతో యూత్ పాలసీ ఒకదానిని తయారుచేస్తున్నాం.

మన ప్రభుత్వం ఇస్తున్న ప్రతీ డబ్బు కూడా ఎకనామిక్ యాక్టివిటీకి రావాల్సిన అవసరముంది. లేకపోతే consumption expenditure అంటే ప్రభుత్వానికీ ఇబ్బంది. వాళ్ళకు కూడా ఇబ్బందే. వాళ్ళకు కూడా ఏదో విధంగా శిక్షణ ఇచ్చే, నైపుణ్యాన్ని అభివృద్ధిచేసో ఎవరైతే తక్కువ నైపుణ్యం కలిగి ఉన్నా, అసలు నైపుణ్యంలేకుండా ఉన్నవారైనా ఏ రంగంలో ఉన్నా వాళ్ళందర్నీ గుర్తించి లక్షల మందికి నైపుణ్యాన్ని అభివృద్ధిపరిస్తే వాళ్ళంతా కూడా ఇంక్రీజింగ్

గ్రోత్‌లోకి వస్తారు. తద్వారా ఎకనామిక్ యాక్టివిటీ పెరిగి, మన జి.యస్.డి.పి గ్రోత్‌రేట్ పెరగడానికి కూడా అవకాశముంటుంది. మహిళలకు రెండు, మూడువేల కోట్లరూపాయలు capital infusion కింద ఎందుకు ఇచ్చామంటే ఊరికే వాళ్ళు అప్పులు తెచ్చుకోవడానికో, కన్జంప్షన్ చేసేదానికో ఆ డబ్బులు ఇవ్వలేదు. వాళ్ళుకూడా పెట్టుబడి పెట్టి అభివృద్ధికావాలనే ఉద్దేశంతోనే ఇవ్వడం జరిగింది. అవసరమైతే బ్యాంకులచేత ఋణాలిప్పిస్తాం. వాళ్ళు ఒక వెయ్యి రూపాయలు, బ్యాంకుల నుంచి ఇంకొక రెండు, మూడువేలు ఋణాలుగా అందచేస్తే, ఆ డబ్బుతో ఏదైనా వ్యాపారం పెట్టుకుంటే, ఆ వ్యాపారంవల్ల వాళ్ళ సంఘ సభ్యులందరూ బాగుపడతారు. ప్రభుత్వానికి కూడా ఎకనామిక్ యాక్టివిటీ వచ్చి, ఆర్థికాభివృద్ధి పెరిగి తద్వారా జియస్‌డిపి గ్రోత్‌రేట్ కూడా పెరుగుతుందనేది ప్రభుత్వం యొక్క ఆలోచన. అందుచేత వాళ్ళకి కేపిటల్ ఇన్‌ఫ్యూజన్ కింద ఇవ్వడం జరిగింది.

యూత్ పాలసీ తయారైన తరువాత యువతకు ఆర్థికసహాయం ఏ విధంగా చేయాలనేది ప్రభుత్వం నిర్ణయిస్తుందని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. అందుచేత డ్రౌట్ ప్రూఫింగ్ కూడా చేస్తున్నాం. 2018 సంవత్సరానికి ఎన్.టి.ఆర్ జలసిరి, పట్టిసీమ, గోదావరి–కృష్ణా అనుసంధానం, పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం వంటివి చేయాలని నిర్ణయించుకున్నాం. వీటన్నింటినీ చేయడానికి కారణమేమంటే మన దగ్గర ఏ ఒక్క ఎకరంకూడా రాయలసీమలోకానీ, ఏ ఒక్క జిల్లాలోకానీ నీళ్ళులేకుండా ఎండిపోవడానికి వీలులేదనే ఉద్దేశంతో ఒక సాధారణ పాలసీగా పెట్టుకున్నాం. అందుచేత కరువు, పేదరికంలేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కూడా వ్యవసాయం ఉపయోగపడుతుంది. 57 శాతంమంది పనిచేసేవాళ్ళు గ్రామాల్లో ఉన్నారు. గ్రామాల్లో పనిచేసేవాళ్ళందరికీ కూడా ఏదో ఒక పనిచెప్పడానికి, ఆదాయం, రెవెన్యూ రావడానికి వ్యవసాయమనేది ఉపయోగపడుతుంది. అందుచేత కష్టాల్లో ఉన్న రైతులందర్నీ బయటకు తీసుకురావడానికి ఋణమాఫీలు ఇచ్చాం. మెకనైజేషన్ గురించి గత సంవత్సరమే రూ.500కోట్లు ఇవ్వడం జరిగింది. కూలీలకు కూడా ఇప్పుడు ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది కనుక మెకనైజేషన్ చేయాలనే ఉద్దేశంతో చేయడం జరిగింది.

డాక్టర్ స్వామినాథన్ కమీషన్‌లోని రెకమండేషన్స్‌లో అతి ప్రధానమైనది వ్యవసాయం కుంటుపడకూడదనేది ఒక సాధారణ సూత్రం. వ్యవసాయం లాభసాటిగా ఉండాలి. వ్యవసాయం లాభసాటిగా ఉంటేనే రైతులు వ్యవసాయం చేస్తారు. లేకపోతే ఇప్పుడు రైతులందరూ కూడా మైగ్రేషన్ అవుతున్నారు. నగరాలకు వచ్చేస్తున్నారు. 2011 జనగణన పరిశీలిస్తే మనకు నగర జనాభా 1, 2 శాతం పెరిగినట్లు తెలిసింది. ఆర్థికాభివృద్ధివల్ల పెరగాలి తప్ప పల్లెల్లో వ్యవసాయం బాగలేక పెరగడమనేది సరైందికాదు. అక్కడుండే వాళ్ళు వ్యవసాయమనే దానిని బాగా చేయాలి. అన్నింటికంటే ముఖ్యమైంది Human Development Index. మన రాష్ట్రంలో హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ చాలా హీనస్థితిలో ఉంది. సమైక్య రాష్ట్రంలోనూ, ఇప్పుడూ అలాగే ఉంది. గత సంవత్సరం హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో 15వ స్థానంలో ఉన్నాం. అక్షరాస్యత అసమానత్వం ఉంది. అదేవిధంగా పిల్లలు పౌష్టికాహారం తీసుకోకపోవడం, ఎం.ఎం.ఆర్, ఐ.ఎం.ఆర్, అక్షరాస్యత వంటివాటివల్ల డ్రాపవుట్స్ ఎక్కువగా ఉన్నారు.

మ.1.50

విద్యారంగంలో మనకున్న ప్రధానమైన డిఫెక్ట్ ఏమంటే, 100 శాతం అక్షరాస్యతని సాధించలేకపోవడం. మన అక్షరాస్యత రేటు 63 శాతం మాత్రమే ఉంది. జాతీయ స్థాయి

అక్షరాస్యత కంటే మన అక్షరాస్యత రేటు చాలా తక్కువగా ఉంది. అందువల్ల మనం బడ్జెటులో పాఠశాల విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాము. ఎందుకంటే ప్రైవేటు పాఠశాలల్లో, కాన్వెంట్‌లలో ఎక్కువ ధనవంతుల పిల్లలు చదువుకుంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు చాలా అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయి. వాటన్నింటినీ revamp చేయవలసిన పరిస్థితి ఉంది. అందువల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మరి ఏ ఇతర హాస్టళ్లనైనా రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్చడానికి విడతల వారీగా ప్రయత్నం చేయడం జరుగుతోంది. వాటికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ప్రొవైడ్ చేయడానికి ఆలోచన చేస్తున్నాము. అదేవిధంగా పెద్దవారి(అడల్ట్స్)లో ఎక్కువగా నిరక్షరాస్యత కనపడుతుంది. పెద్దవారిలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉండడం వల్ల, పిల్లల్లో కూడా ఎక్కువ మంది డ్రాపవుట్స్ ఉంటున్నారు. అందువల్ల పెద్దవారికి కూడా మరల స్కూల్స్ ప్రారంభించాలని అనుకుంటున్నాము. పిల్లలు, పెద్దల్లో మనం నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించాలి. పాఠశాల విద్య సరిగా ఉంటే, మన సమాజం కూడా పటిష్టంగా ఉంటుందనే ఉద్దేశంతో, పాఠశాల విద్యకు ఈ బడ్జెటులో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా మానవాభివృద్ధి సూచికలో సెకండ్ పార్టు హెల్త్. హెల్త్ విషయంలో మనం పెట్టే ఆహారంలో ప్రొటీన్లు లేవు. ప్రోటీన్లు ఉన్న ఆహారం పెట్టాలనే ఉద్దేశంతో, రోజుకి ఒక గుడ్డు ఇవ్వాలనే ప్రిన్సిపల్ డిసైడ్ చేసుకుని, అమలు చేయడం జరుగుతోంది. దీనితో పాటు మనం మోర్టాలిటీ రేటు అంటే ఐ.ఎం.ఆర్., ఎం.ఎం.ఆర్. ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ చేస్తేనే, మనకు మానవాభివృద్ధి సూచిక పెరుగుతుంది. మనకు ఉండే పారామీటర్‌లో ఒకటి పేదరికం, రెండవది హెచ్.డి.ఐ. పారామీటర్, మూడోది అసమానతలు. ఇవి సమాజంలో అభివృద్ధికి ప్రధానమైన పారామీటర్లు. దీనిపై మనం శ్రద్ధ పెట్టాము. పునర్విభజన చట్టం ప్రకారం, మనకు రావలసిన నిధులన్నీ వస్తాయి. ఐఐఎం, ఐఐటి,ఐఐఎస్ఇఆర్,ఐఐఐటి, ఎన్ఐటి వంటి ఉన్నత విద్యాసంస్థలను భారత ప్రభుత్వం ప్రారంభించడం జరుగుతుంది.

ఎనర్జీ కూడా బాగా అభివృద్ధి చెందింది. మనం నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నాము. అదేవిధంగా రాష్ట్రమంతటా 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నాము. రైతులకు వ్యవసాయానికి 7 గంటల పాటు విద్యుత్‌ని సరఫరా చేస్తున్నాము. పరిశ్రమల విషయంలో కూడా విద్యుత్ సరఫరాకు సంబంధించిన ప్రొసీజర్‌ని సులభతరం చేశాము.

Tourism is another important sector and it will create lot of employment. టూరిజం పాలసీని తయారు చేయడం జరిగింది. ఎకో టూరిజం గానీ, టెంపుల్ టూరిజంగానీ, బీచ్ టూరిజం గానీ ఇంకా రకరకాలైన టూరిజం సెక్టార్లు ఉన్నాయి. దానిలో కొన్ని సబ్‌సెక్టార్లను కూడా చేర్చడం జరిగింది. అన్నింటిలో కంటే టూరిజం సెక్టారులో ఒక ఇండస్ట్రీ వస్తే, అక్కడ ఎక్కువ ఎంప్లాయిమెంట్ వస్తుంది. అందుకు మేము కృషి చేస్తున్నాము.

అదేవిధంగా పోర్ట్స్ అండ్ లాజిస్టిక్స్ విషయంలో, ఇప్పటికే మనకు పోర్ట్స్ ఉన్నాయి. ఇంకా ప్రైవేటు సెక్టారులో నాలుగైదు పోర్ట్స్ పెట్టాలని ఆలోచిస్తున్నాము. మనకు పోర్ట్స్ ఎక్కువ వస్తే ఎగుమతి, దిగుమతి ఎక్కువగా జరిగి ఫారెన్ ఎక్స్ఛేంజ్ ఎక్కువగా వస్తుంది. మనకు బిజినెస్ ఎక్కువగా ఉండడం వల్ల, ఎంప్లాయ్‌మెంట్ క్రియేషన్ కూడా జరుగుతుంది. అందుచేత ఈ సర్వీస్ డెలివరీ సిస్టమ్ కూడా ప్రొక్యూర్ చేయడం జరిగింది. దానికి ఈ–పాలసీ అని పేరు పెట్టాము. దానివల్ల కూడా మనకు అడ్వాంటేజ్ వస్తుంది. ఇటువంటి ప్రధాన అంశాల మీద మేము కృషి చేస్తున్నాము.

అందుచేత ప్రభుత్వం ఒకప్రక్క ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే, మరొక వైపు డబుల్ డిజిట్ గ్రోత్ ఆలోచించుకుంటూ, అదేవిధంగా పేదరికం లేని సమాజాన్ని, కరవులేని ప్రాంతాల్ని అభివృద్ధి చేయాలనే ప్రధాన లక్ష్యాలతో ముందుకు వెళుతుంది. దానితోపాటు మానవాభివృద్ధి సూచికను అభివృద్ధి చేసుకోవాలి. ఇతర రాష్ట్రాలతో సమానంగా కాకుండా అంత కన్నా ఎక్కువగా అంటే మొదటి స్థానంలో ఉండడానికి కృషి చేస్తుంది. ఈ ప్రభుత్వ విజన్‌లో ఉండే అన్ని కమిట్‌మెంట్స్ కూడా అమలు చేయడానికి కావలసిన నిధులు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో విజన్-2029 వచ్చేప్పటికి మేము అనుకునే స్థానంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, మన మంత్రిగారు మేము అడిగిన ప్రశ్నలకు చాలా ఎలాబరేట్‌గా వివరణ ఇచ్చారు. అయితే, సాక్షాత్తు ఆర్థిక మంత్రి గారే రిఫార్మ్స్ వచ్చిన తరువాత అసమానతలు వచ్చాయని చెప్పడం మాకు ఆనందంగా, ఆశ్చర్యంగా కూడా ఉంది. రిఫార్మ్స్ వచ్చిన తరువాతి విషయాలు ఇతర దేశాలను దృష్టిలో పెట్టుకుని చెప్పినా అప్పుడు ఎవరూ వినలేదు. ఇప్పుడు తీవ్రమైన అసమానతలు వచ్చి ఆ రిఫార్మ్స్ కూడా సరిపోని పరిస్థితులు వస్తున్నాయని మాత్రమే అనాలనిపిస్తుంది. సరే, నేను అంత దూరం పోవడం లేదు. మిగతా అసమానతల విషయం ఎలా ఉన్నా కూడా ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి చాలా ఆనందం కలిగించారు. కానీ, ఈరోజు ఫిట్‌మెంట్ రాని ఉద్యోగులకు కూడా పి.ఆర్.సి ఇవ్వాలి. ఇది కూడా అసమానతే. దానిని కూడా మీరు తగ్గించాలి. అలాగే లక్ష రూపాయలు తీసుకునే జూనియర్ లెక్చరర్లు ఉంటే, రూ. 5వేలు మాత్రమే జీతం తీసుకునే జూనియర్ లెక్చరర్లు కూడా ఈ రాష్ట్రంలో ఉన్నారు. గురుకుల పాఠశాలల్లో బి.టెక్ క్వాలిఫికేషన్‌తో ఉన్న ఒకేషనల్ జూనియర్ లెక్చరర్లు రూ.5 వేలు మాత్రమే తీసుకుంటున్నారు. ఎక్కడ లక్షరూపాయలు, ఎక్కడ రూ.5 వేలు. అసలు ఈ ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగులకు సంబంధించి ఇంత పెద్ద అసమానతలు లేకుండా ఉండే విధంగా ప్రభుత్వం ఏదో ఒక విధానాన్ని తొందరగా ప్రకటిస్తుందని మేము ఆశిస్తున్నాము. అది ఎక్కడా కూడా రాలేదు. మంత్రిగారు దాన్ని ప్రకటించాలి.

అలాగే పదవీ విరమణ చెందితే సగం జీతం తీసుకునే ఉద్యోగులు ఒక సెక్షన్ ఉన్నారు. ఒక్క రూపాయి కూడా పెన్షన్ తీసుకోని సెక్షన్ మరొకటి ఉంది. ఇది కూడా అసమానతే. మిగతా జనం యొక్క అసమానతల సంగతి తరువాత మాట్లాడుకుందాము. కనీసం మన ప్రభుత్వ ఉద్యోగుల్లో కూడా ఇంతింత పెద్ద గ్యాప్స్ ఉన్నాయి. సెప్టెంబరు 2004 వ సంవత్సరం తరువాత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు అందరికీ కూడా పాత పెన్షన్ విధానం కాకుండా, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ని మీరు అమలు చేశారు. పదవీ విరమణ చెందిన తరువాత వారి పరిస్థితి అంత దయనీయంగా ఉంది. మంత్రిగారు కూడా ఈ విషయంపై కేబినెట్‌లో మాట్లాడతామని చెప్పారు. మీరు కూడా దీనిమీద చర్య తీసుకుంటామని చెబితే, మాకు శ్రవణానందకరంగా ఉంటుంది కాబట్టి, దయుంచి, 1) ఒప్పంద, పొరుగుసేవల విషయం 2) కాంట్రిబ్యూటరీ పెన్షన్‌కి సంబంధించిన విషయం, 3) పి.ఆర్.సి అమలు కానటువంటి వారికి పి.ఆర్.సి అమలు చేయడం.

ముఖ్యంగా అన్ని హాస్టళ్లను గురుకుల పాఠశాలలుగా మారుస్తామని, నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తామని చెబుతున్నారు. మేము దానికి సంతోషిస్తున్నాము. ఆ హాస్టళ్లు ఏమౌతాయనేది తరువాతి విషయం. కానీ,ఆ గురుకులాల్లో పనిచేసే వారికి మీరు పి.ఆర్.సి.

ఇవ్వలేదు. మరి అటువంటి పరిస్థితుల్లో గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎందుకుంటుంది. వారు నాణ్యమైన చదువు చెప్పని దగ్గరే పి.ఆర్.సి అమలవుతుందని అనుకునే పరిస్థితి ఉంది. కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ మూడు అంశాల మీద కొంత క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః అధ్యక్షా, 2004 సంవత్సరం తరువాత వచ్చిన ఉద్యోగులకు సి.పి.యస్. విధానం ద్వారా పెన్షన్ ఇస్తున్నారు. వారిలో 64 మంది ఈ మధ్యకాలంలో చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వెళ్లినపుడు వాళ్లు చెప్పిందేమంటే రెగ్యులర్ ఉద్యోగులు చనిపోతే దహన సంస్కారాలకు వచ్చే డబ్బు రావడం లేదు. వారికి హెల్త్ కార్డులు లేవు. అలాగే వాళ్లు చనిపోయినప్పుడు కుటుంబానికి పెన్షన్ రాక, ఆ సమయంలో ఆ కుటుంబంలో ఎవరికీ ఉద్యోగం లేక చాలా దయనీయ పరిస్థితులలో ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

మ.02.00

అధ్యక్షా, మానవతా దృక్పథంతో ఇన్ని కార్యక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వం పై అంశాలను కూడా పరిశీలించి వాటిని కూడా ఏ రకంగా చేస్తుందో భావించి, దానికి ఒక కాన్‌స్టిట్యూషనల్ కమిటీని ఏర్పాటు చేసి, ఈ సభలో దానిని కూడా చర్చించేలా చేయాలని కోరుతున్నాను. ఇక హెల్త్ కార్డ్‌లకు సంబంధించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాతే, కొన్ని ఆసుపత్రులు ముందుకు రాకపోయినా, ముఖ్యమంత్రి గారే చొరవ తీసుకుని ముందుకు వెళ్ళి ఈ రోజు ఉద్యోగులందరికీ ఆ కార్డులు వచ్చేలా చూశారు. కానీ, ఎయిడెడ్ విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులకు మాత్రం ఈ హెల్త్ కార్డులు అందడం లేదు. ప్రభుత్వం వారికి కూడా అందే విధంగా తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అంతేగాకుండా, గతంలో స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారి హయాములో గురుకులాలను ఏర్పాటు చేశారు. బడ్జెట్ స్పీచ్‌లో కూడా ఆ అంశాలను ప్రస్తావించారు. కేవలం 10వ షెడ్యూలులో ఈ అంశం ఉందని కాకుండా, వారికి కూడా పెన్షన్ ఏ రకంగా అమలయ్యిందో, ఆ ఫలాలు వారికి కూడా అందేట్లుగా చేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారి కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, 2015-16 సంవత్సరాలలో దాదాపు రూ.2,000కోట్లు ఎస్సీ సబ్‌ప్లాన్‌లోని నిధులను ఖర్చు పెట్టలేదు. వాటిని ఈ బడ్జెట్‌లో క్యారీ ఫార్వర్డ్ చేస్తారా? లేకపోతే ఈ బడ్జెట్‌లోనే వాటికి కేటాయింపులు చేసి, ఆ డబ్బులు కూడా కలిపి చేస్తారా అనేదానికి సంబంధించి గౌరవ మంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

ఎన్నికల ప్రణాళికలో కూడా ఈ ప్రభుత్వం బి.సి. సబ్‌ప్లాన్‌ను ఇస్తామని, దానికి చట్టబద్ధతను కూడా కల్పిస్తామని చెప్పారు. కానీ, దానికి చట్టబద్ధత లేదు, బి.సి. సబ్‌ప్లాన్‌లో వారి యొక్క జనాభాకు తగినటువంటి పద్ధతిలో ఆ కేటాయింపులు లేనందువల్ల, గత సంవత్సరం కంటే, ఈ సంవత్సరం ఎక్కువ చేసిన మాట వాస్తవమేనా? కానీ, చేయవలసినటువంటి, న్యాయంగా రావలసినటువంటి క్వాంటమ్‌కి, అలాట్‌మెంట్‌కి, చాలా తేడా ఉంది. దానిని ఈ ప్రభుత్వం ఏమైనా పూర్తి చేసే అవకాశం ఉందా?

వ్యవసాయానికి, ఆహార ధాన్యాల ఉత్పత్తికి సంబంధించి వ్యవసాయంలో వినియోగించబడుతున్న భూమికి సంబంధించిన దానిలో డిక్లరేషన్ తగ్గింది. గత సంవత్సరం దాదాపు 150 లక్షల టన్నులు ఉంటే, ఈ సంవత్సరం కేవలం 130 టన్నులు మాత్రమే ఉంది. దీనికి ప్రధానమైనటువంటి కారణం కౌలు రైతుల సమస్యలు పట్టించుకోకపోవడమే ప్రధానమైన సమస్య. రైతులుగా ఉన్న వారు చాలామంది ఈ రోజున పట్టణాలకు వచ్చి, వ్యాపారాలు చేసుకుంటుంటే, వారికి ఉన్న భూములను మాత్రం కౌలు రైతులు చేస్తున్న పరిస్థితులు ఉన్నవి. వ్యవసాయానికి సంబంధించి ప్రధానమైన రాష్ట్రాలు అయిన కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలలో నూటికి 70 శాతం నుంచి 80 శాతం వరకు కౌలు రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ కౌలు రైతులకు సంబంధించి ఋణమాఫీ, లోన్లు, ఇన్‌పుట్ సబ్సిడీలు కూడా దొరకడం లేదు. అందువలన వారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఉన్నాయి. దీనిని అవాయిడ్ చేసేదానికి కౌలు రైతులకు సంబంధించి పైవన్నీ అందుబాటులో ఉండేవిధంగా ఈ ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోవాలి. ప్రభుత్వం ఇచ్చిన నివేదికల ప్రకారం స్వామినాథన్ కమీషన్ ఇచ్చిన నివేదికలను ఈ ప్రభుత్వం దశల వారీగా ఏ విధంగా అమలుచేస్తున్నారో ఈ బడ్జెట్‌లో లేదు. దానిని కూడా గౌరవ మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను.

డా.ఎ.ఎస్. రామకృష్ణ : అధ్యక్షా, ఈ రోజున మా దగ్గర ఉన్నటువంటి నాగార్జున విశ్వవిద్యాలయం గురించి ప్రస్తావిస్తున్నాను. ఈరోజు అక్కడ బాగా పాఠాలు చెపుతున్నది కాంట్రాక్ట్ లెక్చరర్లే ఎక్కువగా ఉన్నారు. వారు దాదాపు 15, 20 సంవత్సరముల నుంచి కాంట్రాక్ట్ బేసిస్ మీద పనిచేస్తున్న వారే ఎక్కువగా ఉన్నారు. వారికి మనవళ్ళు కూడా పుట్టారు. కానీ, వారి జీతం కేవలం రూ.15,000లు మాత్రమే. ఇటువంటి వారిని మానవతా దృక్పథంతోటి పరిశీలించాలి. అన్ని విశ్వవిద్యాలయాలలో ఇదే పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం నూతనంగా రిక్రూట్‌మెంట్ చేసేటట్లయితే ఇటువంటి వారిని కూడా రెగ్యులరైజ్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా, గవర్నమెంటు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఇదే పద్ధతిలో చాలామంది దాదాపు రూ.15,000ల నుంచి రూ.19,000ల జీతాలకు పనిచేస్తున్నారు. అటువంటి వారి పోస్టులను కూడా రెగ్యులరైజ్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అలాగే, మేము సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులకి, గురుకుల పాఠశాలలకు వెళ్ళినప్పుడు అక్కడి ఉపాధ్యాయులు చాలా ఆందోళన చెందుతున్నారు. అందరికీ పిఆర్‌సి వేతనాలు ఇచ్చారు, మాకు ఇవ్వలేదని అందరూ ఆవేదన చెందుతున్నారు. సహజంగా ఉండేటటువంటి ఆవేదన అది. ఆ ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుని, తప్పనిసరిగా ఈ నాలుగు గురుకులాలలో ఉన్నవారికి, మరియు ఉపాధ్యాయులందరికీ పిఆర్‌సి వేతనాలు అందేట్లుగా చేయవలసిందిగా ఈ సందర్భంగా తమ ద్వారా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే, సభలో ఉన్న గౌరవ సభ్యులందరూ వ్యక్తం చేసినట్లుగా, ఒక కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉంది. అది అందరి ఆవేదనలకు గురి చేస్తోంది. Every mind is obsessed with the idea of contributory pension scheme. దీనిని పరిశీలించవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ ఎం.వి.యస్. శర్మ : అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో సర్వశిక్షా అభియాన్‌కి ఈ సంవత్సరం కేటాయింపులు తగ్గించారు. నేషనల్ హెల్త్ మిషన్‌కు కూడా గత సంవత్సరం సుమారుగా రూ.750కోట్లు ఇస్తే, ఈ సంవత్సరం రూ.482కోట్లే ఇచ్చారు. అంటే, ఆరోగ్య రంగానికి సంబంధించి ఆర్థిక శాఖా మాత్యులు చెప్పారు కానీ, నేనడుగుతున్న క్లారిఫికేషన్ ఏమిటంటే, 14వ ఫైనాన్స్

కమీషన్‌లో ఈసారి రికమెండేషన్ రాష్ట్రం యొక్క జనరల్ వాటాకి ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తాలూకా పథకాలను తగ్గించారు. ఆ స్కీమ్స్‌ను కంటిన్యూ చేయవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై పడింది. అలాంటప్పుడు ఆ పాత స్కీములు అన్నింటికి అలొకేషన్లు తగ్గించకుండా కంటిన్యూ చేసేది ఏమైనా ప్రభుత్వం తీసుకుంటుందా? లేకపోతే, కట్‌చేసే వైఖరి తీసుకుంటుందా అనేది మా క్లారిఫికేషన్ సార్. మరొక అంశం ఏమిటంటే, పవర్ సబ్సిడీ దాదాపు రూ.500కోట్లు తగ్గించారు. నిన్న బడ్జెట్ ప్రసంగంలో కూడా ఈ విషయం చెప్పాను. డిస్కములకు పంచాయతీల నుంచి రావలసిన బకాయిలకు సంబంధించి వాటికి ఏమైనా ప్రొవిజన్ కల్పించి, అదనంగా ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా అని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, ప్రస్తుతం ప్రస్తావనకు రాని అంశం ఒకటే ఒకటి ఉంది. కమలనాథన్ కమిటీ నిర్దేశించిన రాష్ట్రంలోని ఖాళీలు దాదాపు 1,42,000పోస్టులు. ఇవి దాదాపు 10 సంవత్సరముల నుంచి ఉన్న ఖాళీలు. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం 20,000 పోస్టుల భర్తీకి ప్రయత్నాలు చేస్తున్నట్లుగా ఈ బడ్జెట్ ప్రస్తావనలో తేలింది. ఇంటికి ఒక ఉద్యోగం అనే మాటతో యువత ఆకర్షితులయ్యారు. మేధావంతువుల సభకు చెందిన మా లాంటి వారు కూడా, ఎం.ఎల్.సి.లు కూడా నమ్మాము. బడ్జెట్‌లో ఆ ఉద్యోగ కల్పనకు సంబంధించి ఎటువంటి ప్రాధాన్యత కూడా ఇవ్వలేదు. అంతేగాకుండా, తెలుగుదేశం పార్టీ యొక్క మేనిఫెస్టోలో ప్రధానంగా నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ.2,000ల చొప్పున ఇస్తామని చెప్పి, గత సంవత్సరం బడ్జెట్‌లో కూడా కొంతవరకు వీటికి కేటాయింపులు జరిపినప్పటికి, ఈ బడ్జెట్‌లో అటువంటి ప్రస్తావనే లేదు. కాబట్టి, ఆ నిరుద్యోగ భృతికి సంబంధించిన అంశానికి సంబంధించి గౌరవ మంత్రివర్యులు క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అలాగే మన రాష్ట్రంలో సిపిఎస్ అన్న పథకం ఒక అగ్ని జ్వాలలాగా ఉద్యోగ వర్గాలలో వస్తున్నది. ఆ అంశాన్ని కూడా మీరు ఖచ్చితంగా ప్రస్తావించాలని కోరుతున్నాను. అలాగే, 10వ షెడ్యూలులో నోచుకోలేని కేవలం 10,000 మంది ఉద్యోగులకు కూడా పిఆర్‌సి ఇవ్వవలసిన అంశం ఖచ్చితంగా ఉందని కోరుతూ, అలాగే ఈ సందర్భంగా తమ ద్వారా వారికి న్యాయం చేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రాము సూర్యారావు : (మైకు లేదు) అధ్యక్షా, ఒక్క విషయం. Equal work, equal pay ని కూడా గౌరవ మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, హ్యూమన్ డెవలప్ మెంట్ ఇండెక్స్‌కు సంబంధించి మన రాష్ట్రం ఏ పరిస్థితుల్లో ఉందో గౌరవ మంత్రిగారు చెప్పారు. దానికి కారణాలు కూడా చెప్పారు. ఎందుకంటే, పౌష్టికాహార లోపాల సమస్యలు ఉన్నాయని అన్నారు. కళాశాలల్లో చదువుకునే 20 యేళ్ళ లోపు ఆడపిల్లల్లో వారికి అనీమియా ఎక్కువగా ఉంటోంది. ఆ రక్త హీనత అనేది చాలా పెద్ద సమస్యగా ఉన్నది. మా రాయలసీమ లాంటి ప్రాంతాలలో మేము కళాశాలలను సందర్శించడానికి వెళ్ళినప్పుడు అక్కడి వారు మధ్యాహ్న భోజన పథకం కళాశాలల్లో పెట్టాలనే ప్రతిపాదన గురించి అడుగుతున్నారు. అది ఈ మధ్య ఎక్కువగా వస్తోంది. దయచేసి ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని కేవలం పాఠశాలలకే కాకుండా, కళాశాలల వరకు పొడిగించడానికి ఏమైనా అవకాశం ఉందో, లేదో చెప్పవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇది చాలా ప్రధానమైన సమస్యగా ముందుకు వస్తోంది సార్. దీనికి సంబంధించి కూడా మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు :  అధ్యక్షా, ఈ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్‌కి సంబంధించి కాబినెట్ సబ్ కమిటీ పనిచేస్తున్నది. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఎందుకంటే, మన రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులు దాదాపు 63,000 మంది వరకు ఉన్నారు. గవర్నమెంటుకు సంబంధించిన కాంట్రాక్టు ఉద్యోగస్తులు దాదాపు 16,000 మంది వరకు ఉన్నారు. ఇటువంటి వారిని ఏమి చేయాలని ఆలోచిస్తున్నాము. కానీ, ఔట్‌సోర్సింగ్ వారికి మాత్రం మేము జీతాలు పెంచుతాము తప్ప, వారికి రెగ్యులరైజేషన్ అనేది మాత్రం లేదని గతంలోనే చెప్పడం జరిగింది. ఎందుకంటే, వారికి జీతాలు రూ.8,000 మరియు రూ.6,000లు ఉంటున్నాయి. వారికి తక్కువగా వస్తాయి కాబట్టి జీతాలు పెంచేందుకు ప్రయత్నం చేస్తాము. తప్పనిసరిగా ఆ దిశలోనే క్యాబినెట్ సబ్ కమిటీ కూడా పనిచేస్తోంది. ఇక మరొక విషయం ఏమిటంటే, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్‌కి సంబంధించినంతవరకు 16,000 మంది లోకల్ బాడీస్‌లో కూడా పనిచేస్తున్నారు. వీరందరూ దాదాపు పాత పద్ధతుల ప్రకారం పరీక్షలు వ్రాసి, ప్రభుత్వ అనుమతులు తీసుకుని, ఆరోజు ఉన్న పరిస్థితుల ప్రకారం రిక్రూట్‌మెంట్ అయ్యారు.

మ. 02.10

ఈ క్యాబినెట్ సబ్‌కమిటీలో హెల్త్ మినిస్టర్ ఉన్నారు, ఎడ్యుకేషన్ మినిస్టర్ ఉన్నారు. వాళ్లిద్దర్ని నేను అడిగిందేమంటే డీటెయిల్స్ ఫర్నిష్ చేయండి, process of recruitment, method of recruitment ఎలా ఉందనేది చెప్పమన్నాం. గవర్నమెంట్ పర్మిషన్ లేకుండా, ఏం లేకుండా అక్కడిక్కడే రిక్రూట్‌మెంట్ చేసుకున్నారు. అలాంటివి ఎన్ని ఉన్నాయో చెప్పమన్నాం. మధ్యలో సుప్రీంకోర్టు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులు ఇచ్చిన జడ్జిమెంట్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా పరిశీలించాము. ఏజీ గారి ఒపీనియన్ కూడా తీసుకుంటున్నాము. వారి ఒపీనియన్ తీసుకున్న తరువాత వీలైనంత వరకు ఎంతమంది ప్రాపర్ ఛానెల్‌లో రిక్రూట్ అయ్యారనేది చూసుకుని, వాళ్ల వరకు సీరియస్‌గానే రెగ్యులరైజ్ చేయడానికి కన్సిడర్ చేస్తాము. ప్రాపర్ ప్రాసెస్‌లో రిక్రూట్‌మెంట్ కాకపోతే వాళ్లు కాంట్రాక్టు ఎంప్లాయీస్‌గా కంటిన్యూ అవుతారు, వాళ్లకు కూడా శాలరీస్ పెంచడానికి అవకాశం ఉంది. ప్రస్తుతం క్యాబినెట్ సబ్ కమిటీ ఆలోచిస్తోంది.

అదేవిధంగా inequality అంటే సమాజంలో ఉండే inequality. ఎంప్లాయీస్‌లో ఉండే inequality కాదు. You are concerned about employees. We are concerned with entire society. అందువల్ల, మీరు చెప్పింది కూడా దృష్టిలో పెట్టుకుంటాము. మీకుండే ప్రాబ్లమ్స్ మీకున్నాయి. ఎంప్లాయీస్‌లో కూడా రూపాయి సంపాదించే వాళ్లు ఉంటారు. పది రూపాయలు సంపాదించే వాళ్లు ఉంటారు. ఈ రోజున మన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా మేం కూడా inequalగా ఉన్నాము, అందుచేత మాక్కూడా జీతాలు పెంచండంటున్నారు. మేం పెంచమని చెప్పేశాము. అందుచేత కొన్ని...

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః సార్, రూ.5,000 తో ఒక లెక్చరర్ బి.టెక్. క్వాలిఫికేషన్‌తో పనిచేస్తుంటే ఏం బ్రతుకుతాడు?

శ్రీ యనమల రామకృష్ణుడుః అందుకే కాంట్రాక్టు ఎంప్లాయీస్ జీతాలు పెంచడానికి ఆలోచిస్తున్నాము. శాలరీస్ పెంచుతాము. అయితే, మాకుండే ఫైనాన్షియల్ పొజీషన్ కూడా చూసుకోవాలి కదా? అన్నీ ఒకేసారి చేయమంటే కూడా చేయలేము. కానీ, క్యాబినెట్ సబ్‌కమిటీ కూడా సీరియస్‌గా వాళ్ల గురించి ఆలోచిస్తోంది. వీలైనంత వరకు చట్టం పర్మిట్ చేస్తే, కోర్టు జడ్జిమెంట్లు పర్మిట్ చేస్తే రెగ్యులరైజ్ చేయాలని పాజిటివ్‌గా ఉన్నాము.

డా.ఎం.గేయానంద్ః ఆ చట్టాలను కూడా మార్చేది ఏదన్నా చూడాలి సార్. చట్టాల్లో మార్పులు తీసుకురావాలి సార్.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః 3 ఏళ్ల నుండి చెబుతున్నారు. మీరు చెప్పి ఇప్పటికి సంవత్సరం అయ్యింది.

శ్రీ యనమల రామకృష్ణుడుః చంద్రశేఖర్ రావు గారూ.. చెబుతూనే ఉన్నామంటే గవర్నమెంట్‌లో ప్రాసెస్ అంత ఈజీ కాదు గదా? 43 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వమన్నారు, అది ఇచ్చేశాము. రెండు డిఏలు ఇవ్వమన్నారు. రెండివ్వలేము, ఒక డిఏ ఇస్తామని చెప్పాము. అది కూడా పే చేస్తాము. మాకు అవకాశం ఉన్నంతవరకు న్యాయం చేస్తాము.

అవుట్‌సోర్సింగ్ వాళ్లను నిజంగా పర్మిషన్ లేకుండా చాలాచోట్ల ఎవరిష్టం వచ్చినట్లు వాళ్లు రిక్రూట్‌మెంట్ చేశారు. అందువల్ల, మున్సిపల్ ఎంప్లాయీస్ నా దగ్గరకు వచ్చినప్పుడు, మేమింత పెంచుతామని మున్సిపల్ మినిస్టర్ గారు, నేనూ అన్నాము. జీతాలు పెంచాము, మీరే భరాయించుకోండని అన్నాము. అందువల్ల, సెకండ్ థాట్ లేదు, వేరే ఆలోచన కూడా లేదు. ఇవ్వగలము అనంటే ఇస్తాం, ఇవ్వలేము అనంటే ఇవ్వలేం. అందుచేత ఇప్పుడున్న పరిస్థితిలో మాకున్న ట్యాక్స్ రెవిన్యూలో 74 శాతం ఎస్టాబ్లిష్‌మెంట్‌కు పోతుంది. అయినప్పటికీ కూడా ఎంప్లాయీస్‌ని ఆనందపరచాలనే ఉద్దేశంతో 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాము. మీరు చెప్పినట్లుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్‌కి కూడా జీతాలు పెరుగుతాయి. రెగ్యులరైజేషన్ గురించి కూడా ఆలోచిస్తున్నాము.

అట్లాగే, మీరు చెప్పినట్లుగా గురుకుల పాఠశాలల వాళ్లు మొన్న కూడా రిప్రజెంటేషన్ ఇచ్చారు. అది కూడా పరిశీలిస్తున్నాము. అందువల్ల ఎకనామిక్స్ మేము వర్కవుట్ చేసుకోవాలి. వర్కవుట్ చేసుకోకుండా డైరెక్టుగా చేసేయండి, రెండు నెలలయ్యింది, మూడు నెలలయ్యింది అనంటే టైం ఫ్రేమ్ కాదు. వెనకాల నా కిట్టీ కూడా చూసుకోవాలి కదా? ఇప్పటికే రూ.20,000 కోట్ల డెఫిసిట్ ఉంది. దీని మీద అప్పు తేవాలి. దాని మీద లిమిట్స్ ఉన్నాయి. ఆ లిమిట్స్ మేరకు రూ.20,000 కోట్లకంటే అప్పు తేవడానికి మనకు పర్మిషన్ లేదు. అందుచేత అవన్నీ చూస్తున్నాము.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః సార్, మీరు కేంద్రం నుండి తీసుకురావాల్సిన డబ్బులు తీసుకురాకుండా వాళ్లతోనేమో స్నేహం, మా దగ్గరకి వచ్చేసరికి డబ్బుల్లేవని అంటున్నారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః అట్లాకాదు చంద్రశేఖర్ రావు గారూ.. మీకు బాగా తెలుసు. ఇందాక శర్మ గారేమో మాట్లాడారు. కేంద్రం నుండి వచ్చే నిధులు సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌కు వస్తాయే తప్ప, consumption expenditureకు రాదండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః లోటు బడ్జెట్ క్రింద కేంద్రం నుండి రూ.13,000 కోట్లు ఇవ్వాలి కదా? అవి ఇస్తే ఇవన్నీ సులభంగా చేయగలుగుతారు కదా?

శ్రీ యనమల రామకృష్ణుడుః ఇప్పటివరకు కొంత ఇచ్చారు. ఇంకా ఇస్తారని ప్రయత్నం చేస్తున్నాము. అవన్నీ ఇస్తే కొంతవరకు మీకందరికీ న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము. అదేవిధంగా శర్మ గారు చెప్పారు. జి.ఓ.ఐ. స్కీమ్స్ క్రింద 14 వ ఆర్థిక సంఘంలో అప్పటివరకు ఉన్న అలొకేషన్స్ 32 పర్సంట్ నుండి 42 పర్సంట్ చేశారు. కానీ, స్కీమ్స్ వరకు వచ్చేటప్పటికి వాళ్లు షేరింగ్ ప్యాటర్న్ మార్చేశారు. ఒక స్కీముకి ఇంతకుముందు 100 శాతం ఇవ్వాల్సింది ఇప్పుడు తగ్గించేశారు. అందువల్ల ఆ స్కీమ్స్‌కి షేరింగ్ ప్యాటర్న్ మార్చడం వల్ల సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్సుకి సంబంధించి మన మీద బర్డెన్ పెరిగింది. అందువల్ల అది కూడా కాస్తున్నాం. ఒకవేళ చేయలేదంటే మన డబ్బు కూడా.. గవర్నమెంట్ ప్రయారిటీస్‌లో వచ్చే రూ.200 కోట్లు కేంద్రం నుండి వస్తే, మనం రూ.100 కోట్లు పెట్టాలి. అలా పెట్టలేనప్పుడు మళ్లీ మీరే అడుగుతారు. అక్కడ నుండి రూ.100 కోట్లు వస్తుంటే మీరు రూ.100 కోట్లు ఇవ్వలేకపోతున్నారని అడుగుతారు. వాళ్లిచ్చే స్కీమ్సుకి మనమే డబ్బులివ్వాలి ఆవిధంగా బర్డెన్ పెరుగుతుంది. We are trying to adjust all these things.

అదేవిధంగా నేషనల్ హెల్త్ స్కీం మిషన్ అన్నారు. దానికిచ్చే నిధుల్ని కూడా తగ్గించారు. అదేవిధంగా సర్వశిక్షా అభియాన్ నిధులు కూడా భారత ప్రభుత్వం తగ్గించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన మాత్రం ఒక్కటే.. ఒకవేళ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్లు షేర్ తగ్గించుకున్నా, లేకపోతే వాళ్లు స్కీము తీసేసినా మనం స్కీము తీయలేము. ఇక్కడ షేర్ తగ్గించలేము. ఎందుకంటే అది పేద పిల్లలకు సంబంధించింది కాబట్టి. ఎలాగోలా రన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

అలాగే, పవర్ సబ్సిడీ అన్నారు. పవర్ సబ్సిడీ తగ్గిపోతోంది. వాళ్లకు పవర్ సర్ప్లస్ వస్తోంది. పవర్ పర్చేజ్ తగ్గిస్తున్నారు. దీనివల్ల సేవింగ్స్ వస్తున్నాయి, అలాంటప్పుడు ఎలాట్‌మెంట్లు కూడా తక్కువే ఇస్తాము. ఇప్పటికీ కూడా దెబ్బలాడుతున్నాము. రూ.3000 కోట్ల పైచిలుకు వాళ్లకు పవర్ సబ్సిడీ ఇస్తున్నాము. లాస్ట్ ఇయర్ రూ.4000 కోట్లు ఇచ్చాము. మేం దెబ్బలాడుతున్నాము. ఒకవైపేమో సర్ప్లస్ అంటారు, మరొకవైపేమో పర్చేజింగ్స్ అంటారు, హైకాస్ట్ పర్చేజింగ్స్ తగ్గించుకోవాలి, అలా తగ్గించుకుంటే సబ్సిడీ తగ్గుతుంది. That amount can be spent somewhere else.

శ్రీ ఎం.వి.యస్.శర్మః పంచాయతీలు డబ్బులివ్వలేకపోతున్నాయి. దానికేదన్నా స్పెషల్ అలొకేషన్ ఉంటే బాగుంటుంది.

శ్రీ యనమల రామకృష్ణుడుః మొన్న ఇచ్చిన 13 వ ఆర్థిక సంఘం నిధుల్లో నుండి పే చేయమన్నాం. లేదంటే 14 వ ఆర్థిక సంఘం ఇచ్చిన నిధుల్లో పే చేసుకోమన్నాం. మేమివ్వడానికి మా దగ్గర డబ్బుల్లేవు. అందువల్ల 13 వ ఆర్థిక సంఘం నిధుల్లో చాలా మందికి ఇచ్చారు. కొందరు అపోజిషన్ సర్పంచులున్న చోట్ల పేచీలు పెడుతున్నారు. అక్కడ కూడా ఇవ్వమని డి.పి.ఓ.లకు

చెప్పాం. ముందు పవర్‌కు పే చేస్తే, పవర్ సెక్టార్ కొంచెం వయబుల్ అవుతుంది, మనకు కమిట్‌మెంట్ తగ్గుతుంది, మన పేమెంట్లు తగ్గుతాయనే ఉద్దేశంతో దానిక్కూడా చెప్పాము.

అలాగే, కమల్‌నాథన్ కమిటీ వేకెన్సీస్ అన్నారు. ఎస్.. వేకెన్సీస్ వేల మీద ఉన్నాయి. నేనేమీ దాయడానికి లేదు. ఎంతున్నాయనంటే వేల మీద ఉన్నాయా, లక్ష ఉన్నాయా అనంటే ఎంతున్నా గానీ వేల మీదే ఉన్నాయి. వేలమీద ఉన్నాయని అన్నీ రిక్రూట్ చేయలేము. నీడ్ బేస్డ్‌గా చేస్తాము. అదేవిధంగా ''ఇంటికొక జాబు'' అన్నారు. ఎస్..వీలైనంత వరకు ఇంటికొక జాబిస్తాము. ఇండస్ట్రీస్ గనుక మేము అనుకున్నట్లుగా వస్తే కొన్ని లక్షల మేర ఉద్యోగాలొస్తాయి, అప్పుడు తప్పకుండా ఇంటికొక ఉద్యోగమొస్తుంది. లేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తామన్నాము. ఆ నిరుద్యోగ భృతి గురించే ఈ రోజు వర్కవుట్ చేస్తున్నాము. ఏ విధంగా యూత్‌కి ఫైనాన్స్ చేయాలనే దాని మీద యూత్ పాలసీ తయారు చేస్తున్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ కూడా దాని మీద పనిచేస్తుంది. యూత్ పాలసీ వచ్చిన తరువాత ఎకనామిక్ సపోర్టు ఎలా ఇవ్వాలి, జాబ్ ఎట్లా క్రియేట్ చేయాలి, మన గవర్నమెంట్‌లో ఎట్లా ఇవ్వాలి అనే దాని మీద ఈ మూడు, నాలుగు యాస్పెక్ట్స్ వర్కవుట్ చేస్తున్నాము. ఈ సంవత్సరం టాప్ ప్రయారిటీ యూత్ వెల్ఫేర్ అనేటటువంటిది ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తరువాత 10 వ షెడ్యూల్‌లో ఉన్నటువంటివి మొన్న కూడా ఇచ్చారు. అది కూడా పరిశీలిస్తాము.

అలాగే, మిడ్ డే మీల్స్ కాలేజీల్లో చదువుకునే వాళ్లకు లేదు. దీన్ని క్యాబినెట్లో కూడా ప్రస్తావిస్తాను. ఏదన్నా అవకాశం ఉంటే పేదవాళ్లకు చేస్తాం. ఎందుచేతనంటే ప్రొటీన్ ఫుడ్ చాలా ముఖ్యం. ఇప్పటికీ కూడా మిడ్ డే మీల్‌లో సరైన ఫుడ్ పెట్టడం లేదనే ఉద్దేశంతో రీసెంట్‌గా రోజుకి ఒక ఎగ్ ఇవ్వాలని నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. కావాలంటే ఆ ఫుడ్ మెనూలో కూడా కొన్ని మార్పులు చేస్తే బాగుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. మామూలుగా వట్టి నీళ్ల సాంబారులాంటివి ఇస్తే, వాళ్లకు హెల్త్ ఇంప్రూవ్ కావడం లేదు. అందుచేత ఇవన్నీ జరిగేది అంతా కూడా పేదవాళ్ల పిల్లలు, పేదలకు సంబంధించినవి. పేదరిక నిర్మూలన జరిగి, వాళ్లంతా మెయిన్ స్ట్రీమ్‌లోకి వచ్చినట్లయితే న్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో చేశాము. ఆ విధంగానే ఎంప్లాయీస్‌కు ఇవ్వవలసినవి కూడా చూస్తున్నాము.

అలాగే, కంట్రిబ్యూటరీ పెన్షన్ గురించి చెప్పారు. ఆ రోజున అప్పుడున్న ప్రభుత్వాలు ఏ ప్రభుత్వమున్నా కూడా డిస్కస్ చేసే ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఆల్‌రెడీ కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉంది. మన దగ్గర మళ్లా కొత్తగా ప్రాబ్లమ్స్ వచ్చాయి. ఇవి కూడా గవర్నమెంట్ లెవల్లో ఒకసారి డీటేల్డుగా డిస్కస్ చేసి చేస్తాము.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః కౌలు రైతులు సార్.. పేదవాళ్లు..

శ్రీ యనమల రామకృష్ణుడుః మీరు చెప్పినవి, మీ మనస్సుల్లో ఉన్నటువంటివి అన్నీ కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

MR. CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10 a.m.

(Then the House was adjourned at 2.19 pm to meet again at 10 am on 19.03.2016)

-------